ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(తొమ్మిదవ సమావేశము : ఇరవై నాలుగవ రోజు)

గురువారము, 18 మార్చి, 1993

(సభ ఉదయం 8:30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

BELUM CAVES AS TOURIST CENTRE

191-

*4066-Q.- Sri Karra Subba Reddy (Koilakuntla):- Will the Minister for Tourism, Culture and Sports be pleased to state:

(a) whether there is any proposal to develop the natural caves near Belum Village in Kolimigundla Mandal of Kurnool and other natural caves in Kurnool district as tourist centres; and

(b) if so, the details thereof?

Minister for Tourism (Smt. Dr. Githa Reddy):- (a) The Belum caves have come to our notice recently. Action is being taken to develop the caves and they are being included as part of our circuit in Kurnool.

(b) Does not arise.

మిస్టర్ స్పీకర్:- 8158 (192) మరియు 8031 (193) ప్రశ్నలు గౌరవ సభ్యుల అభ్యర్థన మేరకు వాయిదా వేయడమయినది

*An asterisk before the name indicates conformation by the Member.

కృషి విజ్ఞాన కేంద్రములు

195–

*8211– శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– వ్యవసాయశాఖ మంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో కృషి విజ్ఞాన కేంద్రములు పనిచేస్తున్న జిల్లాల పేర్లేవి;

(ఆ) మిగతా జిల్లాలలో అట్టి కేంద్రాలను ప్రారంభించాలని భారత ప్రభుత్వంను కోరడం జరిగిందా;

(ఇ) అయినచో, అందుకు భారత ప్రభుత్వ ప్రతిస్పందన ఏమి?

వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ కె· జానారెడ్డి):– (అ)

జిల్లా పేరు	అమలురుస్తున్న ఏజెన్సీ
(1) అనంతపురం	
(2) వరంగల్లు	
(3) శ్రీకాకుళం	ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం
(4) విజయనగరం	
(5) కర్నూలు	
(6) రంగారెడ్డి	భారతీయ వ్యవసాయ పరిశోధన పరిషత్తు
(7) పశ్చిమగోదావరి	
(8) నల్లగొండ	
(9) కర్నూలు	
(10) కరీంనగర్	
(11) మెదక్	ప్రభుత్వేతర ఏజెన్సీలు మొదలైనవి·
(12) గుంటూరు	
(13) చిత్తూరు	
(14) మహబూబ్‌నగర్	

(ఆ) అవునండీ·

(ఇ) కేంద్ర ప్రభుత్వం (భారతీయ వ్యవసాయ పరిశోధన పరిషత్తు) నుంచి సమాధానం ఇంకా అందవలసి వుంది·

REPORT ON SOCIO-ECONOMIC TRENDS IN HYDERABAD

194-

*3299-Q.- Sri T. Purushothama Rao (Warangal):- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that voluminous report on Hyderabad City with emphasis on socio-economic trends has been prepared by the Director of Census Operations, A.P.; and

(b) if so, the action taken or proposed to be taken on the said report?

On behalf of Chief Minister, Minister for Finance (Sri K. Rosaiah):- (a) A report entitled 'Special Report on Hyderabad City' was published by the Director of Census Operations in 1989. The report focuses on the process of Economic, Cultural and Religious Inter Actions which have contributed to the historical growth and development of the city.

(b) Does not arise as it is only a historical document.

శ్రీ డి. రాజగోపాల్ (అచంట):– ఈ రిపోర్టు ఎప్పుడు విడుదల చేశారు? ఆ రిపోర్టులోని ముఖ్యమైన అంశం ఏమిటి? రిపోర్టు సభలో పెడతారా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, 20.4.89వ తారీఖున it is received from the Government of India. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినది కాదు. ప్రభుత్వం తీసుకునే చర్య ఏమీ లేదు. కేంద్ర ప్రభుత్వంలో సెన్సెస్ డిపార్ట్‌మెంట్‌లో వున్న, వాళ్లు హిస్టారికల్, కల్చరల్ యాస్పెక్ట్‌ల మీద నివేదిక తయారుచేసి ఇచ్చారు. కావాలంటే ఆ నివేదిక లైబ్రెరీలో వుంటుంది. దయచేసి చూసుకోమని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):– రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి రాకుండా ఎందుకు సోషియో ఎకనమిక్ సర్వే ఒక్క హైదరాబాదు సిటీకే చేశారు? దానికి గల కారణాలు ఏమిటి? సోషియో ఎకనమిక్ సర్వే చేసినప్పుడు దానిని బట్టి ఏమయినా వాళ్లను ఆర్థికంగా ఆదుకోడానికి మున్సిపాలిటీలకు, కార్పొరేషన్‌లకు డబ్బులు యివ్వాలనే ఉద్దేశ్యంతో చేశారా, లేక జనజీవనం ఎలా వున్నదో తెలుసుకోవాలని చేశారా? అసలు సర్వే యొక్క ఉద్దేశ్యం ఏమిటి?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను మరల రిపీట్ చేస్తున్నాను. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెన్సెస్ డిపార్ట్‌మెంట్ వాళ్లు చేశారు? వాళ్లు ఏ, ఏ నగరాలు చేశారు, ఏమిటి అనే సమాచారం నా దగ్గర లేదు. కానీ హైదరాబాదుకు సంబంధించినంతవరకు ఒక స్టడీ చేశారు. దీనిని మనం ఏ రకంగా అభ్యంతరం పెట్టవలసింది కాదు. ఈ నగరం సాంస్కృతికంగా కళారంగంలో ఎలా అభివృద్ధి చెందింది వీటన్నిటిని కూడా ఊహించి చేయడం

ఇగిగిగి. ఒక చోట మాత్రం చాలా క్లుప్తంగా మన వాటర్ సప్లయ్ గురించి సీవరేజ్ గురించి మెన్షన్ చేశారు. ఇది మీనహా ఈ రిపోర్ట్‌లో వున్న అంశాన్ని గురించి కూడా మనం ఏ ఒక్క చర్యతీసుకోవడం కానీ, పరిశీలన చేయడం కానీ జరగదు. It is only a document which will help the future people.

శ్రీ టి. పురుషోత్తమరావు:– అధ్యక్షా, తమరు ఈ ప్రశ్నను అనుమతించారు. ప్రశ్న ఈ రోజు సమాధానానికి వచ్చింది. ఇది కేంద్ర ప్రభుత్వం సర్వేచేసినా. రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసినా కనీసం దీనియొక్క సమాధానం చెప్పేప్పుడు దీని సమాచారం మంత్రిగారు దగ్గర వుండవలసిన అవసరం వున్నది. ఈ సర్వే ఎందుకు చేశారని కాదు. సర్వే అవసరం వున్నది. సోషియో ఎకనమిక్ సర్వే ఈ పట్టణంలో కేంద్ర ప్రభుత్వం చేసిందని మంత్రిగారు చెప్పడంతో మాకు తెలిసింది. అందుచేత ఈ సర్వే యొక్క ఉద్దేశ్యాలు తెలిసి వుంటే, దీనియొక్క ఉపయోగాలు అర్థం అయి వుంటే, కనీసం మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇలాంటి సర్వేలు పట్టణాల్లో చేస్తే ప్రతి ఇంటిలో వున్న నిరుద్యోగం కానీ, వారి ఆర్థిక స్థాయి కానీ, ఆర్థిక ప్రవృత్తి కానీ, సాంఘీక ప్రవృత్తి కానీ అర్థం చేసుకోడానికి వీలవుతుంది కాబట్టి ముఖ్యంగా ఈ సర్వే సదుద్దేశ్యంతో కూడినదని, ఉపయోగానికి అవసరమున్నదని ప్రభుత్వం భావిస్తున్నదా? మంత్రిగారు దానిని తెలుసుకోవడానికి ఇప్పటికయినా ప్రయత్నిస్తారా? వారు చేసిన సర్వే సమాచారాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోడానికి ప్రయత్నిస్తుందా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను మొదట్లో సమాధానం చెప్పేప్పుడు గౌరవ సభ్యులు లేనట్లు వున్నది. అందుకనే వారికి సందేహం వచ్చింది. నేను స్పష్టంగా చెబుతున్నాను. ఇది అవాంఛనీయమైన సర్వే అనే మాట చెప్పలేదు. భవిష్యత్తులో ప్రజలు తెలుసుకోవడానికి దోహదపడుతుంది.

శ్రీ టి. పురుషోత్తమరావు:– నేను అవాంఛనీయమైన సర్వే అనలేదు. ఉద్దేశ్యం తెలియదని అన్నారు కాబట్టి ప్రశ్న వచ్చిన తరువాత సమాధానం చెప్పవలసి వున్నప్పుడు కనీసం దాని ఉద్దేశ్యాలు, అవసరాలు తెలుసుకొని వుండవలసిన అవసరం వున్నది. కానీ ఆ ఉద్దేశ్యం తెలియకుండా వారు సమాధానం ఇస్తే ప్రశ్న వేయడం అనవసరము. లేకపోతే ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య:– వారు ప్రశ్న వేయడం వలన నేను జవాబు చెప్పవలసిన పరిస్థితిలో వున్నాను. 'ఒక కవిగారు వెయ్యిపడగల గ్రంధం వ్రాసారు. ఆయన వ్రాయడంలో ఉద్దేశ్యం ఏమిటి, ఎందుకు వ్రాసారు అంటే ఆంధ్ర దేశంలో తెలుగు రెంటరే వ్రాసారా' అని అడుగుతారా?

శ్రీ టి. పురుషోత్తమరావు:– నేను తీవ్రంగా అభ్యంతరం తెలుపుతున్నాను. ఒకవేళ వెయ్యిపడగల గ్రంధాన్ని వ్రాసిన కవియొక్క ఉద్దేశ్యాన్ని సమీక్షకుడు అర్థం చేసుకోకపోతే

ఆ సమీక్షకుడికి సమీక్ష చేసే అర్హతలేదు He does not have the competency to answer it.

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, అసలు ఈ ప్రశ్న అనుమతించి వుండవలసింది కాదు· ఎందుకని అంటే ప్రశ్న వేసిన వారు సమాధానం చూడకుండా నేను సమాధానం చెబుతూ వుంటే ఇలా మాట్లాడడం ఎంతవరకు సబబు?

శ్రీ టి· పురుషోత్తమరావు:– తమరు మా రెస్క్యూకు రావాలి· ప్రశ్నకు అనుమతించారు· ప్రశ్నకు పూర్తిగా సమాధానం రావలసిన అవసరం వున్నది· కనీసం దీని సర్వే యొక్క ఉద్దేశ్యం ఏమిటని అంటే వెయ్యిపడగలు ఎందుకు వ్రాసారు, దాని ఉద్దేశ్యం ఏమిటంటే, దీనికి, దానికి సంబంధం ఏమిటి? 'తాతాచార్యులకు పేర్లు పండగకు' సంబంధం ఏమిటి? ఇది పద్ధతి కాదు· That is not the way. With respect to you and with due respect to the Hon'ble Minister.

శ్రీ కె· రోశయ్య:– వారిపట్ల నేను చాలా మర్యాదతో జవాబు చెప్పాను· ఎందుకో 8· పాపం, వారు ఏమి ఆగ్రహంతో వచ్చారో నాకు తెలియదు· ఉ

శ్రీ టి· పురుషోత్తమరావు:– ఇందులో నేను కోపానికి రావలసిన అవసరం లేదు· మంత్రిగారికి కూడా కోపానికి రావలసిన అవసరం లేదు· ఇది చాలా సింపుల్ మేటర్· ప్రశ్న వేసినప్పుడు దీనియొక్క ఉద్దేశ్యం ఏమంటే, సమాధానం చెప్పేటప్పుడు ఆ వివరాలు అవసరం అని అడుగుతున్నాను·

శ్రీ కె· రోశయ్య:– చాలా వివరంగా చెప్పాను· ఎటువంటి కోపం లేకుండా చెబుతున్నాను· వారు మాట్లాడేటప్పుడు 'ఇది తెలుసుకొని ఉండవలసింది, ఈ మాత్రం తెలయకుండా ఎట్లా' అనడం సీనియర్ మెంబర్‌గా వారు మాట్లాడవలసింది కాదు· అటువంటి సీనియర్ మెంబర్ నుంచి అటువంటి ఉపప్రశ్న కానీ అటువంటి మాటలు కానీ నేను ఎక్స్‌పెక్ట్ చెయ్యలేదు· తమరు అనుమతించారు· ఈ డాక్యుమెంట్ సెన్సెస్ డిపార్ట్‌మెంట్ వారు తయారుచేసింది· వారు చేసే సెన్సెస్‌కు మన వద్ద నుంచి అనుమతి తీసుకుని చెయ్యడం కానీ, మనం అనుమతి ఇస్తే తప్ప చెయ్యరాదని అనడం కానీ జరగదు· జంటనగరాల ప్రయోజనం దృష్టిలోపెట్టుకుని వారు చేశారు· వారు చేశారంటే, నా వద్ద సమాధానం ఎట్లా ఉంటుంది? రఘుమారెడ్డిగారు అడిగినా అదే చెప్పాను· దీనిలో ఒక్క చాప్టర్ మాత్రం హైదరాబాదులోని వాటర్ సప్లయ్ ఇన్‌ఎడిక్వేట్‌గా ఉందనీ, సీనరేజ్ సిస్టం బాగాలేదని అన్నారు· దానిపై రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యతీసుకుంటుంది· మిగతా యాస్‌పెక్ట్స్ మీద మనం స్టడీ చేసేది, చర్య తీసుకునేది ఏమీ లేదు· మన నాలెడ్జ్ ఇంప్రూవ్ కావడానికి ఉపయోగిస్తుందనే మాట చెప్పారు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్కెకల్):– మంత్రిగారు సమాధానం చెబుతూ కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు· కేంద్ర ప్రభుత్వం ప్రచురించింది లైబ్రరీలో ఉంటే చూసుకోండి

అన్నారు. సాంఘిక, ఆర్థిక పరిస్థితుల మీద చేసిన సర్వే కనుక ఆ సర్వేని బట్టి మన ప్రభుత్వం ఏం చెయ్యాలి, ఏం చర్యలు తీసుకుంటే ఇంకా చక్కబరచాలి అన్నది తెలుసుకోడానికి కూడా ఉపయోగం ఉంటుంది. సెన్సెస్ లెక్కలు గతంనుండీ జిల్లా వారీగా ఇస్తున్నారు. ఈ సంవత్సరం ఇంకా రాలేదు. ఎప్పుడు వస్తుందో తెలియదు. మన రాజధాని గురించి అందరు సభ్యులూ తెలుసుకోవలసిన అవసరం ఉంది. రాజధాని టౌన్ ఎట్లా ఉంది, ఏ విధంగా పోతోంది అనేది అర్థం చేసుకోవాలి. రేపిన్ట్ చేసి సభ్యులకు అందించడానికి ఇబ్బంది ఉండరాదు; ప్రభుత్వం ఈ పని చేస్తుందా? సీవరేజ్. మంచినీరు గురించి మాత్రమే చెప్పారు. ఇతర అంశాల గురించి చెప్పరా? వాటిపై చర్యలేమిటి?

శ్రీ కె. రోశయ్య:– చాప్టర్ 5లో ఎమినిటీస్ అండ్ సర్వీసెస్ అనే చోట వాటర్ సప్లయ్ గురించి, సీవరేజ్ గురించి మాత్రమే మెన్షన్‌చేశారు. దాని గురించి మునిసిపల్ కార్పొరేషన్ తీసుకుంటున్న చర్యలు ఉన్నాయి. ఇది బల్క్ రిపోర్టు. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది. కాపీస్ కావాలంటే నేను ఎగ్జామిన్ చెయ్యవలసి ఉంటుంది. మన వద్ద ఉండే డాక్యుమెంట్, జిస్టు ఇవ్వవలసి ఉంటే, అది వేరు. కానీ టోటల్‌గా అది బల్క్ రిపోర్టు. అవకాశం గురించి చూస్తాను. నాకు అభ్యంతరం లేదు కానీ నేను ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– జిస్టు అయినా ఇవ్వమనండి.

శ్రీ కె. రోశయ్య:– అభ్యంతరం లేదు. జిస్టు సర్కులేట్ చేస్తాము.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– ఆ సర్వేలో హైదరాబాదుకు సంబంధించిన డ్రయినేజి, డ్రింకింగ్ వాటర్‌లను ప్రస్తావించారన్నారు. ఇది చాలా మంచిది ప్రధానంగా డ్రింకింగ్ వాటర్ సమస్యను ఎదుర్కునేందుకు ఏ విధమైన చర్యతీసుకోవాలి, డ్రయినేజి విషయంలో ఎట్లా చేస్తున్నారన్నదానికి – ఈ రెండు విషయాలలో మాత్రం మాకు వివరాలు సప్లయ్ చేస్తే, మా నియోజకవర్గంలో డబ్బుతో కావలసిన పనులు ప్రభుత్వం ద్వారా చేయించుకోడానికి, ఏ విధంగా మంచి పనులు చేయడానికి ఉపయోగించాలనేది మేము ప్రజలను అడుకోడానికి వీలుంటుంది కనుక ఆ వివరాలు ఇస్తే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య:– చాప్టర్ 5, దానిపైన తీసుకుంటున్న చర్యలను సర్కులేట్ చేయిస్తాను.

సహకార బ్యాంకుల మాఫీ

196–

*7859– సర్వశ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం), ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవర్తం), ఎం.వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం), ఎస్. అప్పల సూర్యనారాయణ:– సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితి దృష్ట్యా రైతులకు ఇచ్చిన సహకార ఋణాలను మాఫీ చేయుటకు ప్రభుత్వ సమక్షములో ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) ఖరీఫ్ పంటకాలములో కొత్తగా సహకార ఋణాలనిచ్చుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరములేవి?

సహకార శాఖమంత్రి (శ్రీ కన్న లక్ష్మినారాయణ):– (అ) లేదండీ·

(ఆ) అవునండీ·

(ఇ) 1992 ఖరీఫ్ పంటకాలానికి రూ· 350 కోట్ల మొత్తాన్ని లక్ష్యంగా నిర్ణయించగా, 1992–93 సంవత్సరానికి, స్వల్పకాలిక వ్యవసాయ కార్యకలాపాల నిమిత్తం రూ· 520 కోట్ల సమకూర్చేందుకు కార్యక్రమం రూపొందించడం జరిగింది· ఈ రూ· 350 కోట్ల లక్ష్యానికిగాను, రూ· 480·22 కోట్ల మొత్తాన్ని సంగసింది చేయడం జరిగింది· 1992–93 రబీ పంటకు రూ· 100 కోట్ల లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది· 5·2·93 నాటికి రూ· 13 కోట్ల మొత్తంమేరకు ఋణాలను సమకూర్చడమయింది· 28·2·93 కి రూ· 26 కోట్ల మొత్తం ఋణాలను సమకూర్చడమయింది·

1993–94 సంవత్సరానికి ఖరీఫ్, రబీ పంటల వ్యవసాయ కార్యకలాపాలకుగాను సహకార పరపతి సంస్థ ద్వారా రూ· 600 కోట్ల మొత్తాన్ని సమకూర్చేందుకు కార్యక్రమం రూపొందించడమయింది·

శ్రీ ఎస్· వెంకటేశ్వరరావు:– 1993–94 సంవత్సరానికి ఖరీఫ్, రబీ పంటలకు వ్యవసాయ కార్యకలాపాలకు గాను రూ· 600 కోట్ల సమకూర్చడానికి కార్యక్రమం రూపొందించామన్నారు· సహకార సంఘాలకు ఏ నెలలో ఈ మొత్తాన్ని రిలీజ్ చేస్తారు? 10 వేల రూపాయల ఋణం రద్దయిన రైతులకు తిరిగి ఋణాలు ఇస్తారా? లేదా? రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో గల ప్రాథమిక సహకార సంఘాలకు స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వడం లేదు· ఇచ్చేందుకు ఆదేశగిస్తారా?

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– గౌరవ సభ్యులు అడిగినట్లు 1993–94 సంవత్సరానికి ఖరీఫ్ పంటకు గాను సకాలంలోనే రిలీజ్ చెయ్యడం జరుగుతుంది· సాధారణంగా జూన్‌లో సీజన్ ప్రారంభం అవుతుంది· ఈ లోగానే ఖరీఫ్ పంట ఋణాలను రిలీజ్ చేస్తాము· రూ· 10 వేల ఋణ మాఫీ పథకం క్రింద ఉన్న రైతులకు ఋణాలు మంజూరు చెయ్యరాదని ఎక్కడా లేదు· కాకపోతే బ్యాడ్ డెబ్ట్స్ క్రింద తీసుకొని, మరీ ఋణాలు ఎక్స్‌టెండ్ అయి, రికవరీస్ చేయాలి కనుక ఆలోచిస్తున్నాము· గిరిజన ప్రాంతాలలో గల వారికి ఋణాలు గురించి అడిగారు· నా వద్ద సమాచారం లేదు· మరొకసారి ప్రశ్న వేస్తే చెబుతాను· లేదా తరువాత గౌరవ సభ్యులకు తెలియచేస్తాను·

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:– సొసైటీల ద్వారా ఋణాలు ఇవ్వడం లేదు. చర్యలు తీసుకుంటారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– తీసుకుంటాము.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:– 1992-93లో రబీ సంగతి రూ. 100 కోట్లు లక్ష్యం అయితే 5.2.93 నాటికి రూ. 13 కోట్లు అని సమాధానం ఇచ్చి, తరువాత రూ. 26 కోట్లు అన్నారు. మిగతా రూ. 74 కోట్లు ఎప్పుడు ఇస్తారు? అట్లాగే ఈ లోన్స్ ఇచ్చేటప్పుడు 'నో డ్యూ' సర్టిఫికేటు కావాలని ఇన్సిస్ట్ చేస్తున్నారు. అది తేవడం కష్టం. కనుక లాండ్ పర్చేక్యులర్‌ను దృష్టిలోపెట్టుకుని లోన్స్ ఇస్తే బాగుంటుంది. చర్య తీసుకుంటారా? ఇంట్రస్ట్ రిబేటు గురించి చాలా మందిమి అడిగాము. అరగంట చర్చకు అవకాశం ఇస్తామన్నారు. ముఖ్యమంత్రిగారు ఉన్నారు కనుక మూడున్నర శాతం రిబేటు అయినా కొనసాగిస్తారా లేదా అన్నది చెప్పాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– గౌరవ సభ్యులు మొదట అడిగిన దానిని గురించి పరిశీలిస్తాము. ఇంట్రస్ట్ రిబేటు గురించి అరగంట చర్చ ఉంది కనుక అప్పుడు చెబుతాను.

శ్రీ జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట):– అనావృష్టి జిల్లాలలో క్యాప్ లోన్స్ వసూలు చేస్తున్నారు. వీటిని వాయిదా వేసి, తీరిగి ఋణాలు ఇస్తారా? అనావృష్టి జిల్లాల లోని రైతులను అదుకునేందుకు సొసైటీల ద్వారా ఏ విధంగా సహకారాన్ని అందిస్తారు?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– మొన్న కూడా చెప్పాను. నాబార్డ్ రీఫైనాన్సింగ్ స్కీము ఇది. సహకార వ్యవస్థ ద్వారా మొత్తం రాష్ట్రంలో గల రైతులకు 40 శాతం మాత్రమే ఇస్తున్నాము. మిగతాది కమర్షియల్ బ్యాంకులు, రూరల్ బ్యాంకులు, మనీ లెండర్స్ ఇస్తారు. అటువంటి ప్రతిపాదన ఇంతవరకూ లేదు.

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):– మంత్రిగారికి ఏ మాత్రం కనికరం లేదు. చలనం లేదు. రాయలసీమలో, తెలంగాణాలో కనీసం త్రాగడానికి కూడా నీరు లేదు. కనుక ఈ లోన్స్ మాఫీ చెయ్యాలి. నాబార్డ్ రీ ఫైనాన్సింగ్ కనుక చెయ్యడానికి లేదంటున్నారు. గత ప్రభుత్వంలో కంటే మా ప్రభుత్వంలో ఎక్కువ చేస్తున్నామని తెలుగుదేశం వారిని దెప్పి పొడుస్తుంటారు. వారు ఉండగా కరువు వచ్చినప్పుడు ఋణాలిచ్చారు. కాబట్టి కరువు ప్రాంతాలలోని రైతులకు ఋణ మాఫీ చేస్తారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– ముందే చెప్పాను. నాబార్డ్ రీఫైనాన్సింగ్ క్రిందకు వస్తుంది.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):– కో ఆపరేటివ్ 'సొసైటీలకు బి' కాంపొనెంట్ ఎరువులను అందచెయ్యడంలో సీజన్ దాటిన తరువాత చేస్తున్నారు. దానిని రెగ్యులరైజ్ చేసి సకాలంలో 'బి' కాంపొనెంట్‌ను సప్లయ్ చేస్తారా?

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– పరిశీలిస్తాను· ప్రశ్నకు సంబంధం లేదు కానీ అయినప్పటికీ పరిశీలిస్తాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్కెకల్):– ఇప్పుడు మాఫీ అంగే నాబార్డు గనుక ఇవ్వ 8·50 లేము అంటున్నారు· ఇప్పుడు రెండు జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించి నిగతా జిల్లాలు ప్రకటించకుండా వుండడం వలన రీషెడ్యూల్‌కు అవకాశం లేకుండా పోతున్నది· 50 శాతం, 40 శాతం, 60 శాతం పంటలు పోయిన రైతాంగాలు లెక్కలేనన్ని వున్నాయి· అలాంటి జిల్లాల్లో ప్రభుత్వం మాఫీ ప్రకటిస్తుందా? ప్రకటించకుండా వుండిన ఎడల రీ షెడ్యూల్ అయినా చేయడానికి ప్రయత్నిస్తారా? దీనివలన రైతాంగానికి కొంత వెసులుబాటు కలుగుతుంది· మరల అప్పుడు తెచ్చుకోడానికి అవకాశం ఏర్పడుతుంది·

ముఖ్యమంత్రి (శ్రీ కె· విజయభాస్కరరెడ్డి):– అధ్యక్షా, రాఘవరెడ్డిగారు చెప్పినది వాస్తవమే· కరువు జిల్లాలుగా ప్రకటించిన తరువాత మాఫీలు ప్రశక్తే లేదు· కానీ రీ షెడ్యూల్ చేస్తాము· రీ షెడ్యూల్ చేసి మరల వచ్చే సంవత్సరానికి అవకాశం కల్పిస్తాము· డిక్లేర్ చేయని చోట అది కష్టం· డిక్లేర్ చేయడానికి కూడా పాత రూల్స్ గాకుండా ఈ మధ్య లిబరలైజ్ చేసి పెట్టారు· వాళ్లతో డిస్కస్ చేశాము· అది చెప్పిన తరువాత డిక్లేర్ చేస్తే ఆ ఫెసిలిటీ వస్తుంది· డిక్లేర్ కాకపోతే ఆ ఫెసిలిటీ రాదు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– కొంచెము త్వరలో డిక్లేర్ చేస్తే వ్యవసాయం జరుగుతుంది· లేకపోతే ఖరీఫ్ వ్యవసాయం సాగదు·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– త్వరలోనే చేయిస్తాము·

శ్రీ సి· నర్సిరెడ్డి (మక్తల్):– అప్పుల మాఫీ గురించి గతంలో కొంతమంది రైతులు చాలా బాకీలు పడి వుండే రూ· 10 వేలు మాఫీ చేయడం జరిగింది· కానీ ఎవరెవరికి ఎంత మాఫీ ఇచ్చారు? ఈ రోజు కోఆపరేటివ్ బ్యాంకులలో కానీ, కమర్షియల్ బ్యాంకులలో కానీ నూతనంగా అప్పులు ఇవ్వడం పూర్తిగా మానివేశారు· అందువలన రైతులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి· ఆ ఇబ్బందులు లేకుండా ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె· లక్ష్మినారాయణ:– అధ్యక్షా, రూల్స్ అయితే ఏమీ లేవు· ఇవ్వకపోతే అనే దాని గురించి పరిశీలిస్తాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, రూల్స్ లేవు కానీ, మంత్రిగారు తగిన విధంగా ఆదేశాలు ఇస్తారా?

శ్రీ కె· లక్ష్మినారాయణ:– ఆదేశాలు ఇస్తాము·

ప్రభుత్వ కార్యాలయముల పనిదినములు

198–

*1256– సర్వశ్రీ జి· ముకుందరెడ్డి (పెద్దపల్లి), టి· పురుషోత్తమరావు (వరంగల్లు), సి· నర్శిరెడ్డి, జె· రత్నాకరరావు (బుగ్గారం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఉద్యోగుల యాదృచ్ఛిక మరియు ఆర్జిత సెలవులతోసహా రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయములు సంవత్సరములో సగం దినములు మూసివేయబడి ఉంటున్నవన్న నిజము వాస్తవమేనా అయినచో, 1991–92 సంవత్సరములో ఆదివారములు మరియు ఇతర సెలవు దినములతోసహా ఎన్ని దినములపాటు కార్యాలయములు మూసివేయబడినవి;

(ఆ) సర్వీసులోవున్న ఉద్యోగులు ఎల్లవేళలా ప్రయోజనములకొరకు, జీతభత్యములకొరకు ఆందోళన సాగించుచున్న విషయము విద్యావంతులైన యువత ఉద్యోగములు లేక కష్టాలననుభవించుచు ప్రధాన జీవనస్రవంతి నుండి విడిపోతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఉద్యోగుల ఆందోళనా పద్ధతికి స్వస్తి చెప్పుటకు, వారిని ప్రజాహితం కోసం పాటుపడుటకై కార్యక్రమాలను రూపించుటకు ప్రభుత్వం ఎటువంటి చర్యలను గైకొనదలచినది?

ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక శాఖామంత్రి (శ్రీ కె· రోశయ్య):– (అ) లేదండీ· ఆదివారాలు, శనివారాలతో సహా, సాధారణ సెలవుల సందర్భంగా రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలు 1991, క్యాలెండరు సంవత్సరంలో 89 రోజులు, 1992, క్యాలెండరు సంవత్సరములో 79 రోజులు మూసివుంచడం జరిగింది·

(ఆ) లేదండీ·

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు·

శ్రీ సి· నర్శిరెడ్డి:– అధ్యక్షా, ఉద్యోగుల సెలవు దినాలు చాలా తక్కువే వున్నాయి, ఎక్కువ రోజులు పనిచేస్తున్నారని చెప్పారు· ఈ పని చేస్తున్న రోజులలో కూడా సక్రమంగా ఏ బాధ్యతలు అయితే వారు నెరవేర్చవలయునో వాటిని పూర్తిగా నెరవేర్చడం లేదు· ఎందుకంటే ఆందోళన జరుపుతున్న ఉద్యోగస్తుల సంఘాలు కేవలం వారి జీతభత్యాలు పెంచుకోవాలనే ఉద్దేశ్యాన్ని ఆధారం చేసుకుని ఎప్పుడు ఆందోళనలు జరుపుతున్నారు· వారి పనిని గురించి కానీ, వారి బాధ్యతల గురించి కానీ ఎప్పుడు కూడా ఈ సంఘాలు ఆలోచించవు· ఆ విధంగా ఆలోచించి ప్రజల సమస్యలు పరిష్కారం చేయడానికి ఈ సంఘాలు కూడా కృషి చేసే విధంగా చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు ఇదివరలో ఎప్పుడు అందోళన చేసినప్పటికి కూడా ముఖ్యంగా సెటిల్‌మెంట్ ఆఫ్ సర్వీసు ప్రాబ్లమ్స్ మరియు ఆర్థిక ప్రయోజనాలు ఈ రెండు మీదనే చేస్తున్నారు. అవి ఉద్యోగులుగా వారికి వున్న హక్కులను పరిరక్షించుకుని చేస్తున్నారు. పెద్దలు నర్సిరెడ్డిగారు చెప్పినట్లుగా పనిచేసే రోజులలో అయినా సక్రమంగా పని చేయాలి. ప్రభుత్వోద్యోగులుగా వారి ధర్మాన్ని వారు నిర్వర్తించాలనేది మనందరం కూడా అవకాశం వచ్చినప్పుడు ప్రతి సందర్భంలోను చెబుతున్నాం. అలాగే వారితో జరిగే చర్చలతో కూడా అప్పుడప్పుడు ఇది మెన్షన్ చేస్తూ వుంటాము. ఎకౌంటబులిటీ కావాలి. ప్రతి ఒక్కరు కూడా వారి రెస్పాన్సిబులిటీ ఫీల్ కావాలి. ప్రజలకు జవాబుదారి అనే మాట కూడా చెబుతున్నాం. మరొక్కసారి కూడా చెప్పడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

శ్రీ జె. రత్నాకరరావు:- మంత్రిగారు సమాధానంతో సంతృప్తి చెందాను. సప్లిమెంటరీస్ ఏమీ అడగడం లేదు.

(నవ్వులు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సచివాలయంలో వుండే ఉద్యోగుల గురించి ప్రజలకు చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. దీనిలో ముఖ్యంగా ఉద్యోగస్థులకు వారికి వున్న ఇబ్బందులతో బాటు ఆర్థిక క్రమశిక్షణను ప్రభుత్వం పాటించడం లేదు అనేది, అంతేగాకుండా ఈ వేలాది మంది ఉద్యోగులయొక్క శ్రమను మనం సరిగ్గా ఉపయోగించుకోవడం లేదనేది చాలా రోజుల నుంచే వస్తున్నది. దీనిమీద గత ప్రభుత్వ హయాంలో 'రుస్తుంజీ' కమిటీని అప్పాయింట్ చేయడం జరిగింది. అందులో ఈ అంశాలన్నీ కూడా వచ్చాయి. అతనికి లక్షల రూపాయల ఫీజు ఇచ్చాము. వారు రిపోర్టు మనకు ఇచ్చి వెళ్లారు. కానీ ఈ పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన సంస్కరణల గురించి ఆలోచించే తీరిక మనకు లేకుండా పోయింది. ఇందులో ఎన్నో సమస్యలు వున్నాయి. కాబట్టి మంత్రిగారు దయచేసి ఆ రుస్తుంజీ కమిటీ రిపోర్టును పరిశీలించి, ఇంకా ఏమయినా స్టడీ చేసి సచివాలయంలో వున్న ఉద్యోగస్థుల ఎజిటేటివ్ మూడ్‌ను అంతమొందించే దానికి ప్రయత్నం చేస్తారా, ఈ రెడ్ టేపిజాన్ని కానీ, అవినీతిని కానీ నిర్మూలించడానికి పరిపాలనా సంస్కరణలు తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ప్రశ్న కేవలం సెలవు దినాలకు సంబంధించినది. అయినా విద్యాసాగరరావుగారు ఇచ్చిన సలహా చాలా మంచి సలహా. పరిపాలనా సంస్కరణలకు ఉద్దేశించి మనం అనేక సందర్భాలలో అనేకమైన కమిటీలను వేయడం జరిగింది. ప్రత్యేకంగా రుస్తుంజీ కమిటీ స్టడీ చేయమన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్య తీసుకోమని డిపార్ట్‌మెంట్‌ను అడుగుతాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ప్రభుత్వ ఉద్యోగుల సెలవు దినాలనే కాదు. రోశయ్యగారికి తెలుసు. హైదరాబాదుకు మట్టి ప్రక్కల వున్న జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోని పరిస్థితులు చెప్పలేము. ఎందుకంటే శనివారము సెలవు, ఆదివారము సెలవు వుంటే బేస్తవారము, శుక్రవారము కూడా సెలవు పెట్టి హైదరాబాదుకు వస్తున్నారు. మరల

మంగళగిరము వరకు అక్కడకు వెళ్ళరు. హెడ్ క్వార్టర్స్‌లో ఎవరు దొరకరు. హెడ్ క్వార్టర్స్‌లో ఆయా సంబంధిత ఉద్యోగులు, వుండడానికి వాళ్ళకు కూడా కొన్ని ఇబ్బందులు వసతులు లేకనో ఇలాంటివి ఎన్నో వున్నాయి. హెడ్ క్వార్టర్స్‌లో వుండి ప్రజలకు అందుబాటులో వుండే విధంగా చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది? రుస్తుంజీ కమిటీ రిపోర్టును ఇంప్లిమెంట్ చెయ్యరు. సెక్రిటేరియట్, డైరక్టరేట్స్ విడి, విడిగా వుండడంవలన డబుల్ వర్క్ అవుతున్నది. అందుచేత ఈ రెండింటిని మెర్జ్‌చేసి వర్క్‌ను తగ్గించడానికి ఏమయినా చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, వీటన్నిటిని కలపడం కోసం చేసే ఆలోచనకు సపరేట్ ప్రశ్న వేయమనండి. హైదరాబాదు చుట్టూ వున్న అనేకమైన జిల్లాల్లో ప్రభుత్వం ఉద్యోగులు శని, ఆది వారములలో హెడ్ క్వార్టర్స్‌లో వుండడం లేదని అన్నారు. అది నూటికి నూరు పాళ్ళు కాకపోయినా చాలా వరకు దీనిలో నిజం వున్నది. ఇది ఇవాళ వచ్చిన అలవాటు కాదు. చాలా కాలం నుంచే హైదరాబాద్ కేంద్ర స్థానంగా పెట్టుకుని వాళ్ళు రావడం జరుగుతున్నది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు వాళ్ళకు చెబుతూ వున్నది. మేము ఇక్కడే వుంటున్నాము, హెడ్ క్వార్టర్‌లోనే వుంటున్నామని ఒక లెవల్ ఆఫీసర్ చేత సెల్ఫ్ డిక్లేరేషన్ కూడా తీసుకుంటున్నాము. ఉదాహరణకు ఒక పబ్లిక్ హెల్త్ సెంటర్‌లో పని చేసే డాక్టర్ విషయంలో ఆయన ప్లేస్ ఆఫ్ సేవ ఎక్కడ, ఏమిటి అనే సెల్ఫ్ డిక్లరేషన్ కూడా తీసుకుంటున్నాము కానీ కాగితాల మీద బాగానే వుంటున్నాయి. కానీ ఆచరణలో మాత్రం వారు చెప్పినది ఇంచుమించు ఒకటో రెండో పర్సెంటేజ్ కాకపోయినా వాళ్ళ ధర్మాన్ని వాళ్ళు నిర్వర్తించమని చెబుతున్నాము. వాళ్ళు ఎప్పుడయినా వారి డిమాండ్స్‌ను గురించి చెప్పే సందర్భంలో వారి రెస్పాన్సిబిలిటీస్ గురించి కూడా ఆలోచించమనే మాట చెబుతూ వున్నాము.

1.00

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఈ ఉద్యోగులకు ఏమయినా వర్క్ లోడ్‌ను ఫిక్స్ చేస్తున్నారా? ఎన్ని షెల్ఫ్స్ చూడాలి, ఎంత పని చెయ్యాలనే పద్ధతి అవలంభిస్తున్నారా? వారికిచ్చిన పని సరిగ్గా నిర్వహిస్తున్నారా, లేదా అన్నది ఇన్స్‌పెక్ట్ చేస్తున్నారా లేదా? వారు నిర్వహించే పనుల వల్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు అనే విషయం ప్రభుత్వానికి తెలుసా? ఉద్యోగులు సరిగ్గా పని చెయ్యడం లేదు. వారు సరిగ్గా సహకరించడం లేదు. సరిగ్గా బిహేవ్ చెయ్యడం లేదు అని ప్రజలంతా అనుకుంటున్నారు.

శ్రీ కె. రోశయ్య:– ఏదయినా కంప్లయింట్ ప్రభుత్వ దృష్టికి వస్తే, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. టెన్ అండ్ ఎగ్జాక్ట్ చెబుతున్నాను. ఒక ఉద్యోగి ఎంత పని చెయ్యాలనేది – ఆ ఆఫీసు అక్కడి పని మీద ఆధారపడి ఉంటుంది. క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు, మెట్టు మెట్టుకూ అధికారులు, సూపర్‌వైజరీ స్టాఫ్ ఉంది. వారిపైన వర్క్ చేయించుకునే బాధ్యత ఉంటుంది. అబ్‌నార్మల్ డిలే-ఉంటే వుల్‌అప్ చేసే అవకాశం కూడా నిబంధనలలో ఉంది. ఉదాహరణకు మంత్రుల వద్దకు ఫైల్స్ వస్తాయి. అబ్‌నార్మల్ డిలే ఉంటే, ఈ పర్టిక్యులర్ కేసులో ఎందుకు ఇంత డిలే అయిందవి అడుగుతాము. క్రింది వారికి కూడా వారి పైన ఉండే అధికారులు ఉంటారు కనుక వారు పనిని సక్రమంగా చేసేలా చూసే బాధ్యత ఉంది. స్పెసిఫిక్‌గా కంప్లయింట్ వస్తే చర్య తీసుకుంటాము.

శ్రీ సి· నర్సిరెడ్డి:– లెజిస్లేటర్స్‌కు కానీ ప్రజలు వ్రాసి ఇచ్చిన రిప్రజంటేషన్స్‌కు కానీ అధికారుల నుండి సమాధానం నెలల తరబడి కూడా రాదు· బాధ్యతవహించరు· ప్రభుత్వం దీనిపై ఏ చర్యతీసుకుంటుందా?

శ్రీ కె· రోశయ్య:– చాలా స్పష్టమైన ఆదేశాలనిచ్చాము·

శ్రీ సి· నర్సిరెడ్డి:– కానీ అమలుకావడం లేదు·

శ్రీ కె· రోశయ్య:– లెజిస్లేటర్స్ కానీ, ఎం·పి·లు కానీ ఎవరయినా విషయాన్ని ప్రస్తావిస్తే, తగు పరిశీలన చేసి వెంటనే చర్యతీసుకోవాలని చెప్పాము· ఎవరయినా లెజిస్లేటర్స్ వెళ్ళి, అధికారులను కలుసుకోడానికి ప్రయత్నం చేస్తే – ఉదాహరణకు ఒక సెక్రటరీ ఒక సమావేశంలో ఉంటే, వారు బయటకు వచ్చి, సమావేశంలో ఉన్నాము, కొంత సమయం పడుతుందని మర్యాదగా వారికి చెప్పాలని వ్రాతపూర్వకంగా కూడా చెప్పాము· అయినా వ్యక్తిగతంగా కొందరి ధోరణి ఒక రకంగా ఉంటుందనే మాట చెబుతున్నాను· త్వరలోనే మేము ఇచ్చిన ఆదేశాలను పునరుద్ఘాటిస్తూ, మళ్ళీ వ్రాస్తాము·

శ్రీ పి· చలపతిరావు (ఎలమంచిలి):– క్రింది స్థాయి నుంచి రాజధాని స్థాయి వరకు ప్రతి ప్రభుత్వ ఆఫీసులో ఉద్యోగుల విషయంలో చాలా ఇర్రెగ్యులారిటీస్‌ను మేము ఫేస్ చేస్తున్నాము· దీనిమీద ఎవరూ కూడా సరైన చర్యతీసుకోలేక పోతున్నారు· ఉద్యోగులకు యూనియన్ ఉండి, దాని పేరుతోనూ, ఏదో ఒక రాజకీయ పక్షాన్ని ఆశ్రయించి వారి ద్వారానూ ఇబ్బంది పెడుతున్నారు· ఆ విధంగా మేము పడే బాధలు చెబుతున్నాను· ఏదయినా డిసిప్లినరీ యాక్షన్ తీసుకుంటే ఏదో రాజకీయ పక్షాన్ని ఆశ్రయించి, లేదా యూనియన్‌ను అడ్డు పెట్టుకుని తిరుగుబాటు చేసి, స్ట్రయిక్ చేస్తామని చెప్పి పని నిలిపి వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు· 10వ తరగతి పరీక్షలకు ముందు టీచర్లు సమ్మెలోకి దిగారు· పాలిటెక్నిక్ ఇన్‌స్ట్రక్టర్స్ స్ట్రాట్ వేల్యుయేషన్‌కు వెళ్లము అంటారు· ఈ రకమైన విధానాలను కంట్రోల్ చెయ్యడానికి ప్రతిపక్ష సభ్యులతో సమావేశం పెట్టి, ఇటువంటి ఇన్ డస్ట్రిప్లిన్ యాటిట్యూడ్‌ను కంట్రోల్ చేస్తారా?

శ్రీ కె· రోశయ్య:– వారు చెప్పినట్లుగా ఏమయినా ఈ పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రతిపక్షాల సలహాలు తీసుకుంటారా అంటే దానికి ఎంటువంటి అభ్యంతరం ప్రభుత్వానికి లేదు· పబ్లిక్‌తో అధికారులు కానీ అధికారవర్గాలు కానీ డీలే చేసే పరిస్థితులను మెరుగుచేసే విధానం ఉంటే తప్పకుండా ఆ విధంగా చెయ్యడానికి అభ్యంతరం లేదు·

శ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం):– ప్రతిపక్షాల వారి సహకారం అన్నారు· మేమేదో ఎంకరేజ్ చేస్తుంటే, స్ట్రయిక్స్ జరుగుతున్నాయన్నట్లు సభ్యులు చెబుతున్నారు· ఎన్·జి·ఓ·లు వారి అంతర్గత·····

శ్రీ కె· రోశయ్య:– అట్లా కాదు·

శ్రీ పి· చలపతిరావు:– ఇప్పుడు మేము అధికారపక్షంలో ఉండవచ్చు· తరువాత ప్రతిపక్షంలో ఉండవచ్చు· ఎవరు ఎక్కడున్నా కానీ ఆ విధంగా ఉండరాదనే· వారి సహకారం తీసుకోవాలనే కానీ వేరే కాదు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– నాకు అభ్యంతరం లేదు· ప్రతిపక్షం పట్ల కాకుండా, పాలకపక్షంలోని అంతర్గత వ్యవహారాలుంటే, స్పీయిక్ జరిగితే మేమెట్లా చెబుతాము అన్నది ఆలోచించాలి·

శ్రీ కె· రోశయ్య:– చలపతిరావుగారి ఉద్దేశం కానీ, నా ఉద్దేశం కానీ ప్రతిపక్షాలు రెచ్చగొడుతున్నాయని కాదు· వారు కూడా సలహాలు చెబితే తీసుకుంటామని అన్నాను· పేర్లేమయినా చెబితే తీసుకుంటాము·

శ్రీ పి· నాగేశ్వరరావు:– లిస్టు ఇస్తాము·

ప్రభుత్వరంగ సంస్థల పనితీరు

175–

*8025– సర్వశ్రీ బి· వెంకటేశ్వరరావు (మధిర), పి· రామయ్య (నిడుమోలు), ఎన్· రాఘవరెడ్డి, డి· రాజగోపాల్:– భారీ పరిశ్రమల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రి ప్రభుత్వరంగ సంస్థల పనితీరును మెరుగుపరచుటకు మరియు వాటి నష్టాలను తగ్గించుటకు ప్రత్యేక చర్యలను వేటినైనా ప్రభుత్వం యోచిస్తున్నదా; అయినచో, అందుకు సంబంధించిన వివరాలేమి;

(ఆ) ఆల్విన్, ఆంధ్రప్రదేశ్ స్పాంజ్ ఐరన్ విభాగం మున్నగువాటిలో వలె రాష్ట్రి ప్రభుత్వరంగ సంస్థలు పెక్కింటిలో నష్టాలకు యాజమాన్యపు వైఫల్యమే చాలావరకు కారణమును విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, నష్టాలకు, దుర్నిర్వహణకు, బాధ్యతల నిర్ధారణకు ఏదైనా చర్యను తీసుకుంటున్నారా;

(ఈ) నష్టాలతో నడుచుచున్న విభాగాలలో పై స్థాయిలో అధిక ఖర్చులను తగ్గించడానికి తీసుకొన్న ప్రత్యేక యత్నాలేమి?

భారీ పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి):– (అ) రాష్ట్రి ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణను మెరుగుపరచడానికి ప్రభుత్వం సమ్మిశిత ప్రయత్నాలు చేస్తున్నది· పరిపాలక శాఖలు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మేనేజిమెంటు బోర్డు నియతికాలికంగా

సమీక్షలు జరుపుతున్నాయి· ప్రభుత్వరంగసంస్థల యాజమాన్య మండలులకు అభివృద్ధి చేయడానికి సంబంధించిన సూచనలు ఇవ్వడమవుతున్నది·

(బి) అన్ని ప్రభుత్వరంగ సంస్థలను లాభాలను ఆర్జించే సంస్థలుగా ఉద్దేశించటం జరగలేదు· మార్కెటు పరిస్థితులలో మార్పులు, పోటీ వాతావరణం, సాంకేతిక పరమైన మార్పులు, అధికతరమైన వ్యవస్థాగత చార్జీలు, అవసరానికి మించిన సిబ్బంది, ఆర్థిక పరమైన నిర్బంధాల వంటి· కొన్ని కారణాలను గుర్తించడమయింది·

(సి) దృష్టిలోకి వచ్చిన యాజమాన్య దుర్నిర్వహణకు సంబంధించిన నిర్దిష్ట ఆరోపణలపై చర్యతీసుకోవడం జరిగింది· అయితే, నష్టాలన్నిటికి కేవలం యాజమాన్య లోపాలే కారణమని ఆపాదింపజాలం·

(డి) సాధ్యమైన చోట్ల ఖర్చులో కొదువును పాటించడంతోపాటు ప్రైవేటురంగం నుండి ఈక్విటీ పెట్టుబడిని సమకూర్చుకునే అవకాశాలను గురించి అన్వేషించడమవుతున్నది·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– మంత్రిగారు సమాధానంలో రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణను మెరుగుపరచడానికి ప్రభుత్వం సమ్మిళిత ప్రయత్నాలు చేస్తున్న దన్నారు· ప్రభుత్వరంగ సంస్థలను లాభాలను ఆర్జించే సంస్థలుగా ఉద్దేశించడం జరగ లేదు అని కూడా అన్నారు· ఇది వాస్తవమే· లాభాలు వచ్చే వాటిని కూడా రాకుండా చేశారు· ఆల్విన్‌ను వోల్టాస్‌కు అమ్మేశారు· ఇదొక భాగము, ఆల్విన్ సంస్థ గురించి తమకు తెలియ నిది కాదు· ఇది భారతదేశంలోనే గర్వకారణమైనది· దాదాపు 14 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు· విదేశాలలో కూడా దీనికి తగినంత ప్రాముఖ్యత ఉంది· చాలా నాణ్యమైన వస్తువులు తయారవుతాయి· ఇక్కడ తయారయ్యే వస్తువులను కొనడానికి నిరాకరించి, దీనిని ప్రయివేటు సంస్థకు అమ్మాలనే దృష్టే తప్ప ఇందులో వేరే ఏమీ లేదు· ఆల్విన్ కంపెనీలో ఏయిర్ కూలర్లు తయారవుతాయి· వాటి పరికరాలను వోల్టాస్ వంటి ప్రయివేట్ 9·1 కంపెనీల నుండి కొంటున్నారు· ఏ రకమైన ప్రోత్సాహం ఇది అధ్యక్షా? అంతేకాదు ఉ· అధ్యక్షా, స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీగారు మెదక్ నుండి పోటీ చేసినందువల్ల మెదక్ జిల్లాలో ఆల్విన్ కంపెనీయొక్క ఒక బ్రాంచ్‌ను ఏర్పాటుచేశారు· ఆ సంస్థలో అప్పటికే ఇక్కడ ఎక్కువ మంది సిబ్బంది ఉన్నారని చెప్పారు· అటువంటప్పుడు ఆ కార్మికులకు అక్కడకు బదిలీ చేయడకుండా, కొత్తగా రిక్రూట్‌మెంట్ చేసి, అదనపు సిబ్బందిని తయారు చేసి ఈ సంస్థకు దివాళా తీయడానికి కారణమయ్యారు· బ్యూరోక్రసీ ఎంతగా పని చేస్తున్నదో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు· అధ్యక్షా, ఇంకొక విషయం మనవి చేస్తున్నాను· కొండపల్లి దగ్గర ఉన్న 'అమ్మోల్' గురించి· సింగరేణి కంపెనీకి కావలసిన అనేక యంత్రాలు దాదాపు 120, 130 కోట్ల రూపాయల పిలువ గల ఆర్డర్లను ప్రతి సంవత్సరంపై కంపెనీకి ఇస్తారు· ఇప్పుడు ఆ సంస్థ మూతపడే దశలో ఉంది· ఇంజనీరింగ్ సిబ్బంది ఒక పద్ధతిలో ఏర్పడి ఇతర కంపెనీలకు ఆర్డర్లులిచ్చే బదులు ఈ 'అమ్మోల్'కు ఇప్పించండి, లాభాలతో నడిపిస్తామన్నారు· కాబట్టి ఇప్పుడైనా దానిని నడిపించడానికి ప్రయత్నిస్తారా?

ఒక్కొక్క పరిశ్రమ మూతపడిపోతున్నాది· రాష్ట్రంలో కీలకమైన పరిశ్రమలను నాశనం చేస్తున్నారు మీరు వాటిని కాపాడాలి·

ఇక ఆర్·బి·సి· విషయానికి వస్తే, ఈ సంస్థ నష్టాలతో నడుస్తున్నదని చెప్పి ప్రయివేట్‌పరం చేయడానికి చూస్తున్నారు· ప్రయివేటైజేషన్ చేయడానికి ఇంకా ఎంతో కాలం లేదు· వారు చూపించే నష్టాల్లో తమాషా ఏమిటంటే, వికలాంగులకు, బడి పిల్లలకు ఇచ్చే రీఇంబర్స్‌మెంట్ అయిన దాదాపు 40 కోట్ల రూపాయిలను కూడా నష్టాల క్రింద చూపిస్తున్నారు· అంతేకాదు అధ్యక్షా, మోటర్ వెహికల్ టాక్స్ క్రింద 85 కోట్ల రూపాయిలు వసూలుచేస్తారు· దాంట్లో కొద్దోగొప్పో డబ్బులు ఇవ్వడం లేదు· అదే విధంగా నక్సలైట్లు బస్సులు కాల్చితే, 25 కోట్ల రూపాయిల నష్టం వచ్చిందని చెప్పి, దాన్ని కూడ నష్టం క్రింద చూపిస్తున్నారు····

మిస్టర్ స్పీకర్:– ఒక క్వశ్చన్‌కు ఇంత సప్లిమెంటరీయా?

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– నన్ను పూర్తిగాచెప్పనీయండి·

మిస్టర్ స్పీకర్:– నా భావం ఏమిటంటే కొత్త లెజిస్లేటర్లు మన దగ్గర నుండి నేర్చుకొంటున్నారు మనం కూడ ఇలాగే మాట్లాడాలని·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఒక ఉదాహరణ చెప్పుతాను· 1931లో తెలంగాణాలో ఆజంజాహీ మిల్స్‌ను వరంగల్‌లో స్థాపించారు· ఇతర దేశాలకు బట్టలను ఎగుమతి చేసిన మిల్లు ఇది· కాని ఇప్పుడు అందులో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా వుంది· గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు కూడ అక్కడకు వెళ్లి వచ్చారు· వారికి హామీ ఇచ్చారు· కాని మెన్నటే లే–ఆఫ్ ప్రకటించి, కొంతమంది కార్మికులను తొలగించారు· ఈ విధంగా కీలక పరిశ్రమలన్నింటిని కూడ ప్రయివేట్‌రంగానికి ధారదత్తం చేయడానికి ప్రయత్నిస్తున్నారు· ఇప్పటికే అనేక లక్షల పని దినాలు నష్టపోయాం· దీనితో పారిశ్రామిక శ్రామికులలో అశాంతి నెలకొని ఉంది· కాబట్టి మిగతా పరిశ్రమలకైనా అవసరమైన వాటిని సరఫరా చేసి, ఈ ఆజంజాహీ మిల్లును నడిపిస్తారా? ఆర్డర్లిచ్చి ప్రయివేట్‌పరం చేయకుండా ఉంటారా? ఆల్విన్ కంపెనీ కార్మికులను బాడీ బిల్డింగ్‌లో తీసుకోండి· ఈనాడు 1400 మంది కార్మికులు రోజూ వచ్చి హాజరు వేయించుకోవడం తప్ప పని ఏమీ లేదు· వారిని తొలగించకుండా, వేరే దాంట్లో పెడతారా? అదే విధంగా కొండపల్లి దగ్గర ఉన్న 'అమ్మెల్' కు అవసరమైన ఆర్డర్లను ఇతర ప్రీభత్వరంగ సంస్థల నుండి ఇప్పించి, దానిని ఆదుకొంటారా? నేను ఈ మూడు ప్రశ్నలను సూటిగా అడిగాను, మంత్రిగారు వాటికి సరైన సమాధానం చెప్పాలని నేను మనవిచేస్తున్నాను·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, గౌరవనీయులైన ఖోడేపూడి వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లుగా భారతదేశంలోనే ఆల్విన్ ఫ్యాక్టరీ నిజంగా గర్వించదగ్గ ఫ్యాక్టరీ· దానిని మూతవేయకూడదనే సదుద్దేశ్యంతో 91 కోట్ల రూపాయిల నష్టాలు పేరుకొనిపోయి

ఉండటంవల్ల దానిని పునరుద్ధరించడానికి, ఏ ఒక్క కార్మికుడికి నష్టం కల్గించవద్దనే ఉద్దేశ్యంతో ప్రయివేటైజ్ చేయడానికి పూనుకొన్నాం· ఇందులో దురుద్దేశ్యమేమి లేదు· ఈ రాష్ట్రంలో మొత్తం 38 ప్రభుత్వరంగ సంస్థలున్నాయి· అందులో 22 కార్పొరేషన్లు నష్టాలు వెపు పయనిస్తుండగా, 16 మాత్రం కొంత లాభాలతో నడుస్తున్నాయి· ఇది నిజంగా ఆందోళనకరమైన విషయమే· నేను ఇంతకుముందు మనవిచేసినట్లుగా మార్కెట్ పరిస్థితులలో మార్పులు, పోటీ వాతావరణం, సాంకేతికమైన మార్పులు ఫీటీ అన్నింటీ దృష్ట్యా ఈ విధంగా నష్టాలు వస్తున్నాయి· కాబట్టి నష్టాలతో నడిచే సంస్థలను పునరుద్ధరించి సరైన చర్య తీసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఉంది· ఆల్విన్ విషయంలో సరైన చర్యలు తీసుకొని, ఆల్విన్ కంపెనీను ఆదుకొంటాము·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అది కాదండీ అధ్యక్షా···· నేను కొండపల్లి దగ్గర ఉన్న 'అమ్మెల్' గురించి మాట్లాడాను· దాన్ని గురించి చెప్పమనండి·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– చెప్పుతాను···· చెప్పుతాను అధ్యక్షా···

కార్మిక, ఉపాధికల్పనా శాఖామంత్రి (శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి):– (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) వేలాది మందిని మీరు ఎంప్లాయిమెంట్ నుండి కాకుండా రిక్రూట్ చేశారు· చైతన్యరథాలు చేయించారు· ఇంకా ఏవవో రథాలు తయారు చేయించుకొని, బస్‌లను వాడుకోవడం అంతా మీ వలనే నష్టం జరిగింది· ఈ రోజు కార్మికులంతా వీధిన పడటానికి కారణం మీరే·

(మంత్రి వ్యాఖ్యలకు శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు తీవ్రంగా స్పందిస్తూ మాట్లాడుతుండగా····)

మిస్టర్ స్పీకర్:– ఇట్ డజంట్ లుక్ నైస్····

శ్రీ ఎన్·టి· రామారావు (హిందుపూర్):– వాట్ కనెక్షన్ నో గాట్? మంత్రిగారిని సమాధానం చెప్పనీయండి· ఆయన (శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి) ఎవరు ఇష్టంవచ్చినట్లు మాట్లాడటానికి?

(దీనిపై శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి మరియు శ్రీ కె· లక్ష్మీనారాయణ లేచి అభ్యంతరం తెలిపారు)

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– కార్మిక శాఖ మంత్రిని ఆపుచేయించండి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– వారికి ధైర్యం ఉంటే రివోర్టు పెట్టండి·

మిస్టర్ స్పీకర్:– ఇది మంచి పద్ధతి కాదు కూర్చోండి·

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, వారు (టెక్నికల్ బెంచీలను చూపిస్తూ) ఒక్క రోజు అయినా సభను సక్రమంగా నడుపరు కదా!

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, సభానాయకుడు ఇక్కడ ఉన్నారు. ఆయన అన్ని సందర్భాలలో లేచి మాట్లాడుతారు. ఇప్పుడు మాట్లాడడేమిటి? నేను ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం మాట తేలేదు. గుమ్మడి దొంగ ఎవరంటే భుజాలు తడుము కొంటరు దేనికి? ఆ ఉలుకు మీకెందుకు? నేను భారీపరిశ్రమల శాఖ మంత్రిని అడిగాను.... 'అమ్మోల్'కు సింగరేణి కంపెనీ నుండి ప్రతి సంవత్సరం 120, 130 కోట్ల రూపాయల విలువ గల ఆర్డరు వచ్చేవి. ఆ ఆర్డరు ఈ అమ్మోల్‌కు వచ్చేటట్లు చేయండి, ఆ సంస్థ చాల నాణ్యమైన వస్తువులను తయారుచేస్తున్నది అని.

202 ఎకరాల ప్లెచిలుకు వున్న అజాంజాహీ మిల్లు వుంది. దాని విషయం ఏమి చేస్తున్నారు? ముఖ్యమంత్రిగారు వెళ్లి చూసి వారికి హామీ యిచ్చారు. దయచేసి సమాధానం చెప్పమనండి. ఆ మిల్లు మూతపడకుండా చూసి కార్మికులను ఆదుకుంటారా?

శ్రీ ఎస్ సంతోష్‌రెడ్డి – అమ్మోల్ విషయంలో నేను 8 రోజుల క్రితం అక్కడకు వెళ్లి స్వయంగా చూశాను. నాకు అనేక విజ్ఞాపన పత్రాలు ఆ సమస్యల గురించి కార్మికులు, వివిధ ప్రజాప్రతినిధులు, ఆ జిల్లాకు చెందిన శాసనసభ్యులు వారి సంతకాలతో చలపతిరావుగారు నాకు యిచ్చిన విజ్ఞాపన పత్రంతో సహా అందితే ఆ జిల్లాకు చెందిన మంత్రులు రంగారావుగారితో ఆ సంస్థను సందర్శించారు. సమస్యలను స్వయంగా తెలుసుకోవడం జరిగింది. శ్రీబోడేపూడి వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లు తాత్కాలికంగా సింగరేణి కాలరీస్ ద్వారా గాని లేకపోతే ఎలక్ట్రిసిటీ బోర్డులో వుండే పనిని గాని యిప్పించినందు వల్ల గాని పేరుకుపోయిన నష్టాలు రూ. 8 కోట్ల 11 లక్షలు పూరించుకోవడం సాధ్యం కాదు. కార్మికులతో స్పష్టంగా చెప్పడం జరిగింది. తాత్కాలికంగా సహకరిస్తున్నాం కాని దీనికి యిది శాశ్వత పరిష్కారం కాదని. బి.ఐ.ఎఫ్.ఆర్. ముందుకు యిది వెళ్లింది. సిక్ యిండస్ట్రీగా నమోదు అయ్యింది కాబట్టి దీనికి సర్నెన ప్యాకేజీతో ముందుకు వస్తే పునరుద్ధరించగలుగుతాము అని చెప్పాం. ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఆల్విన్‌లో 14 వేల కార్మికులున్నారని శ్రీ వెంకటేశ్వరరావుగారన్నారు. 11 వేల 554 మంది కార్మికులు మాత్రమే వున్నారు. వేరుగా రాజకీయంగా చెప్పాల్సిన అవసరం నాకు లేదు. కారణాలు ఏవైనా, నేను గాని, ముఖ్యమంత్రి గౌరవనీయులు విజయభాస్కర రెడ్డిగారు గాని చేసిన కార్యక్రమం కాదిది. ఇది వారసత్వంగా సంక్రమించిన భాయిలా పడిన సంస్థ. దానికి భాధ్యులెవరో చెప్పాల్సిన అవసరం లేదు. అది జగద్విదితం.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, మీద్వారా అడిగేది, రాష్ట్రంలో 22 పరిశ్రమలు మూతబడిపోయాయని చెపుతున్నారు. ఆల్విన్‌తో సహా అన్యాయం జరిగిన వీటన్నింటినీ తిరిగి తెరిపించాలంటే అసెంబ్లీ సమావేశాలు అయ్యేలోపున అన్ని పార్టీల నాయకులతో మీటింగు ఒకటి పెట్టి నష్టాల గురించి చర్చ చేయాలి. ఈ సిక్ ఇండస్ట్రీస్‌లో నష్టాలు వస్తున్న

వాటిలో కార్మికులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటారా? అందరు ఫ్లోర్ లీడర్స్‌తో చర్చించడానికి మీటింగు ఏర్పాటు చేస్తే ఉపయోగం వుంటుంది·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– నాకు అభ్యంతరం లేదు· మా ఉద్దేశం, మీ ఉద్దేశం కూడ ఈ కార్పొరేషన్సును అన్నిటిని ఉద్ధరించాలని, కాపాడుకోవాలని· వారు సూచించిన దానిపై నాకు అభ్యంతరం లేదు·

శ్రీ పి· రామయ్య:– మంత్రిగారు అమ్మెల్ గురించి స్పష్టమైన వ్రాతరి చెప్పలేదు· వారు చూసి వచ్చారు, మంచిదే· కాని ప్రభుత్వం ఏ కాస్త సహాయపడినా అది నడుస్తుంది· కాని వారు నడుపుకుంటామంటున్నారు· దానికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రభుత్వం కల్పిస్తే అందుకు అవకాశం కలుగుతుంది· దానికి చర్యలు తీసుకుంటారా? తర్వాత, అజాం జాపి మిల్లు లేఆఫ్‌ను రద్దుచేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? చెప్పమనండి· మూడవది, వారిచ్చిన సమాధానం 'సి'లో దృష్టిలోకి వచ్చిన యాజమాన్య దుర్నిర్వహణకు సంబంధించిన నిర్దిష్ట ఆరోపణలపై చర్యతీసుకోవడం జరిగిందని· ఎటు వంటి ఆరోపణలు యాజమాన్య నిర్వహణపరంగా వచ్చాయి? ఆ యాజమాన్యాలు ఏవి? వాటిపై ఏ చర్య తీసుకున్నారు?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– బోడూపూడివారు చెప్పారు అజాంజాపి మిల్లు విషయంలో ముఖ్యమంత్రిగారు స్వయంగా మాశారని, వారి దృష్టికి వచ్చిందనేను· దాని విషయంలో సరైన నిర్ణయం విచారించి తీసుకుంటాం· అదే విధంగా అమ్మెల్ విషయంలో నేను ముందే స్పష్టం చేశాను· బి·ఐ·ఎఫ్·ఆర్· ముందు రిజిస్టరు అయివుంది· దానికి శాశ్వత పరిష్కారం ప్రైవేటు వ్యక్తుల పెట్టుబడుల ద్వారా మాత్రమే అవుతుంది· ప్రభుత్వపరంగా చేసే అవకాశం లేదు·

(గౌరవ శాసనసభ్యులు శ్రీ పి· ఇంద్రారెడ్డి, శ్రీ జనార్ధనరెడ్డి తెలుగుదేశం పార్టీ వైపునుంచి 'షేమ్' 'షేమ్' అని అన్నారు)

మిస్టర్ స్పీకర్:– యాక్షను తీసుకోవడం షేమ్ ఎట్లా అవుతుంది?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– దీనికి ఎవరైనా సిగ్గుపడాల్సి వస్తే దానికి ఎవరు బాధ్యులో వారే గాని మేము కాదు· అనవసరంగా రాజకీయ లబ్ధిపొందడానికి కేకలు వేసి నంత మాత్రాన ఏమీ కాదు·

(అంతరాయం)

శ్రీ ఎన్·టి· రామారావు:– అధ్యక్షా, సభ అందోళన ఏమిటంటే, పరిశ్రమలు గాని, మనం గౌరవంగా గొప్పగా చెప్పుకోవాల్సిన సంస్థలు అన్నీ ప్రైవేటు చేస్తున్నారని ఆత్మతతో అడుగుతున్నారు· ముఖ్యంగా గమనించాల్సింది, పబ్లిక్ అండర్‌టేకింగ్సు విషయంలో

అవసరమైన వస్తువులను సరఫరా చేయడానికి, ఆ సంస్థను ఉపయోగించి లాభసాటిగా ఉపయోగించుకుని వ్యవహరించాలి. దానికోసం, సింగరేణి కాలరీస్‌లో గనుల తవ్వకం విషయంలో పోవే యిండస్ట్రీస్ అసైన్‌మెంట్‌లో వుంటే దాని ద్వారా ఆర్డర్లు తెలుగుదేశం హయాంలో యిప్పించాం. ఆ మెషినరీ వారు సప్లై చేసేటట్లు ఒకదానికి ఒకటి లింకు పెట్టి కేవలం దివాళా తీయకూడదని ఏర్పాటుచేయడం జరిగింది. ఆల్విన్ సంస్థ ఎటువంటిదో చెప్పారు. నిజాం నవాబు కాలం నుంచి వుంది. ఆ విధంగా పోషించడం, పరిపుష్టి కలిగించడానికి తెలుగుదేశ ప్రభుత్వం హయాంలో రిఫ్రెనరీ యూనిట్ ఒకటి స్టార్టు చేశాం. బాడీ బిల్డింగు డెవలప్ చేశాం. అదే విధంగా ఆల్విన్ వాచ్ శాఖ డెవలప్ చేశాం. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పూర్తిగా లాభసాటిగా నడిచింది తప్ప నష్టాలు ఎప్పుడూ రాలేదు.

(అధికారపక్షం నుండి అభ్యంతరం)

శ్రీ కె. విద్యాధరరావు (వింతలపూడి):– సంబంధం లేని మనిషి యిందాకా జనార్ధన రెడ్డి మాట్లాడవచ్చా?

శ్రీ ఎన్.టి. రామారావు:– పబ్లిక్ అండర్‌టేకింగ్స్ విషయంలో ఎక్కడైతే నష్టాలు సంభవిస్తాయో అక్కడ లింకు పెట్టి మనకు కావాల్సిన సరుకులను రప్పించడం జరిగింది. కార్మికులకు భృతి కల్పించడం జరిగింది.

తదుపరి, అజంజాహి మిల్లును నేను సందర్శించడం జరిగింది. విషయాలను వారికి చెప్పడం జరిగింది. కాని ఈ విధంగా వుంటే ఎప్పుడూ నష్టం వస్తుంది. దానిని మోడరన్‌ైజు చేయాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బు తెచ్చి పెంటనే దీనిని రినోవేట్ చేయాల్సిన అవసరం వుంది. ఇప్పుడు మా అదుర్దాల్లా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టవద్దని. మా ఆదుర్దాల్లా
9.30 ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టవద్దు. మనకు గౌరవం తెచ్చిన సంస్థ అది.
ఉ.

మిస్టర్ స్పీకర్:– మినిస్టరు వేరేవారు ఎవరూ మాట్లాడరు. మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టరే మాట్లాడతారు. సమయం వృధాకాకుండా క్వశ్చన్, క్వశ్చన్ లాగా ఉంటే బాగుంటుంది.

శ్రీ ఎన్.టి. రామారావు:– గతంలో తెలుగుదేశం అనుసరించిన విధానాన్ని మీరు అవలంబించాలి. ఇప్పుడు పోవే ఇండస్ట్రీస్ కానివ్వండి – అజంజాహి మిల్స్ విషయంలో దానిని సిక్ యూనిట్‌గా గుర్తించి యూనియన్ గవర్నమెంట్ నుండి డబ్బు తెప్పిస్తారా? వీటన్నింటి గురించి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఇది ముఖ్యంగా చాలా అవసరం. వీటన్నింటినీ బ్రతికించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఇది ప్రజాయుగళ్ పెట్టుబడిదారీ విధానం కాదు. గవర్నమెంట్ విధానం సిక్‌యూనిట్స్‌ను బ్రతికించడమేనని, ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవడం కాదనీ, మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు. శ్రీ ఎన్·టి· రామారావుగారు·····

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేస్తే కూడా మరల ఇంత సమయం తీసుకోవడం బాగాలేదు·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎన్·టి· రామారావుగారు డిమాండ్స్ మీద మాట్లాడవలసిన ప్రసంగం లాగా ఈ క్వశ్చన్ అవర్లో చెప్పారు· ఇది డిమాండ్స్‌లో మాట్లాడితే ఇంకా బాగుంటుంది·

మిస్టర్ స్పీకర్:– చెబితే ఫరవాలేదు· ముందు మీరు జవాబు ఇవ్వండి·

శ్రీ ఎన్·టి· రామారావు:– మంత్రిగారికి తెలియచేయాలని అడిగాను· నేను తిన్నగా అడిగాను సూటిగా, సింగరేణి కాలరీస్‌లో అన్ని క్యాడర్స్‌లోను దానికి కావలసిన అర్హర్స్ అన్నీ ఈ అజాంజాహి సంస్థకు ఇచ్చి దీనిని బ్రతికిస్తారా అని అడిగాను·

మిస్టర్ స్పీకర్:– ఉద్రేకాలకు పోకుండా క్వశ్చన్ వేయండి· సమాధానం చెప్పండి·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, ఆల్వీన్ విషయంలో మీరు ఏమయినా డబ్బు ఇన్వెస్ట్‌చేసి మళ్లీ దీనిని పునరుద్ధరిస్తారా అనేమాట ఇక్కడ·····

శ్రీ ఎన్·టి· రామారావు:– అజంజాహీ అడిగాను· ఆల్వీన్ కాదు·

శ్రీ కె· రోశయ్య:– అజంజాహీ మిల్, వరంగల్ గురించి పెద్దలు రామారావుగారు ప్రస్తావించారు రాష్ట్ర ప్రభుత్వం నుండి పెద్దలు పురుషోత్తమరావుగారు యూనియన్ నాయకులుగా ఉండి చేసిన కృషి ఫలితంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా· లే ఆఫ్ ఎత్తి వేయడానికి టెక్స్‌టైల్ మినిస్టరుగారు వారికి రావలసిన టీతాలు ఇవ్వడానికి కూడా అంగీకరించారనేమాట ఈ సభకు తెలియచేస్తున్నాను·

(అధికార పార్టీ వైపునుండి అభినందన పూర్వకంగా చప్పట్లు)

శ్రీ కె· విద్యాధరరావు:– మోడరనైజేషన్ ఆఫ్ యూనిట్ గురించి అడుగుతున్నాము· ఉంటే ఉందని చెప్పండి· లేకపోతే లేదని చెప్పండి·

శ్రీ కె· రోశయ్య:– రామారావుగారు సమయం తీసుకొని ఇండస్ట్రీస్ డిమాండ్ మీద, వారు పెట్టబడి వారి అమూల్యమయిన సలహాలు ఇప్పుడు చెప్పినవే కాకుండా ఇంకా చెబితే తప్పకుండా ఆలోచిస్తాము· సభకు ఉపయోగంగా ఉంటుంది· ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది· వారు సమయం తీసుకొని·····

శ్రీ కె· విద్యాధరరావు:– పోయినసారి సెషన్లో కూడా ఈ విషయంలో మోడరన్నైజేషన్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం తెప్పిస్తారా అని అంటే, వే ఆఫ్ ఎక్కి వేశాము అంటే ఏమిటి? మోడరన్నైజేషన్ జరగకపోతే పని జరగదు· దానికి సమాధానం చెప్పమంటుంటే, సమాధానం లేకపోతే ఎట్లా?

శ్రీ పి· నరసింహారెడ్డి (హుజూరాబాద్):– అధ్యక్షా, మీరు నాకు సమయం ఇచ్చారు కానీ, ఆనరబుల్ డెప్యూటీ లీడర్‌గారు ఇంటర్‌పియర్ అవుతున్నారు· ఇది చాలా శోచనీయం· మా మిత్రులు అపోజిషన్ బెంచెస్ నుండి షేమ్, షేమ్ అంటుంటే నాకు నవ్వు వస్తోంది· ఎందుకంటే ఆల్విన్ నిస్సాన్ ఫ్యాక్టరీ ఇప్పుడు ఉను ప్రతిపక్ష నాయకులు, అప్పుడు ఇందిరాగాంధీగారు ఫ్యాక్టరీ ఇస్తే, ఈ నాయకులు ముఖ్యమంత్రిగా ఉండి ఫ్యాక్టరీ అమ్మకం స్టార్ట్ చేశారు· పెన్నివేటుపరం ప్రహ్లాదమంగా తెలుగుదేశం పాయాంలోనే జరిగింది· దీనికి ఏమి జవాబు చెబుతారు? సిగ్గు పడవలసింది వాళ్ళు కానీ మేము కాదు· అధ్యక్షా, ఇంకో ప్రశ్న నిజాం షుగర్ ఫ్యాక్టరీలో – ఇప్పుడు మంత్రిగారు సబ్సిక్ సెక్టార్ ఫ్యాక్టరీలను రివైజ్ చేసి ఆఫీసర్లు తప్పుచేస్తే వారిని శిక్షిస్తామని చెప్పారు· దానికి నేను మనవిచేస్తున్నాను· నిజాం షుగర్ ఫ్యాక్టరీలో రెండు మూడు యూనిట్స్ నిపలం అయినాయి· హిందూపూర్ యూనిట్ ఫెయిల్ అయింది· మీర్యాలగూడెంలో కూడా పెయిల్ అయింది· నిజాం షుగర్ ఫ్యాక్టరీ పరిదిలోని చెరకు పండించే వ్యవసాయ రూములకు ఇందువలన నష్టం జరుగుతోంది· ఈ సంవత్సరం ఎక్స్‌పాన్షన్ చేసిన ఫ్యాక్టరీ మెట్‌పల్లి– మధునగర్‌లలో ఆఫీసర్స్ దూషణం వలన సరైన సమయంలో రిపేర్ కాక ఎక్స్‌పాన్షన్ కావడం వలన అక్కడ చెరకు ఎండిపోయి రైతులు నష్టపోయారు· ఇటువంటి ఆఫీసర్స్ పైన ఏమిచర్య తీసుకుంటారు? అటువంటి వారిని సస్పెండ్ చేస్తారా? ఈ లాస్ కన్సినందుకు రైతులకు ఏమి సహాయం చేస్తారు గవర్నమెంట్ అనే మీద్వారా గవర్నమెంట్‌ను అడుగుతున్నాను·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– గౌరవనీయులైన నరసింహారెడ్డిగారు చెప్పిన విషయాన్ని పరిశీలించి, జూప్యానికి బాధ్యులైన వ్యక్తులపై విచారణ చేస్తాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణ గురించి. ఏ పార్టీవారు అధికారంలో ఉంటే వాళ్ళపార్టీ వారికి రాజకీయ ఉద్యోగం కల్పించడానికి మేనేజ్‌మెంట్ బోర్డులను ఏర్పాటుచేస్తున్నారు· వారు బోర్డులో వారి ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారు· ఈ బోర్డు చేసే తప్పులు మూపించడానికి కనీసం ప్రతిపక్షం నుండి ఏ ఒక్క సభ్యుని బోర్డులో ఉంచడంలేదు· ఇది ఆరోగ్యకరమయిన విషయం కాదు· ఎక్కడయినా ప్రజాస్వామ్యంలో ఎప్పుడూ కూడా విమర్శకు అవకాశం ఉండాలి· నిర్మాణాత్మకమయిన విమర్శలు చేసేవారు చాలామంది వున్నారు అపోజిషన్‌లో. ఒక్క మీపార్టీ వారితోనే బోర్డు ఏర్పాటుచేయకుండా, ప్రతిపక్షంలో ఇతర పార్టీలు కూడా ఈ గాష్ట్రంలో ఉన్నాయని గురించి, సక్రమంగా బోర్డు పనిచేయాలంటే ప్రతిపక్షం బోర్డులో ఉండాల్సిన అవసరం ఉంది· దీనిని ఆలోచించి, ఇకముందు బోర్డు ఏర్పాటుచేసేటప్పుడు, ఇతరపార్టీల వారికి కూడా అవకాశం కల్పిస్తారా?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– నర్సిరెడ్డిగారు చెప్పినదానిని పరిశీలిస్తాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ సమస్య ప్రభుత్వరంగ సంస్థల సమస్య· ఇది రాజకీయాలకు అతీతంగా, పాలకపక్షం, ప్రతిపక్షం విభేదాలకు పోకుండా పరిష్కారం చేయవలసిన సమస్య· ఇది చాలా భయంకరమయిన సమస్య అని చెబుతున్నాను· మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో, వారు కూడా రాజకీయంగా సమాధానం ఇచ్చారు· కార్మికవర్గాలు, కేంద్ర ప్రభుత్వం, ఫైనాన్షియల్ డిసిప్లిన్ ఉన్నాయి కాబట్టి మంత్రిగారు విధిలేక దాటవేసే సమాధానం ఇవ్వక తప్పలేదు· నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను· గౌరవనీయులైన నర్సిరెడ్డిగారు అన్నట్లుగా ఈ రాష్ట్రంలో వచ్చే తరం కూడా నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత మన మీద ఉంది· ఈనాడు కోట్లాది రూపాయలు పెట్టి ప్రభుత్వరంగ సంస్థలను స్థాపిస్తున్నాము· ఎవరిని ఛైర్మన్ చేసినా మేరీ రవీంద్రనాథ్‌గారు ఒక సంస్థకు ఛైర్మన్‌గా ఉన్నారు· రామచంద్రారావుగారు, కార్పొరేషన్ నాకు ఇచ్చిన తరువాత, దివాళా తీసిన కార్పొరేషన్‌కు నన్ను ఛైర్మన్ చేసిన తరువాత నేను దివాళా తీస్తున్నాను· కారు కూడా వాపసు ఇచ్చారు· కళ కూడా పోయింది కార్పొరేషన్ ఛైర్మన్‌లకు· మీరు ఫైనాన్స్ డిసిప్లిన్ పాటించడానికి స్టాఫ్‌ను తగ్గించి, కార్లు తీసుకొని రాజహంసలో ట్రావెల్ చేసి, ఫైనాన్షియల్ డిసిప్లిన్ పాటిస్తారా అనేది ఒకటి· ఇంక రెండో 9·4 విషయం – మీరు ప్రభుత్వరంగ సంస్థల యొక్క నష్టాలు పూరించడానికి···· కేవలం ఉ· లాభాల కోసం కాదు, ఈ కార్పొరేషన్లు అని మంత్రిగారు తప్పించుకున్నారు· కాని నష్టాల కోసం కూడా కాదు· మొత్తం నష్టం అవుతుంది· మొత్తం బడ్జెట్ అంతా దీనికే పోతుంది· కాబట్టి ఈ కార్పొరేషన్స్ గురించి ఆలోచించాలంటే, కేంద్ర ప్రభుత్వం యొక్క ఆలోచన వివిధ కార్మిక చట్టాలున్నాయి, ఆ చట్టాలను పరిగణనలోకి తీసుకోవాలి· తీసుకోవాలంటే, వెంటనే ఒక ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటుచేసి···· అధికారం ఉంటుందా లేదా అనేది సమస్య కాదు· ధైర్యంగా ఈ ప్రభుత్వరంగ సంస్థల ద్వారా వస్తున్న నష్టాలు పూరించడానికి ఒక విప్లవాత్మకమైన చర్యతీసుకునే ఆలోచన చేస్తారా? (3) ఏదైతే ఈ ప్రభుత్వరంగ సంస్థలు ఒక్కటొక్కటే···· దాని గురించి ఆలోచిస్తే 30 రోజులు పడుతుంది· అలా కాకుంటే సింగరేణి కాలరీస్ అదే లిస్టులోకి వస్తుంది· 1,25,000 మంది ఎంప్లాయీస్ ఉన్న సింగరేణి కాలరీస్ మూతపడే ప్రమాదం ఉందని మీకు ఒక నోట్ కూడా వచ్చింది· ఒక వేళ అది మూతపడితే, 1,25,000 కుటుంబాలు బజారునపడడమే కాకుండా ధర్మల్ ప్రాజక్టులన్నీ కూడా మూతపడతాయి· కాబట్టి ఆ సింగరేణి కాలరీస్ మూతపడి, బొగ్గు ఉత్పత్తి కాకుండా ధర్మల్ స్టేషన్స్ కూడా మూతపడకుండా ఉండడానికి మీరు ఏమైనా ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను· (శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ వైపు చూస్తూ) మేరీ రవీంద్రనాథ్‌గారిని దివాళా తీసిన కార్పొరేషన్‌కు ఛైర్మన్ చేస్తే···· మంత్రిని చేసినా బాగుండేది···· కాని ఆమె ముఖం కళ పోతుందని చెప్పాను·

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికింద్రాబాద్):– అధ్యక్షా, ఇప్పుడు కార్పొరేషన్స్ దివాళాతీసే విషయం వేరే విషయం, of course we are there to work for the Corporation. కాకపోతే, కార్లు విషయం గురించి చెప్పారు, మేము సెక్యూరిటీ

రేజన్స్ దృష్ట్యా మా సొంత కార్లు వాడుకొంటున్నాము· We are using our own cars instead of Government vehicle.

శ్రీ కె· సాయిరెడ్డి (మహబూబాబాద్):– అధ్యక్షా, కొన్ని సూచనలు ఇస్తాను· ఇప్పుడు పాలకవర్గం, ఈ ప్రతిపక్షమూ అంటే కాదు, సంసారపక్షంగా ఆలోచించవలసిన విషయం·

మిస్టర్ స్పీకర్:– అంటే మీది ఒక్కటే సంసారపక్షమా? కూర్చోండి·

శ్రీ కె· సాయిరెడ్డి:– అధ్యక్షా, నేను కొన్ని సూచనలు చేస్తాను, కాబట్టి, సింగరేణి కాలరీస్·····

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, గౌరవ బి·జె·పి· పక్షనాయకులు శ్రీ సిహెచ్· విద్యాసాగరరావుగారు 3 ప్రశ్నలు అడిగారు· మొట్టమొదలు ఏమన్నారంటే, మంత్రిగారు సమాధానం ఇవ్వడంలో తనకు ఉన్నటువంటి పరిధిలోనే, పరిధిని అధిగమించకుండా తప్పనిసరి పరిస్థితుల్లో చెప్పారు అనే మాట అన్నారు· కాని స్పష్టంగా చెప్పదలచుకున్నాను· ఇక్కడ అధికారపక్షం, ప్రతిపక్షం అని కాదు· ఈ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను, మూయిలపడిన సంస్థలను, నష్టాల్లో ఉన్న సంస్థలను కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉన్నది· మీరెంత ఆందోళన చెందుతున్నారో, మేము అంతకన్నా ఆందోళన చెందుతున్నాము· కాబట్టి మా చిత్తశుద్ధిని శంకించకుండా, మేము చిత్తశుద్ధితో చేస్తున్న కార్యక్రమాలను మీరు అభినందించాలనే మాట మనవిచేస్తున్నాను· మీకు తెలుసు, కోట్ల రూపాయల ఎక్యూములేటెడ్ లాస్ ఏర్పడ్డ తరువాత, ఈ స్టేజీలో ఇంక ఏమీ చేయడానికి అస్కారం లేక తప్పనిసరి పరిస్థితుల్లో బి·ఐ·ఎఫ్·ఆర్·కు వెళ్లడం జరిగింది తప్ప, మరొకటి కాదనే మాట మనవిచేస్తున్నాను· ఆల్విన్ కాని, ఇతర ప్రభుత్వరంగ సంస్థలపట్ల కాని, ఒక సంవత్సరం నుంచి ఎక్సర్సైజ్ చేయడం జరుగుతోంది· దానికి కూడా మీరు మమ్మల్ని అభినందించాలి· ఏ ఒక్క కార్మికుడిని తొలగించకుండా ఈ ప్రతిష్టాత్మకమైన సంస్థలను కాపాడలనే ఉద్దేశ్యంతోనే మేము ఉన్నాము· ఇంక సింగరేణి కాలరీస్ కూడా ఇందులోకే వస్తుంది· దీనికి ప్రభుత్వపరంగా ఉన్నత స్థాయిలో ఏదైనా ఒక కమిటీ వేసి, చర్యలు తీసుకోవాలనే మాట కూడా అన్నారు· దాని విషయంలో నేను మొట్టమొదలే···· ఉన్నత స్థాయిలో అన్ని కార్పొరేషన్స్‌కు సంబంధించి ఒక సమీక్ష జరుపుతాము, ఆ సమీక్ష జరిగిన తరువాత దాని ఫలితాలు ఏ విధంగా ఉంటాయో చూసిన తరువాత మీరు చెప్పినట్లుగా చేయడానికి సిద్ధంగా ఉన్నాను· సింగరేణి కాలరీస్ విషయం కూడా సమీక్ష చేస్తాము·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ఈ పబ్లిక్ అండర్‌టేకింగ్స్ ఫంక్షన్ చేసేది కో ఆర్డినేట్ చేయడానికి గత ప్రభుత్వం ఒక బోర్డు ఏర్పాటుచేసింది· అది పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మానేజింగ్ బోర్డు· It consists of an I.A.S. Officer, an Auditor, and a lawyer. మరి ఈ ఎ·ఇ·ఎం·బి· ఫంక్షన్ చేస్తుందా ఈ పబ్లిక్

అండర్‌టేకింగ్స్‌లో ఎన్ని రెవ్యూలు జరిగాయి? ఏ ఏ సూచనలు ఇచ్చాయి· రష్యాలు ఉన్న పబ్లిక్ అండర్‌టేకింగ్స్ విషయమ్మై ఏ రకమ్మైన సూచనలు చేశాయి? దాన్ని మీరు ఏ చర్యలు తీసుకున్నారో హౌజ్‌కు ఇన్‌ఫర్మేషన్ టేబుల్ చేస్తారా? ఇంక రోడ్లో విషయం – రిపబ్లిక్ ఫోర్స్ మీద ఈ పి·ఇ·ఎం·బి· రెవ్యూ చేసిందా? ఇన్‌సెంటివ్ స్కీమ్ గురించి, ఆయిల్ కన్‌సంప్షన్ గురించి మీరు ఏమి చర్యలు తీసుకున్నారు? తిరిగి రిఫంక్షనింగ్ కావడానికి, ప్రాఫిట్స్‌లోకి తీసుకురావడానికి ఏమి చర్యలు తీసుకున్నారు!

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, నేను మొట్టమొదలే ఏ–కు సమాధానంలో ఇది చెప్పాను· పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మేనేజిమెంట్ బోర్డు నియతికాలంలో సమీక్షలు జరుపుతుందనే మాట చెప్పాను· ఆ సమీక్ష సూచనల మేరకే వీటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పాను· రిపబ్లిక్ ఫోర్స్ విషయంలో కూడా····

శ్రీ కె· విద్యాధరరావు:– ప్రభుత్వరంగ సంస్థలు నష్టాల్లో నడుస్తున్నాయి· వాటి మీద ఏమి రెవ్యూ జరిపించారు? ఏమి యక్షన్ తీసుకుంటారు అని అడుగుతున్నాను·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– నేను క్లియర్‌గా చెబుతాను· అధ్యక్షా, ఈ ప్రభుత్వరంగ సంస్థలు నష్టాల ఊబిలో ఉన్నటువంటి సంస్థలో, హైదరాబాదు ఆల్విన్· గ్రేని ఈక్విటీ రూ· 27 కోట్ల, 64 లక్షల, 53 వేల 265·

మిస్టర్ స్పీకర్:– డీటెయిల్డ్‌గా చెబితే, గంట తీసుకుంటే, మళ్లీ మూడు 304 లు వెళ్లిపోయి, కాలింగ్ అటెన్షన్ వెళ్లిపోతుంది· ఎగ్రెస్ ఇ యాం సేయింగ్· నీరు కావీలు పంపండి· నాకు ఏమీ ఫరవాలేదు· మీరు ఇంకా చెప్పండి, గంటసేపు· ఎప్పటికో పోస్ట్ పోనే·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, నాలుగే ఉన్నాయి, వివరాలు ఇప్పిస్తాను· డెట్స్ 263 కోట్ల 71 లక్షల 91 వేల 673 రూపాయలు· క్యుములేటివ్ లాసెస్ 91 కోట్ల 11 లక్షల, 59 వేల 209 రూపాయలు· నంబర్ ఆఫ్ ఎంప్లాయీస్ 11.554 మంది· అదే విధంగా ప్రతి సంవత్సరం జీతాలు, నిర్వహణ ఖర్చుల మేరకు ప్రభుత్వం ౩ కోట్ల 50 లక్షల రూపాయలను భరిస్తుంది· అదే విధంగా ఇది బి·ఐ·ఎఫ్·ఆర్· ముందు రిజిస్ట్రేషన్ అయి ఉంది· అదే విధంగా రిపబ్లిక్ ఫోర్స్ ఈక్విటీ 6 కోట్ల 10 లక్షల 52 వేలు రూపాయలు· డెట్స్ 29 కోట్ల 25 లక్షల 69 వేల రూపాయలు· క్యుములేటివ్ లాస్ 23 కోట్ల 10 లక్షల 67 వేలు· 771 మంది ఎంప్లాయీస్ పనిచేస్తున్నారు· 26 లక్షల రూపాయలు ప్రతి నెల ప్రభుత్వం జీతాలక్కై భరిస్తుంది· ఇది బి·ఐ·ఎఫ్·ఆర్·లో రిజిస్టర్ అయి ఉంది· ఎ·పి· స్కూటర్స్ కూడా బి·ఐ·ఎఫ్·ఆర్·లో రిజిస్టర్ అయి ఉంది· అదే 9·50 విధంగా ఎ·పి· స్టీల్స్, ఎ·పి·పెచ్·ఏమ్·ఇ·ఎల్·, బి·ఐ·ఎఫ్·ఆర్·లో రిజిస్టరై ఉంది· ఇవి ప్రభుత్వరంగ సంస్థలు మరి వాటిపై పెండ్ వారి సూచనలు మేరకు నిగ్రహాలు తీసుకోవడం జరిగింది·

శ్రీ ఏ· నరేంద్ర (హిమాయత్‌నగర్):– అధ్యక్షా, ఇప్పుడు ఆల్విన్ సంస్థ నష్టాల్లోకి వచ్చిందని చెప్పి దానికి కారకులు యాజమాన్యం అని మంత్రిగారు ఒప్పుకొన్నారు, నేను ఒకటి అడుగుతాను ఆల్విన్ ప్రయివేటీకరణ చేయడం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లుచేసింది, అయితే అక్కడ ఉన్న కార్మికులు, వాచ్ డివిజన్ కానీ, ఆటో డివిజన్ కాని ఎవరెవరికి ఇవ్వాలో అన్నది ఇంతవరకు నిర్ణయం చేయకుండా అట్లాగే పెట్టి కార్మికులందరు ఒక విధమైన భయం ఆందోళనకు గురి చేసే వాతావరణం ఈ రోజు కనిపిస్తోంది· అందుచేత నేను మనవిచేసేది ఏమంటే గవర్నమెంట్ ఏ స్టెప్ తీసుకొంటున్నది వాటిని ఎవరికైనా ఇవ్వడానికి ఒప్పందం అయినదా? ఇంతవరకు ఒప్పందం అయినట్లు మాకు తెలియదు ఒప్పందం అయితే ఎవరెవరికి ఇస్తారు స్పష్టంగా చెప్పాలని అడుగుతున్నాను·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, ఇది ఏమి అన్యాయం. నరేంద్రగారు ఇక్కడ శాసనసభ్యుడు, ఆల్విన్ ఫ్యాక్టరీలో కార్మిక సంఘం నాయకుడు, మీకు తెలుసు, ముందెన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక నాయకులను సంప్రతింపి ఈ కీలకమైన సమస్యకు పరిష్కారం చేయాలని ఏ ఒక్క కార్మికుని తొలగించకూడదన్న ఉద్దేశ్యంతో మేము చర్యలు తీసుకొని పది పర్యాయాలు మంత్రివర్గ ఉపసంఘం వారితో చర్చించి అన్ని చర్యలు తీసుకొన్న తరువాత కూడా·····

శ్రీ ఏ· నరేంద్ర:– నాతో చర్చించిన మాట వాస్తవమే, నిర్ణయాలు చెప్పడం లేదు, వాచ్ డివిజన్, ఆటో డివిజన్ ఎవరెవరికి ఇస్తున్నారు? నేను అనేది నిర్ణయాలు జరిగాయి అని మంత్రిగారు చెప్పారు, ఏమి నిర్ణయాలు జరిగాయి అనేది మంత్రిగారు స్పష్టంగా సభ ముందు చెప్పాలని, కోరుతున్నాను·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– వారు శాసనసభలో ఈ సమస్యపై ప్రతిస్పందిస్తే పబ్లిసిటీ వస్తుంది అనే ఉద్దేశ్యంతో వారు అడిగితే చెపుతాను కానీ····

మిస్టర్ స్పీకర్:– నో పబ్లిసిటీ, నథింగ్·

శ్రీ ఎ· నరేంద్ర:– అదేం మాట అధ్యక్షా, పబ్లిసిటీ రావడానికి నేను చేయడం లేదు, వాచ్ డివిజన్‌ని ఇంతవరకు ఎవరికి ఇచ్చారు, ఇచ్చినట్లు ఒప్పందం ఏమైనా జరిగిందా? జరిగితే చెప్పండి, ఆటో డివిజన్, బస్‌బాడీ డివిజన్ గురించి ఇంతవరకూ ఏమీ నిర్ణయం కాలేదు, ఆ విషయాలు స్పష్టంగా చెప్పండి·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, అగ్రిమెంటు చేసుకొని అగ్రిమెంట్ మీద సంతకాలు జరిగిన తరువాత కూడా వారు ఏమంటున్నారు, ఆటో డివిజన్ కాలేదు అంటున్నారు, వాచ్ డివిజన్ కాలేదు అంటున్నారు, అసలు నన్ను అడగడం దేనికి?

(అంతరాయం)

శ్రీ ఎ· నరేందర్:– 13వేల మంది కార్మికుల సమస్య అగ్రిమెంటు ఏమైనా కూడా నిజనిర్ధారణ జరగలేదు, ఎవరికి ఇస్తున్నారు అన్న వాస్తవం ఇంకా అగి ఎంటులో కానీ దేంట్లో కానీ ఇంతవరకు ప్రభుత్వం కమిటీ కాలేదు అధ్యక్షా, ఇది వాస్తవం కాదా? చెప్పమనండి·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, మామూలుగా ఉన్నటువంటి నిబంధనల మేరకు జరిగే కార్యక్రమాలు ఏమంటే ఏదైనా సంస్థ సిక్ అయినప్పుడు దానిని బి·ఐ·ఎఫ్·ఆర్· గుర్తిస్తుంది, అదే విధంగా ఆల్విన్ లోని మూడు డివిజన్‌లు, ఆటో, వాచ్, రిఫ్రిజరేటర్‌ల విషయంలో బి·ఐ·ఎఫ్·ఆర్· నిర్ణయం తీసుకొన్నారు, ఎవరు మంచి ప్యాకేజి ఇస్తే వారికి ఈ సంస్థ అప్పచెప్పడం జరుగుతుంది· మాకు సదుద్దేశ్యం ఉంది· కాబట్టి తొందరగా జరగ లేదు, ప్రభుత్వం పై అదనపు భారం పడుతుందన్న ఉద్దేశ్యంతో ఒక పై పవర్ కమిటీని ఏర్పాటుచేసి, ఎవరైతే పెట్టుబడులను పెట్టడానికి సిద్ధంగా ఉన్నారో వారిని గుర్తించమని ప్రభుత్వం కోరడం జరిగింది· దాని ప్రకారంగా బి·పి·ఎల్· సోనియో, వారు వాచ్ డివిజన్ గురించి వచ్చారు, అదే విధంగా రిఫ్రిజరేటర్స్‌కి ఓల్టాస్ వారు వచ్చారు, మరి ఆటో డివిజన్ గురించి ఆర్·బి·సి·కి ఇవ్వాలి అనుకొన్నాం, కనీసం ఆర్·బి·సి· అనుబంధ సంస్థగా పెట్టాలని అనుకొన్నాం· ఏదీ సాధ్యం కాకపోతే ప్రభుత్వమే దీనిని నడుపుతుంది, నేను ఇంతవరకూ చెప్పినట్లుగా ఏ ఒక్క కార్మికుని తొలగించకుండా అవసరమైతే రీ డిప్లాయిమెంట్ చేస్తా, కానీ కార్మికులను తొలగించం అని స్పష్టంగా చెపుతున్నాను· మేము గుర్తించిన బి·పి·ఎల్· కానీ, ఓల్టాస్ కానీ ఇది ఫైనల్ కాదు, ఎందుకంటే ఎవరు మంచి ప్యాకేజి ఇస్తే వారికి ఇవ్వడం జరుగుతుంది· దానికి ఐ·డి·బి·ఐ· లో వారిని అపరేటింగ్ ఏజెన్సీగా నియమించడం జరిగింది· వారు సంపూర్ణమైన నివేదిక సమర్పించాక వారికి ఇవ్వడం జరుగుతుంది, అంతవరకూ ప్రభుత్వమే భరిస్తుందని మనవిచేస్తున్నాను·

స్వల్పవ్యవధి ప్రశ్న

వరంగల్ జిల్లా, మరిపెడ మండలంలో డిమాండు సర్వే

170–ఎ

8295 (యన్)· శ్రీ యన్ · యతిరాజారావు (చెన్నూరు):– గౌరవనీయులైన కార్మిక, ఉపాధి, గృహనిర్మాణ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

(అ) గృహనిర్మాణ మండలి వరంగల్ జిల్లా, మరిపేడ మండలంలో డిమాండు సర్వే నిర్వహించిందా?

(ఆ) అయితే, ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో ఉంది;

(ఇ) ఇండ్లను నిర్మించడానికి టెండర్లను కోరడం జరిగిందా;

(ఈ) ఒక బెండరుపై 30 శాతం అదనంగా కాంట్రాక్టు ఇస్తున్న విషయం వాస్తవమేనా?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– (అ) అవునండీ·

(ఆ) మండలి 1982వ సంవత్సరంలో మరిపేడ మండలంలో డిమాండు సర్వేను నిర్వహించింది· డిమాండు సర్వేను ఆధారంగా తీసుకుని మండలి వరంగల్లు జిల్లా, మరిపేడ గ్రామానికి చెందిన 432, 470 సర్వే నెంబర్లలోగల 6 ఎకరాల, 8 గుంటల భూమిని సేకరించింది·

(ఇ) అవునండీ·

(ఈ) లేదండీ·

శ్రీ ఎస్· యతిరాజారావు:– సింగిల్ బెండరు మీద 30 పర్సెంట్ ఇవ్వలేదు అంటున్నారు అసలు ఎస్టిమేషన్ ప్రకారం 30 పర్సెంటు ఇవ్వాలంటారా? మీరు ఇచ్చిన రిప్లయిలో Based on the demand survey, the Board has acquired 6 acres and 8 guntas of land in survey No. 432 and 470 of Maripeda Village, Warangal District. అంటే 30 పర్సెంటు కంటే ఎక్కువ ఇవ్వలేదు అంటారా? చెప్పండి·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఇది బెండరు పిలిచినప్పుడు 90 మంది బెండరు అప్లికేషన్స్ తీసుకోవడం జరిగింది· ఇద్దరు బెండర్సు అప్లయి చేయడం జరిగింది.అందులో మెస్సర్స్ ఎల్·పి·ఆర్· బిల్డర్స్ అనే 29·38 పర్సెంటుకి, ఎస్·ఎస్·ఆర్· రేటు పైన అప్లయి చేయడం జరిగింది, అట్లాగే ఇంకా ఒక అతను రెండవ కాంట్రాక్టర్ శ్రీ విద్యా సాగరరావు 30·95 పర్సెంటుకి అప్లయి చేయడం జరిగింది· దీంట్లో సూపరింటెండెంట్ ఇంజినీరు, చీఫ్ ఇంజనీరు ఇట్లా నెగోషియేట్ చేసి ఈ లోయస్టు ఉన్న 29·38 పర్సెంట్‌కి 28·4 పర్సెంటుకి వాళ్లు రికమెండ్ చేయడం జరిగింది· ముఖ్యంగా ఈ హౌసింగ్ బోర్డులో అలాట్‌మెంట్ ఇండ్లు ఏ విధంగా ఉండేవంటే సుమారు 100 ఇండ్లు హౌసింగ్ బోర్డు వారు కన్‌స్ట్రక్ట్ చేసినట్లైతే అంతకు ముందే ఆ బెండర్లు పిలిచి ఆ కన్‌స్ట్రక్షన్ పూర్తి అయిన తర్వాత 100 మందికి అలాట్ చేస్తున్నారు అధ్యక్షా·

(శ్రీ టి· పురుషోత్తంరావు అధ్యక్ష స్థానములో వున్నారు)

10·00 ఉ· ఈ రోజు హౌసింగ్ బోర్డు బాగాపనిచేస్తున్నది, ఎఫెక్టివ్‌గా పనిచేస్తున్నదనే ప్రజలలో నమ్మకం కదురర్చడం కోసం దానిని బాగా పనిచేయించడం కోసం నేను మంత్రిగా అయిన తరువాత వారికి ఇళ్లను బేస్‌మెంట్ లెవల్‌లోనే అలాట్ చేయడం జరుగుతోంది· అలా చేస్తే వాళ్లు ఆ యిళ్లు సరిగా కన్‌స్ట్రక్ట్ అవుతుందో లేదో అన్నది వాళ్లు స్వయంగా నిలబడి

పనిచేయించుకోవడానికి వీలు అవుతుంది· అందువల్ల క్వాలిటీ ఆఫ్ వర్క్ యింప్రూవ్ అయింది· 30 శాతం తరువాత 29·38 శాతం ఎక్సెస్‌కు అప్లైచేశారు కానీ సెగోషియేట్ చేసిన తరువాత 24·81 శాతం వరకు తగ్గారు· దానిని మళ్ళీ గవర్నమెంటుకు పంపడం జరిగింది· అది కన్‌సిడరేషన్‌లో ఉంది·

శ్రీ ఎన్· యతిరాజారావు:– అధ్యక్షా, మంత్రిగారు యిప్పటిదాకా 30 శాతం యిచ్చాం అన్నారు· మరి నేనడిగితే సింగిల్ టెండరు కాదు అన్నారు· యిప్పుడు 2 టెండర్స్ వస్తే 30 శాతం ఒకటి, 24 శాతం ఒకటి ఎక్సెస్ వచ్చింది అంటున్నారు· ఈ మరిపేడ రిమోట్ ఏరియా కాదు· ఖమ్మం జిల్లాలో మెయిన్ రోడ్‌మీద వుంది· దీని కన్‌స్ట్రక్షనుకు 30 శాతం ఎక్సెస్ అంటారేమిటి? ఒకవేళ టెండర్స్ కాన్సిల్ చేసి ఈరోజు పిలవండి· ఇక్కడ వున్న లబ్ధిదారులు వాళ్ళే స్వయంగా నిర్మించుకోవడానికి సిద్ధంగా వున్నారు·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, సింగిల్ టెండరు కాదు· ఇద్దరు అప్లైచేశారు·

శ్రీ ఎన్· యతిరాజారావు:– ఇప్పుడు నేను అడిగింది ఇద్దరు 30 శాతం ఎక్సెస్ అంటే, 29 శాతం అంటూ దీనిని టెక్నికల్‌గా చెప్పారు· ఇంతకు ముందు సింగిల్ టెండరు కాదన్నారు· యిప్పుడు, 29 శాతం, 24 శాతం యిచ్చాం అంటారు· మొదట లేదన్నారు· యిప్పుడు యిదేమిటి?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– నేను చెప్పింది మీరు అర్థం చేసుకోలేదు·

శ్రీ ఎన్· యతిరాజారావు:– మీరు చెప్పింది నేనర్థం చేసుకోకపోవడం కాదు· రిటన్ రిపైు వుంది· వారు అప్లైు చేస్తారు·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, వారు మంత్రివర్యులుగా వున్నప్పుడు 1985లో మెదక్ జిల్లాలో 34·99 శాతం యిచ్చారు ఎక్సెస్‌గా·

శ్రీ ఎన్· యతిరాజారావు:– నేను యిచ్చింది ఏమైనా వుంటే మీరు ఎంక్వయిరీ చేయండి· నేను యిచ్చానని మీరు యిస్తారా? సమాధానం చెప్పరూ·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, నేను యివ్వని దానిని గూర్చి 30 శాతం యిచ్చారు యిచ్చారు అంటే ఎట్లా?

శ్రీ ఎన్· యతిరాజారావు:– కోరుట్ల వాళ్ళు, హౌసింగు బోర్డు వాళ్ళు యిచ్చారు·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– వారు 30 శాతం ఎక్సెస్ యిచ్చాం అంటున్నారు· సింగిల్ టెండరు వచ్చింది అని· అది కాదు 9 టెండర్సు వచ్చాయి· అందులో యిద్దరు అప్లైు

పేశారు· ఒకటి 29·81 శాతం ఎక్సెస్, యింకోటి 30 5 శాతం ఎక్సెస్ అప్లైచేశారు· అందులో సూపరింటెండెంట్ ఇంజనీరు, చీఫ్ యింజనీర్ నెగొషియేట్ చేసి 24 శాతం వాళ్లను రకమెండ్ చేయడం జరిగింది అది యింకా కన్‌సిడిరేషన్‌లో వుంది· ఫైనల్‌ఛ్ చేయలేదు·

శ్రీ ఎన్· యతిరాజారావు·– యిప్పుడు 24 శాతం ఏడ్తే వుందో అది ఆనవాయితీగా వుందా? అంతకన్నా తక్కువకు లబ్దిదారులు స్వయంగా నిర్మించుకోవడానికి సిద్ధంగా వున్నారు· మీరు యిప్పుడు చెప్పారు బేస్‌మెంట్‌లెవల్‌లో అయితే వారు దగ్గర వుండి చూసుకోవడానికి వీలు అవుతుంది· టెండర్స్ రీకాల్ చేయండి· లబ్దిదారులు స్వయంగా చూసుకోవడానికి సిద్ధంగా వున్నారు·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, రోజురోజుకూ రేట్లు పెరుగుతూ వుంటాయి· అదీ ఈ కన్‌స్ట్రక్షన్ రేట్లు మరీను· ఇప్పుడు మళ్లీ రికాల్ చేయాలి అంటే 90 రోజులు పడుతుంది· ఈ లోపు వర్షాకాలం వస్తుంది· అందులో నష్టపోయేది అలాటిసే· మరి నేను మనవిచేసేదేమిటంటే మరి వారిని చేయిమనండి తక్కువ పర్సెంటుకు·

శ్రీ ఎన్· యతిరాజారావు:– నేను కాంట్రాక్టరును కాను· నాదగ్గర కాంట్రాక్టర్లు లేరు· మంత్రిగారిదగ్గర వుంటారు·

ఒక గౌరవ సభ్యుడు:– అధ్యక్షా, ప్రభుత్వానికి నష్టం వచ్చే పరిస్థితి వుంటే ఈ పద్ధతి ఎందుకు· వీటిని కాన్సిల్ చేసి మళ్లీ కొత్త టెండర్స్‌ను పిలువమనండి· ఆ అవకాశం ప్రభుత్వానికి వుందా లేదా? రెండోది 8 లక్షల రూపాయలు ప్రభుత్వానికి ఆదా అయ్యే పరిస్థితిలో బెనిఫిషియరీస్‌కు డైరెక్టుగా యివ్వడానికి ప్రభుత్వానికి వున్న అభ్యంతరం ఏమిటి?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– నా ఉద్దేశ్యం ఈ హౌసింగ్ బోర్డు యిళ్లు మంచి క్వాలిటీవిగా కట్టి యివ్వాలని· వీళ్లు చెపుతున్న కంట్రాక్టర్స్ అతి తక్కువ రేటుకు వస్తారు, చేస్తారు అంటే మళ్లీ పద్ధతి ప్రకారం టెండర్స్ పిలవాలంటే టైము పడుతుంది· 29·99 శాతం ఎక్సెస్‌కు వాళ్లు చేశారు· దీనిపైన పిలిచిన తరువాత 24·81 ఎక్సెస్ దాని మీద కాంటాక్ట్ చేసి చీఫ్ ఇంజనీరు ఆఫ్ ది హౌసింగ్ బోర్డు, వైస్ ఛైర్మన్ గవర్నమెంటుకు పంపడం జరిగింది· అది ప్రాసెస్‌లో వుంది· మీరు చెపుతున్న లబ్దిదారులు ఎవరో నా దృష్టికి తీసుకువస్తే నేను వాళ్లతో మాట్లాడుతాను·

శ్రీ కె· సాయిరెడ్డి:– అధ్యక్షా, ఈ ఎక్సెస్ వచ్చేది అంతా బెనిఫిషరీస్ భరిస్తారా? ప్రభుత్వం భరిస్తున్నదా? యిళ్ల కాస్ట్ మొదలే నిర్ణయిస్తారు, నిర్ణయిస్తున్నారు, తరువాత అలాట్ చేస్తున్నారు· మరి ఎక్సెస్‌ను ఎవరు భరిస్తారు?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, హౌసింగ్ బోర్డు వాళ్లు యిదివరకు పూర్తి కన్‌స్ట్రక్షన్ అయిన తరువాత అలాట్ చేసే వారు· మేము యిప్పుడు ఇంప్రూవ్‌మెంటు

చేశాము· కనుక మాకు హౌసింగ్‌బోర్డు యిళ్లుకావాలని చాలా మంది ముందుకు వస్తున్నారు· యిదివరకు 100 యిళ్లు అలాట్ చేస్తే, ఏది ఎవరికి వస్తుందన్నది తెలీసేది కాదు· యిప్పుడలా కాదు· ఎవరికి వారికి ముందుగా అలాట్ చేయడం ద్వారా బేస్‌మెంట్ లెవల్ నుంచే, వాళ్లే దగ్గరనుండి సిమెంటు అవీ సమపాళ్లలో వుండేలా చూసి కట్టించుకోవడానికి అవకాశం వుంది· యిదివరకటి కాలనీలు చాలా పెద్దవి వున్నాయి· అవి పెంగళరావు నగర్, కూకట్‌పల్లి కాలనీ, భరత్‌నగర్ కాలనీ అక్కడ అలాటీస్ బాధల సంగతి నాకు తెలుసు· యిప్పుడు అలాట్‌మెంటు అన్నది బేస్‌మెంట్ లెవల్‌లోనే చేయడం జరుగుతోంది· కనుక అలాటీలు కూడా పర్యవేక్షించే వీలుంది· క్వాలిటీ బాగుంటుంది· ఏవైనా అభ్యంతరాలుంటే వాళ్లే చూసుకునే అవకాశం వుంది·

శ్రీ కె· సాయిరెడ్డి:– ఎక్సెస్ ఎవరు భరిస్తారు? అలాటీసా? లేక లబ్దిదారులా?

శ్రీ ఎన్· యతిరాజారావు:– లబ్దిదారులే ఎక్సెస్ భరించేప్పుడు· వాళ్లకదా నష్టపడేది· అలాంటప్పుడు వారు ఎక్సెస్ రేట్స్ పే చేయడానికి సిద్ధంగా వున్నారా? లబ్దిదారులు నష్టపడుతూ వుంటే, 8 లక్షలు నష్టపడుతూవుంటే అలాంటి వారి గురించి నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– వారు మంత్రిగా వున్నప్పుడు 35 శాతం ఎక్సెస్ యిచ్చారు· అదే నేను చెప్పాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– వారు పంచాయతీ పడుతున్నారు· యిందులో ఏదో పంచాయితీ వుంది· అధికారంలో వున్నప్పుడు దోచుకునే పరిస్థితి వుంది· దీనిని గూర్చి ప్రశ్నించకూడదు· మీరు స్పెసిఫిక్‌గా అల్టిమేట్‌గా ఏమి చేయదలచుకున్నారో·····

(అంతరాయం)

సభా కార్యక్రమము

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, పాణ్యం నియోజకవర్గంలో ఎన్నికలు 10· జరుగబోతున్నాయన్న విషయం మీ అందరికీ తెలిసినదే· అక్కడ తెలుగుదేశం పార్టీ తరపున శ్రీమతి రేణుకా చౌదరి అభ్యర్థిగా కంటెస్టు చేస్తున్నారు· అయితే ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఎలక్షన్లలో కంటెస్టు చేసే అధికారం, అవకాశం కలిగి వున్నారు· అయితే ఈ రోజు పాణ్యంలో శ్రీమతి రేణుకా చౌదరి కంటెస్టు చేస్తూవుంటే, ఆమెకు త్రెటెనింగ్ లెటర్స్ వస్తున్నాయి· జీరో అవర్‌లో లా అండ్ ఆర్డరు గురించి మాట్లాడుతున్నానండి· త్రెటెనింగు లెటర్స్, 'నిన్ను ఫినిష్ చేస్తానని' కూడా పేరు పెట్టి రాస్తున్నారు·

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– వాళ్లే రాసుకుంటున్నారు·

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు – అలా యిప్పుడు అడవాళ్లే మాట్లాడటం మంచిది కాదు.

(అంతరాయం)

ఛైర్మన్.– పాణ్యం, ఎలక్షన్ల గురించి నేను యిప్పుడు అలవ్ చేయడం లేదు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, పాణ్యం ఎన్నికల గురించి చంద్రబాబు నాయుడు ప్రస్తావించనే ప్రస్తావించలేదు. దాని బ్యాక్‌గ్రౌండ్ చెప్పేలోపే.....

ఛైర్మన్:– పాణ్యం ఎన్నికలకు సంబంధించిన దానిని జీరో అవర్‌లో నేను ఎలౌ చేయడం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఎన్నికలను చూడడానికి ఎలక్షన్ కమీషను వుంది. వాటికి సంబంధించిన ఇర్రిగ్యులారిటీస్‌ని చూడడానికి ఎలక్షన్ కమీషను వుంది. కావాలంటే ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు పిటిషను ఎలక్షన్ కమీషనుకు పెట్టుకోవాలి. ఎన్నికలను సమగ్రంగా, సక్రమంగా నిర్వహించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద వుంటుంది. ఒకవేళ అందులో పొరపాట్లు జరిగితే వాటిపై ఎలక్షన్ కమీషను చర్య తీసుకుంటుంది.

(అంతరాయం)

ఛైర్మన్:– నేను నుంచున్నా మీరు కూర్చోకపోతే ఎలా? విద్యాసాగరరావుగారూ మీరు ఒక నిమిషంలో కంప్లీట్ చేయండి. మీరు జీరో అవర్‌లో ఈ విషయం తీసుకురావడం వల్ల, మెన్షను చేయడంవల్ల, సభాదృష్టికి తీసుకురావడంవల్ల ఏమీ చర్యతీసుకోవడం జరగదు. కనుక దీనిని యిక్కడ మెన్షను చేయడం సబబు కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.– ఎలక్షన్ కమీషనుకు ఏమైనా పొరపాట్లు వుంటే అబ్జక్షన్లు [illegible] పెట్టుకోవాలి. రాష్ట్రంలో ఎన్నికలు పెడితే వాటిని సక్రమంగా నిర్వహించి బాధ్యత శాసనసభ్యులకూ, అందులో నిలబడే అభ్యర్థులకూ వుంటుంది. అభ్యర్థులుగా నిలబడేవాళ్లు మహిళా అభ్యర్థిపై అసభ్యకర పదజాలాన్ని ఉపయోగిస్తున్నారు అన్నదానిని గూర్చి శాసనసభకు తెస్తున్నాము. మీరు రూలింగు యిచ్చి మంత్రిగారికి తెలిపి అలా జరుగకుండా చూడాలని మీద్వారా మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, ఈ సమస్యపై ఏమైనా లెటర్స్ వుంటే నాకు పంపించమనండి. నేను దానిని ఎక్జామిన్ చేస్తాను.

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, జీరో అవర్‌లో ఎన్నికల గురించిన విషయం· ఎన్నికల నిర్వహణ పద్ధతి పదే పదే రాకూడదు· మీ రూలింగుతో నేను నూటికి నూరు పాళ్లూ ఏకీభవిస్తున్నాను, గౌరవిస్తున్నాను· వారు సిన్నకూడా ఈ విషయం మెన్షను చేయడానికి ప్రయత్నం చేశారు· బి·ఎ·సి·లో స్పీకరు సమక్షంలో బ్రీఫింగ్ లెటర్స్ వస్తున్నాయని చెప్పారు· నేను ఒక్కటే మనవిచేస్తున్నాను· స్పెషలే పితౌట్ సరేషన్ వారు ఆ మాట హోమ్ మినిస్టరుగారికి చెప్పారు· నాకు అవి పంపించండి, నేను యిన్వెస్టిగేట్ చేసి చెప్తాను·····

(అంతరాయం)

అంతేకాని అధ్యక్షా, యిది యిక్కడ తీసుకుని దీన్ని చర్చావేదిక చేసి జీరో అవర్‌ను ఎన్నికల ప్రచార వేదికగా ఎవరూ, అటు వారూ, యిటు వారూ ఎవరూ మార్చకూడదని, తమరు దీనిని అనుమతించకూడదని నేను మనవిచేస్తున్నాను·

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

మిస్టర్ స్పీకర్:– మీరు వాటిని మాకు పంపించండి· జీరో అవర్‌లో మీరు పిటిషను చదవకండి· పంపించండి· అది చదివే అవసరం లేదు· దాని గూర్చి ప్రాపర్ యాక్షను తీసుకుంటాను· పిటిషను మీరు పంపుతున్నారు· అది పంపితే అయిపోతుంది·

Sri K. Rosaiah:- Sir, we will take proper action and we will come and inform the House, if necessary, during the Session.

(Interruptios)

Mr. Speaker:- Yes, proper action will be taken, by Government and I will instruct the Home Minister also to take proper action.

Now, the C.P.I., party leader will speak about the Zero Hour mention please.

(Interruptions)

I said will not allow it. దానికంటే ఎక్కువ సమయం తీసుకోకండి ప్రతిసారి 10·20 మీగతా వాళ్ల సమయం పాడుచేయకండి· నేను చెబుతున్నాను వినండి· మీరు పిటిషన్లు ఉ· పంపండి· కూర్చోండి·

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మ్మెసూరారెడ్డిగారు చక్కగా స్పందించి.....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- నా రూలింగును మీరు పాటిస్తే, నేను చెబుతాను. ఇద్దరూ కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, అది కాదు మీ రూలింగును పాటిస్తాము మేము ఎప్పుడూ ధిక్కరించలేదు.

మిస్టర్ స్పీకర్:- లేకపోతే ఇద్దరు కూర్చోండి. మ్మె రూలింగ్ ఈజ్ మీరు ఉన్న పిటిషన్లు నాకు పంపితే దాని మీద చర్య తీసుకొనేందుకు నేను వోం మినిస్టరుగారికి డ్రెరక్షను ఇస్తాను. Their Zero Hour is over. They have mentioned. Please take your seat.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, జీరో అవర్ మెన్షన్....

Mr. Speaker:- You please sit down. You have mentioned and your chance is over.....

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, జీరో అవర్‌లో ఈ విషయాన్ని ప్రస్తావనచేసి దాన్ని వాడుకొన్నారు. జీరో అవర్‌లో పిటిషన్లు ఇచ్చి ఉంటే అది వేరు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి చెబుతున్నాను.

Sri Paladugu Venkata Rao:- Sir, Sir.....

Mr. Speaker:- Please resume your seat. మీరు కూర్చోండి మీరు ఎట్లా సీనియర్ అండీ? మీరు జీరో అవర్‌ను పిటీషను క్రింద తీసుకొని మీరు జీరో అవర్ మాట్లాడుతూ జీరో అవర్ అని ప్యానల్ స్పీకర్ డిక్లేర్ చేసిన తరువాత పిటీషన్ క్రిందకు రాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, జీరో అవర్‌లో కేవలం సబ్జెక్టు మీద మాట్లాడ డానికి మీరు అవకాశం ఇస్తామన్నారు. సబ్జెక్టు మీద ఏమీ లేవనెత్తాము - If they deviate about the subject of the security of the candidate - you please expunge.

మిస్టర్ స్పీకర్:- నేను ఒకటి చెబుతున్నాను. పిటీషన్లు పంపండి. జీరో అవర్‌లో ఇచ్చి మాట్లాడమంటే కాగితాలు చదివారు. జీరో అవర్ యుటిలైజ్ చేశారు.

Sri K. Vidyadhara Rao:- Sir, let me tell. It is not a petition.

మిస్టర్ స్పీకర్:- మీరు కాగితాలు చదవకండి నాకు పంపండి అని చెప్పినాను· If you follow the ruling - it is alright - మీరు ఫాలో కాకుంటే నేను ఏమీ చేయలేను·

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, సభను నడపడానికి ఏమీ చేయాలో చేయండి, మేము తమకు విజ్ఞప్తిచేస్తున్నాను· ఈ సభ అమూల్యమైనటువంటి సమయం వృధా అయిపోతున్నది· సమావేశాలు ముగిసే రోజు కూడా చాలా దగ్గరలో వున్నాయి· మిగిలినటువంటి 4 రోజుల్నైనా ప్రజలకు ప్రయోజనకర చర్చలు చేసుకొందాము· మీరు రూలింగు ఇచ్చారు· ఆ రూలింగ్ అమలుపరచండి సభను నడపడానికి నీయనిబంధనల ప్రకారంగా తమరు సభను నడిపించాలని ఎవర్నైనా సభను అడ్డుకొంటే వారి మీద తగిన చర్య తీసుకోమని సభను నడిపించాలని నేను కోరుతున్నాను·

Sri Paladugu Venkata Rao:- Sir, Sir.

మిస్టర్ స్పీకర్:- నేను రూలింగ్ యిచ్చిన తరువాత కూర్చోవాలి అంతే· రూలింగు ఎగనెస్టుగా పోవడం బాగోదు· మీకు కూడా సభ నడవాలనిలేదా? మీరు వెంటనే కూర్చోండి· When I can adjourn the Session, is it going to help you? Are you doing justice?

(Interruption)

మీరు రూలింగ్ పార్టీలో ఉంటూ మంత్రి పదవి కూడా చేశారు, కూర్చోండి, ఎందుకు కూర్చోవాలని అడుగుతారా నన్ను మిమ్ములను అడిగితే మీ భావన ఏమిటి? Are you doing justice? మీరు ఎందుకు కూర్చోవాలని అడుగుతారా నన్ను? What do you mean by that? వెంకటరావుగారు ఎందుకు కూర్చోవాలని అడుగుతారా నన్ను, నేను వాళ్లను కూర్చోబెట్టి నా రూలింగ్‌కు ఎగనెస్టుగా పోవద్దని చెప్పాను పోతే నేను ఓర్వమని చెప్పాను· మీరు కూర్చోండి ఒక సీనియర్ మంత్రి పదవిచేశారు· అట్లా మాట్లాడితే నేను ఇవ్వను కూర్చోండి· I am not allowing anything. I said now, the C.P.I., please రూలింగు ఇచ్చిన తరువాత మళ్లీ అది రాకూడదు అండీ, రాకూడదు· I am not allowing you. Government is following - I hope all of you will come to my rescue....

శ్రీ వి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీ రూలింగును ఆమోదించాము· In the History of Osmania University....

మిస్టర్ స్పీకర్:- ఆమోదించాలి మరి· నేను రూలింగ్ ఇచ్చాను పాటించాలి· పాటించకుండా మళ్లీ లేస్తామంటే నేను ఒప్పుకోను·

శ్రీ పి. నాగేశ్వరరావు.– అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీ చరిత్రలో ఎప్పుడూ జరగనటువంటి ఘోరదురంతాలు....

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, సభ నడపడానికి తమకు అడ్డువస్తున్నా వాళ్ళను నేను చేసి మీరు తీసుకోవలసిన చర్యలు తీసుకొని సభను నడిపించండి. రోజూ ఒక 4గురు 5గురు ఇష్టప్రకారంగా అడ్డంగా మాట్లాడడానికి ఈ సభ వేదిక కాకూడదు. నలుగురు, అయిదుగురు ఇష్టం వచ్చినట్టు ఇక్కడ పాణ్యం పేరుతో రోజూ గలభా సృష్టించి ఈ సభ నడపకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి సభను నడపండి.

మిస్టర్ స్పీకర్.– విద్యాసాగరరావుగారూ, మీకు నేను ఎన్నోసార్లు చెప్పాను. రూలింగ్ పాటించమని If you are not going to oblige, I cannot help.... It is not good..... మీరు కోఆపరేట్ చేయండి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఏమీ కోఆపరేషన్, సభ నడవాలి తమరు ఎన్నోసార్లు రూలింగు ఇచ్చానని చెప్పారు. సభ నడవాలని తమరిని వినయపూర్వకంగా మేము కోరుతున్నాము. సభ నడుపుకొందాము. సభ నడవడానికి దోహదపడాలి మీ రూలింగును గౌరవించాము అండీ. మీ రూలింగు ప్రకారం నడపమని ఆవేదన. ఎవర్నైనా సభా కార్యక్రమాల నిర్వహణకు అడ్డు తగిలితే ఏమి చర్య తీసుకోవాలో చర్య తీసుకొని సభను నడిపించమని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– లాస్టుకు మాట ఇచ్చి మళ్ళా పేరు తీసుకోనేటట్టు చేయకండి మంచిదికాదు. ఆ పిటీషన్ తీయకండి. నెక్స్టు పోనీయండీ. ఒక్క నిముషము మిమ్మలను కూర్చోమని చెప్పినాను. I want you to hear me for a minute please - and I want them to hear me for a minute.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ప్రజాస్వామ్య పద్ధతిలో మా బాధ్యతలు మేము నిర్వహించాలి. శ్రీ రోశయ్యగారు, లీడర్ ఆఫ్ ది హౌస్ బెదిరించే ప్రయత్నం చేస్తే మేము వెనుకడుగు వేసినట్టు వారు బ్రమ పడుతున్నారు. కాని ఒక్కటి ఈనాడు ఈ సందర్భంలో ఇక్కడ చర్చ జరిగాక సభ వాయిదా పడ్డాక మీ చాంబర్సులో కూడా చర్చ జరిగింది. శాసన సభకు ఉప ఎన్నికలు జరుగుతూ ఉంటే అభ్యర్థికి ప్రమాదకర పరిస్థితి ఉన్నప్పుడు మీ దృష్టికి తీసుకురావడానికి శాసనసభలో అన్ని రాజకీయ పార్టీలకు హక్కులున్నాయి అదే విధంగా ఈనాడు పాణ్యం ఎన్నికల్లో మా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రేణుకాచౌదరికి కొన్ని అభ్యంతరకరమైన లెటర్సు బెదిరిస్తూ వచ్చినాయి. ప్రాణాపాయం కల్గించే విధంగా ఉత్తరాలు వచ్చినాయి. సభ దృష్టికి తీసుకువస్తూ ఉంటే అది. ఏదో తప్పు క్రింద మేము రెయిజు చేశామని.....

Mr. Speaker:- Will you hear me for just a minute.

Sri K. Vidyadhara Rao:- I appeal to the Speaker to allow us and to mention about the problems of the Members, for taking action please....

మిస్టర్ స్పీకర్:- విద్యాధరరావుగారు మీరు కూర్చోండి ఒక్కమాట వినండి· శ్రీ నాగేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ విద్యాసాగరరావు, శ్రీ నర్సిరెడ్డిగారు, శ్రీ కె·కె· రెడ్డిగారు ఇక్కడ ఉన్న లీడర్సు, నేను ఎప్పుడైతే అమాట చెబితే మీరు చెప్పిన తరువాత హోమ్ మినిస్టరు స్పందిస్తున్నమీద పిటిషన్లు పంపమని తరువాత మీరు దాని మీద స్పందిస్తూ విచారించండి అని నేను అన్నాను· మీరు పిటిషన్ పంపి దాని మీద యాక్షన్ తీసుకోమని హోం మినిస్టరుగారికి డైరక్షన్ ఇస్తున్నాను అన్నాను· Again I am saying.....

(Interruption)

మిస్టర్ స్పీకర్:-విద్యాధరరావుగారు, మీరు ఒక మాట వినండి· మీరు చెప్పేది చెప్పిన తరువాత హోంమినిస్టరుగారు స్పందించి మీ పిటిషనుని పంపమన్న తరువాత నేను చెప్పాను – ఏమని? మీ పిటిషను పంపిన తరువాత దానిమీద యాక్షను తీసుకోవాలని హోం మినిస్టరుగారికి డైరక్షను యిస్తున్నాను అని చెప్పాను· Not to read the letters. Let us go to the second issue.

(Interruptions)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నన్ను చెప్పనీయండి.....

Mr. Speaker:- Let me tell. నేను చెప్పినంతవరకు గాకుండా అయితే Action will be ready.

(Interruptions)

విద్యాధరరావుగారు వినండి, నేను యిచ్చిన రూలింగ్‌ను పాటించకపోతే సభ నడవదు· నేను చెప్పిన తరువాత మీరు ఆగవలసిందే· ప్రశాంతంగా నడవనీయండి· నేను చెప్పిన తరువాత I expect that you will stick to it. విద్యాధరరావుగారు పిటిషను వుందని చెప్పిన తరువాత నాకు పంపించండి అని చెప్పాను· విద్యాధరరావుగారికి, అందరికి చెబుతున్నాను· Please send the petitions. I hope you will come to my rescue. Everybody must appreciate.

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్ష, తమరు యిచ్చిన రూలింగు ప్రకారము మరల అడుగుతున్నాను ప్రభుత్వం వైపు నుండి· ఏవో లెటర్సు వచ్చాయన్నారు· దయచేసి ఆ

లెటర్‌ను పంపించమని కోరుతున్నాము. రెండవ మాట, విద్యాధరరావుగారు మేము బెదిరిస్తున్నామని అన్నారు. మాకు బెదిరించే అలవాటు లేదు. సభను నడపవలసిన బాధ్యత అందరి మీద వుంది. సభా నాయకుడిగా తమకు సహకరించి సభా కార్యక్రమాలు సవ్యంగా సాగడానికి మేము కూడ ప్రయత్నం చేయాలి. ఆ ప్రయత్నములో భాగంగానే చెబుతున్నాను. దయచేసి ఆ లెటర్‌ను పంపించమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- పంపిస్తాను ఆ లెటర్‌ను..... నాగేశ్వరరావుగారు చెప్పండి...

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీలో....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా.... అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- నేను రూలింగ్ యిచ్చిన తరువాత. వద్దు....., కోఆపరేట్ చేయాలి. కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మెన్షన్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్:- మెన్షన్ కాదు, లెటర్ పంపించాలన్నాను, అంతే. మీరు నాకు రిగార్డు యిస్తేనే బాగుంటుంది. మీరే చెప్పారు – జరిగే ఎలక్షన్స్ గురించి ఒక క్యాండిడేట్‌కు వచ్చిన బెదిరింపు లెటరును పంపుతామని – పంపించండి అన్నాను. I hope you will understand.

Sri K. Vidyadhara Rao:- Let it go on record.

మిస్టర్ స్పీకర్:- మీరు ఏ లెటరు పంపించినా దాని మీద యాక్షను జరుగుతుంది. చదువనవసరం లేదు. నేను యిచ్చిన రూలింగ్ పాటించవలసిందే....

శ్రీ కె. విద్యాధరరావు:- ఆ లెటరు పంపిస్తున్నాను అని చెప్పాలా?

మిస్టర్ స్పీకర్:- లెటరును చదువకుండా పంపించండి. I will send it. I will take the responsibility. Again I am saying. మీరు ఒకసారి స్పీకరు చెప్పింది వినండి, ఆ మాట వినకుండా, నా రెస్పాక్టకు రాకుండా, మీ రెస్పాక్టకూ రమ్మంటే ఎట్లా? పాణ్యంలో షీ అభ్యర్థి గురించి అన్నారు, పంపించండి.

Sri K. Vidyadhara Rao:- The practice in this House is, when a petition is given....

Mr. Speaker:- It is a Zero Hour. పిటిషను పంపుతున్నాము అనవచ్చు.

శ్రీ కె· విద్యాధరరావు:– మెన్షన్ చేయకుండానా?

మిస్టర్ స్పీకర్:– ఏమీ మెన్షన్ చేస్తారు?

శ్రీ కె· విద్యాధరరావు:– లెటరు మెన్షను చేస్తారు· He will just mention.

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, లెటరు చదవడం గాని రికార్డులోకి వెళ్లడంగాని సాంప్రదాయం కాదు· తమరు అన్నట్లుగా – చైర్ మీద విశ్వాసం వుంటే మీకు పంపించవ మనండి, మేము విచారణ చేయడానికి తయారుగా వున్నాము· అంతేగాని లెటర్సు చదవడానికి ప్రయత్నం చేస్తే బాగుండదు·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నా సెషన్స్ టెస్ట్ చేస్తున్నారు· లెటరు పంపించండి, యాక్షను తీసుకోవడం జరుగుతుంది అని యిదివరకే రెండుసార్లు చెప్పడం జరిగింది·

శ్రీ కె· విద్యాధరరావు:– ఆ లెటర్సు చదవడం జరగదు, ఆ లెటర్సులోని విషయం చెబుతాను·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ట్రెండ్ ఎంత అయిందో చూడండి, మళ్లీ నేను అపీలు చేస్తున్నాను· వారు దానిని బెదిరింపు అంటే కూడ – సభ నడవవలసిన అవసరం వుంది· వర్చలు జరుగువలసిన అవసరం వుంది, నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం వుంది· ఎన్నో విషయాలు ప్రస్తావన చేయవలసి వుంది, దయచేసి సభను నడిపించడానికి కావలసిన చర్య తీసుకోండి·

శ్రీ కె· విద్యాధరరావు:– లెటరు పంపుతున్నామని కూడా రికార్డులో లేకుండా ఎట్లా పంపుతారు?

మిస్టర్ స్పీకర్:– పంపండి అన్నాను·

Sri K. Vidyadhara Rao:- I am forwarding the letters. అని చెప్పింది కూడ రికార్డులోకి వెళ్లకుండా కాగితాలు ఎట్లా యిస్తారు? మీరు మెన్షన్ యివ్వండి· I am forwarding the letters. అని యిస్తారు, అదీ కూడ చెప్పకుండా ఎట్లా యిస్తారు?

Mr. Speaker:- You send it. I am forwarding the letters

(Interruption)

అని. వద్దు అన్నది ఎవరు? కాంప్లికేట్ ఎందుకు చేస్తారు? You can tell and forward the letters. డిప్యూటి లీడరు మాట్లాడవచ్చు గాని లెటరు యివ్వకూడదా, You are not coming to my rescue.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఎన్నికలలో పోటీ చేస్తున్నటువంటి ఒకానొక అభ్యర్థికి ఏమి ట్రెటినింగ్ వచ్చిందో ఏమో తెలియదు గాని సజ్జాద్‌గారు, ఆయనకు తగిలిన దెబ్బలు అందరికి చూపించి, నిన్నటి నుండి ఆ విషయం ప్రస్తావించడానికి ప్రయత్నం చేస్తూ వుంటే ఆయనకు అవకాశం లేకుండా అడ్డుకుంటున్నారు. తమరు సభను నడిపించాలని కోరుతున్నాను. సభ నడిపించడానికి కావసలిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను గాని మరొక ప్రతిపక్షమువారు గాని ప్రభుత్వపక్షము వారు గాని తమరు యిచ్చిన రూలింగ్‌కు కట్టుబడి వుండవలసిందే. నేను తమ ఎదుట కూర్చున్నప్పుడు జరిగింది ఏమంటే, లెటరు చదువకూడదు అని – నేను బల పరుస్తున్నాను. ఫలానా అభ్యర్థి, నాకు రక్షణ కల్పించండి, నాకు యిలాంటి బెదిరింపు లెటరు వచ్చింది అని చెప్పి ఇవ్వాల లేదా?

Mr. Speaker:– You are doing again a wrong thing.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఆ మాట కూడ చెప్పి యివ్వడానికి వీలులేదా?

మిస్టర్ స్పీకర్:– ఏ మాట?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– లా అండ్ ఆర్డరు....

మిస్టర్ స్పీకర్:– లా అండ్ ఆర్డరు విషయం సెపరేట్‌గా వుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అందులోకి నేను పోవడం లేదు. మీ రూలింగును గౌరవిస్తున్నాము. ప్రభుత్వపక్షానికి ఎంత ఆందోళన వుందో మాకు కూడ అంతే ఆందోళన వుంది.

మిస్టర్ స్పీకర్:– ఇంకా 20 నిమిషాలు వుంది. All matters under Rule 304 are to be completed within 11.20.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– మా అభ్యర్థికి బెదిరింపు లేఖలు వచ్చాయి, తమవద్దకు పంపిస్తున్నాను అని ఆ మాట వరకు చెప్పనీయండి.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– అది చెప్పవద్దని నేను ఎప్పుడు చెప్పాను· యత్నాజారావుగారు, మీకు మళ్ళీ చెబుతున్నాను, మీ అభ్యర్థికి వచ్చిన లెటర్సును నా ఎదుట పంపించండి లెటర్సు చదవనవసరం లేదు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– చదువకూడదు·

మిస్టర్ స్పీకర్:– లెటరు చదువకూడదు····

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– నేను లెటరు చదవడం లేదు· రేణుకా చౌదరిగారికి థ్రెటెనింగ్ లెటర్సు వచ్చాయి, కొన్ని సేర్సు మెన్షన్ చేసి వచ్చాయి····· ***

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నాకు పంపించండి అది· I will take action.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ***

(ఇంటరప్షన్స్)

ఆమెకు పూర్తి రక్షణ కల్పించవలసిందిగా కోరుతూ మీకు పంపిస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– ఏదీ రికార్డులోకి పోదు, మీరు పంపిన లెటరు తప్ప – పిటిషన్ పంపుతున్నాము అనేది తప్ప ఏది రికార్డులోకి పోదు·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఆ వుత్తరాలు తొందరగా పంపించమని అడుగుతున్నాను· అధ్యక్షా, ఏ లెటరు అయినా ఇన్వెస్టిగేట్ చేయడానికి సహకరించాలంటే 10·40
ఒరిజినల్ ఉండాలి· ఒరిజినల్ లేకుండా ఇవి రోనియో కాపీస్ పంపించారు· వారికి కూడా ఉ·
తెలుసు· అవి పనికిరావు· దయచేసి మీ దగ్గర ఉన్నటువంటి ఒరిజినల్సు ఇవ్వండి· కావాలని అంటే వీటిపైన స్పీకరుగారి సంతకం పెట్టించుకోండి, మా సంతకం పెట్టించుకోండి· ఇవి మీ దగ్గర ఉంచుకొని ఒరిజినల్స్ ఇవ్వండి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఒరిజినల్సు పంపిస్తాము·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టలీనం బూటీల్ సెలబ్రేషన్సు జరుగుతున్నాయి· వాటిలో స్టూడెంట్సు రిప్రజెంటేషను ఉండాలని చెప్పడానికి బాయిస్ స్టూడెంట్సు, గరల్సు స్టూడెంట్సు ఉస్మానియా వి·సి·ని కలియడానికి 27·2·1993వ తేదీ ఉదయం 9 గంటలకు వెళ్ళారు· ఆ వి·సి·గారు ఆ విద్యార్థుల

***Expunged as ordered by the Chair.

ప్రతినిధివర్గాన్ని చూడడానికి ఇష్టపడకుండా ఒక గంట వెయిట్ చేసి ఈలోపుగా పోలీసుకు ఇన్‌ఫారంచేసి ఆ స్టూడెంట్సును అరెస్టు చేయించారు, కాచిగూడ పోలీసు స్టేషనులో కేసు పట్టించారు, చెంచల్‌గూడా సెంట్రల్ జైలుకు పంపించారు. చెంచల్‌గూడా సెంట్రల్ జైలులో ఏడుగురు గరల్ స్టూడెంట్స్ 4 రోజులపాటు నిరాహారదీక్ష చేశారు. అయినా ఈ ప్రభుత్వానికి వారిని రిలీజు చేయాలనే ఐడియా లేదు. బెయిల్‌పెట్టి రిలీజు చేసేవరకు అవకాశం కలగుచేయకుండా హెరాస్ చేశారు. ప్లాటినం జూబిలీ సెలబ్రేషన్సులో స్టూడెంట్సు రిప్రజంటేషను ఉండాలని అడగడానికి పోయిన కారణంగా సెంట్రల్ జైసలులో పెట్టడమనేది ఎప్పుడూ జరగలేదు. నేను కూడా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థినే. 1961లో నేను లా కాలేజీలో చదివాను. ఇటువంటి ఘటన ఎప్పుడూ జరిగినట్లు వినలేదు. అందులో స్టూడెంట్సు రిప్రజంటేషను ఉండాలని రిప్రజంటు చేయడానికి వెళితే రిప్రజంటేషను వినకపోగా పోలీసు కేసు పెట్టి సెంట్రల్ జైలుకు పంపించనటువంటి ఘటన లేదు. వారు సెంట్రల్ జైలులో నిరాహారదీక్ష చేసారు. అయినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదు. ఆ వి.సి.గారి నాయకత్వంలో ఓడుదుడుకులు జరుగుతున్నాయి. కష్టనష్టాలు వస్తున్నాయి. స్టూడెంట్సుకు క్యాంపస్‌లో ఉండవలసిన రిలేషన్సు మంచిగా లేవండి. తక్షణమే ఈ ప్లాటినం జూబిలీ సెలబ్రేషన్సులో స్టూడెంట్సు కూడా పార్టిసిపేట్ చేయడానికి తగిన చర్యలు తీసుకోక పోతే అక్కడ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వచ్చేట్లు ఉంది. ఈ స్టూడెంట్సు మీద – ముఖ్యంగా గరల్ స్టూడెంట్సు మీద ఈ అఘాయిత్యానికి పాల్పడిన వి.సి.గారి మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ పిటిషను తమకు పంపిస్తున్నాను.

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, నేను నోటు చేసుకున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, మహిళా విద్యార్థులకు అరెస్టు చేసి జైలులో పడవేసారని అంటే కన్సేసం ఆ పోలీసు ఆఫీసర్సు మీద యాక్షను తీసుకుంటామని చెప్పకుండా నోటు చేసుకున్నామని చెప్పడం సమంజసమా?

(శ్రీ బి. పురుషోత్తంరావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

డాక్టర్ పి.వి. రంగారావు:– నేను చాలా స్పష్టంగా చెప్పాను. నోటు చేసుకున్నాను, తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, వారు ఎడ్యుకేషను మినిస్టరుగారు. హోం మినిష్టరుగారు కూడా యాక్షను తీసుకోవాలి కదా.

ఛైర్మన్:– వారు హోం మినిస్టరుగారికి ఇన్‌ఫాం చేస్తారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– పోలీసుకు సంబంధించిన చర్య హోం మినిస్టరుగారు తీసుకోవాలి. ఎడ్యుకేషనుకు సంబంధించి మీరు చర్యతీసుకోవాలి.

డాక్టర్ పి.వి. రంగారావు.– నేను కూడా ఉస్మానియా యూనివర్సిటీలో పిల్లలు చదువుతున్నారు. తగిన చర్యతీసుకోమని హోం మినిస్టరుగారికి చెబుతాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, జీరో అవర్‌లో రెండు సమస్యలు లేవనెత్తడానికి వీలులేదు. ఒక్క సమస్యను మాత్రమే లేవనెత్తాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇష్యూ ఒక్కటే. గవర్నమెంట్స్‌ను కొట్టి డెక్కలులో పెట్టారు. ఇది అన్యాయం. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం సృష్టించబడుతున్నది. ఎవరి ద్వారా చర్యతీసుకున్నా నేను సంతోషిస్తాను. ఉస్మానియా యూనివర్సిటీలో ఎప్పుడూ ఇటువంటిది జరగలేదు.

శ్రీ కుంజా బొజ్జి (భద్రాచలం):– అధ్యక్షా, ఖమ్మం జిల్లా భద్రాచలం మండలం చెన్నంపేట గ్రామ కాపురస్తుడు కుంజా రాంబాబు అనే అతను గిరిజన యువకుడు. అతనిని 6.3.1993న భద్రాచలం రూరల్ పోలీసు స్టేషను ఎస్.ఐ. శ్రీ సురేందర్ అరెస్టుచేసి నానా చిత్రహింసలు పెట్టాడు. అది చాలక చేతులు కట్టివేసి రోడ్డుమీద పడవేసి లాగి పడిసించి ఒక కాలు విరగగొట్టాడు. ఆ తరువాత 2 రోజులు పోలీసు స్టేషనులో ఉంచి ఆ కాలు మొత్తం కుళ్ళిపోయిన తరువాత భద్రాచలం గవర్నమెంటు హాస్పిటలులో జాయిన్ చేశాడు 15వ తేదీన ఆ కాలు తీసివేసారు. కాలు తీసివేసిన తరువాత వరంగల్ ఎమ్.జి. హాస్పిటలుకు పంపించారు. అక్కడ వారు పట్టించుకోకపోతే మళ్ళీ భద్రాచలం హాస్పిటలుకు తీసుకొని వచ్చి రాత్రి నాకు ఫోను చేశారు. భద్రాచలంలో కూడా పట్టించుకోవడం లేదు. ఉస్మానియా హాస్పిటలుకు పంపిస్తామని చెప్పారు. రాత్రి నాకు ఫోను వచ్చింది. ఇప్పుడు ఉస్మానియా హాస్పిటలుకు వచ్చే ఉంటారు. ఆ రూరల్ పోలీసు స్టేషను ఎస్.ఐ.ని, రాజు వెంకటేశ్వర్లును వెంటనే సస్పెండు చేయాలనీ కోరుతున్నాను. ఈ కుంజా రాంబాబు అనే గిరిజన యువకునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆ కుటుంబానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని మనవిచేస్తున్నాను. అతని భార్యకు హాస్పటలులో కుక్ పోస్టు ఇప్పించాలని కూడా కోరుతున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, నోటు చేసుకున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మొన్న మంత్రిగారికి చెప్పడం జరిగింది. కాలు తీసివేసినట్లు తెలుస్తున్నదని చెప్పారు. కాలు తీసివేసారు. గాంధీ హాస్పిటలుకు పంపిస్తే వారు వెనుకకు పంపించారు. అక్కడినుంచి ఇక్కడకు తీసుకొని వచ్చారు. మీకు ముందుగా నోటీస్ ఉంది. ఆయన నష్టపరిహారం అడిగారు. కొంచెము చెప్పండి. చెప్పమని బలవంతం చేసే హక్కు అయితే మాకు లేదు, మీరు చెబితే మంచిది. మీరు గిరిజనులు, గిరిజనులు అంటున్నారు కనుక గిరిజనుల గురించి చెప్పండి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, నోటీసు ఇస్తే కావలసినంత సమాధానం చెబుతాను. జీరో అవర్‌లో – బి.ఎ.సి. నిర్ణయానికి నేను బద్ధుడిని. కాబట్టి నేను ఏమీ చెప్పలేను, నోటు మాత్రమే చేసుకుంటాను.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):– అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ఒక మండలాధికారి చేస్తున్నటువంటి దౌర్జన్యకరమైనటువంటి చర్యలు ఇవి. నెల్లూరు జిల్లా గూడూరు తాలూకాలో మొజిలి మండల రెవిన్యూ ఆఫీసరు ఉన్నారు. ఆయన పేరు రియాజుద్దీన్ ఫిల్జీ, వారు మాజీ ముఖ్యమంత్రిగారి అండ చూసుకుని, వారి కుటుంబ సభ్యుల అండ చూసుకొని అనేకమైన అన్యాయాలు, అత్యాచారాలు చేస్తున్నారు. వారి గురించి అనేకసార్లు సబ్‌కలెక్టరుగారికి, కలెక్టరుగారికి విన్నవించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. హరిజనులను, దళితులను వారి ఇష్టం వచ్చినట్లు తిట్టడం, నాగి ఇష్టం వచ్చినట్టు నానా బూతులు మాట్లాడటం, అనేక విధాలుగా సామాన్యులకు గురిచేస్తున్నారు. ఆయన మీద ఇంతవరకు ఎటువంటి చర్యలుతీసుకోకపోవడం జరుగుతున్నది. ఇది చాలా బాధాకరమైన విషయం. రేషను షాపు డీలర్సును కాని సి.ఏ.ఓ.లను కాని అనేక విధాలుగా బెదిరించడం జరుగుతున్నది. మీ రేషను షాపు క్యాన్సిలు చేస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసి అక్రమ సంపాదనకు ఆయన పాల్పడడం జరుగుతున్నది. అదే మండలం అధికారి గూడూరులో పెద్ద భవనం కట్టడం విడ్డూరంగా కనిపిస్తున్నది. అందుకని ఆయనపైన వెంటనే చర్యతీసుకొనడం కోసం ఎ.సి.బి.తోనో లేకపోతే ఒక అధికారిద్వారానో ఎంక్వయిరీ చేయించవలసిన అవసరం ఉంది. ఆయనను వెంటనే సస్పెండు చేయవలసిన అవసరం ఉంది. ఈ విషయాన్ని గమనించి ఎదిరించినందుకు అవరోధాలపై గాను ఎక్స్‌పర్ట్ చేసి శ్రీ బి. మునిస్వామికి సంబంధించినటువంటి మనుషులందరి పేర్లు ఓటర్ల లిస్టులోనుంచి తొలగించి వేయడం, ఆయన మండలానికి పోటీచేయకుండా ఉండేటట్లుగా ఆగుగు కుటుంబ సభ్యుల పేర్లను పూర్తిగా తొలగించి వేయడం, ఈ విధంగా వారిని దౌర్జన్యంగా అణగ50దొక్కడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఆల్‌రెడీ అందరికి కంప్లయింట్ ఇచ్చారు.

(ఇంటరప్షన్)

శ్రీ కె. ప్రభాకరరావు:– నేను నోట్ చేసుకున్నారు. సైసిఫిక్‌గా కంప్లయింటు యిస్తే బాగుంటుంది, ఇమీడియెట్‌గా ఏక్షను తీసుకోవాలి అంటే – ఎప్పుడో ఓటర్లు లిస్టు నెల రోజుల క్రింద తయారై ఉంటుంది, రిటన్‌గా కంప్లయింట్ యివ్వమనండి.

శ్రీ ఏ. నరేంద్ర:– ఆ కుటుంబ సభ్యులందరిని ఓటర్ల లిస్టు నుంచి తీసివేసారు అంటే కంప్లయింట్ యిమ్మంటారేమిటి.....

శ్రీ కె. ప్రభాకరరావు:– దీనిమీద ఇమీడియేట్‌గా తీసుకోవలసినటువంటి అర్జంట్ ఇంపార్టెన్సు ఉన్నటువంటి మ్యాటరు ఏమీ కాదు. యిది నిన్ననో మొన్ననో జరిగినటువంటి ఇస్యూ కాదు....

శ్రీ ఏ. నరేంద్ర:– 240 మంది ఓటర్లను – ఆయన ఒకే కుటుంబానికి సంబంధించినటువంటి సభ్యులను ఓటర్ లిస్టు నుంచి తీసివేయడం జరిగింది. ఒకే కుటుంబానికి సంబంధించిన వారిని కావాలని, తీసివేయాలని చెప్పి తీసివేసారు. 19.2.1993

తేదీ నాడు కలెక్టరుకు, సబ్ కలెక్టరుకు పెట్టినటువంటి పిటీషన్లు ఉన్నవి· వెంటనే వారి జనులను తిట్టినారని చెప్పి పిర్యాదు చేశారు· కాని దీనిమీద యింతవరకు కలెక్టరుగాని, సబ్ కలెక్టరుగాని ఎటువంటి చర్యలు తీసుకోలేదు· మీద్వారా మంత్రిగారికి పిటీషను పంపుతున్నాను· దీనిమీద వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా తాము గౌ॥ యిన్చార్జిలసిందిగా కోరుతూ ఈ పిటీషను పంపుతున్నాను·

(పిటీషను అధ్యక్షుల వారికి అందచేశారు)

శ్రీ కె॥ ప్రభాకరరావు:– నోట్ చేసుకున్నాను॥ కంప్లయింట్ యిస్తుండి· గిటన్‌గా పిటీషను మీరు యిచ్చినారు· చాలు·

శ్రీ ఏ॥ నరేంద్ర:– 1991 సంవత్సరములోను, 1992 సంవత్సరములోను, 1993 సంవత్సరములోనూ, కంప్లయింట్ యిచ్చినారు· ఎంతసేపు సబ్ కలెక్టరుగాని కలెక్టరుగాని ఏమి చర్యలుతీసుకున్నారు? యిప్పటికైనా పిటీషను ఎంక్వైరీ చేయించండి· మండల అధికారి మీద ఎ·సి·బి· చేత ఎంక్వైరీ చేయించండి·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, రాష్ట్రములో 345 సెకండరీ పాఠశాలలలోనూ, 18 మండల వృత్తి విద్యా పాఠశాలలలోనూ సుమారు 1500 మంది చేతి వృత్తుల టీచర్లు పార్ట్ టైమ్ స్కేల్ మీద పని చేస్తున్నారు· వారికి దినసరి వేతనాలు సరిగా పే చేయడం లేదు· దీని విషయంలో రిలే నిరాహారదీక్షలు చేద్దామని పరిషను గురించి అప్లయి చేస్తే కమీషనరు పరిషను యివ్వలేదు· ఒక ప్రక్కన ఈ ప్రభుత్వం నూతన విద్యా విధానము ప్రవేశపెడుతున్నామని చెబుతూ, చేతి వృత్తి విద్యకు బాగా ప్రాముఖ్యత యిస్తామని చెబుతూ వారి దినసరి వేతనాలు యివ్వడం లేదు· దీని విషయంలో అన్ని విషయాలు పొందుపరిచి నటువంటి పిటీషను అన్ని వివరాలతో మీకు పంపుతున్నాను· వారి ప్రతినిధులను, పోరు లీడర్లను పిలిపించి ఒక సమావేశము ఏర్పాటుచేయండి· స్వయం ఉపాధి పథకాలను ప్రోత్సహించమంటూ ఒక ప్రక్కన చేతి వృత్తుల టీచర్లకు కష్టపడి పనిచేస్తూ ఉంటే వారికి మీరు డ్యూటీ వేజెస్ కూడా సరిగా అందించడం లేదు· 1500 మంది టీచర్లకు సంబంధించినటువంటి సమస్యలు ఈ శాసనసభలో ఉత్పన్నము చేయవలసిన అవసరం వచ్చింది· పిటీషను పంపిస్తున్నాను· ప్రభుత్వాన్ని దీని మీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

(అధ్యక్షులకు పిటీషను అందచేశారు)

ఛైర్మను:– మంత్రిగారు చెప్పండి·

డాక్టరు పి·వి· రంగారావు:– ఏమీ చెప్పమంటారండి·

ఛైర్మన్:– నోట్ చేసుకున్నాను····· అని చెప్పండి·

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):– నోట్ చేసుకున్నామని చెబుతారు. యాక్షను లేదు. గత సంవత్సరాలుగా ఈ శాసనసభలో ఏన్నో పర్యాయములు స్కూలు టీచర్సు స్కేల్సు సంబంధించిన విషయాలు ప్రస్తావించితే వాటికి సమాధానం లేకపోతే ఎట్లాగు?

డాక్టర్ పి.వి. రంగారావు:– ఒకేషనల్ కోర్సు టీచర్సుగా పనిచేస్తున్నటువంటి వారి విషయంలో సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాసినాము కొన్ని సమస్యలు గురించి. మిగతా సమస్యలు మీద – మీ పిటీషను ద్వారా చర్యలు తీసుకుంటాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:– సమస్యలు అని కాదు – వారికి జీతం కాదు, మీరు యిచ్చేది రోజు కూలీ. వారికి రోజుకు 20 రూపాయలు రోజు కూలి యిస్తున్నారు. 20 రూపాయలు యిచ్చి టెక్నికల్స్ ఎడ్యుకేటెడ్ టీచర్సుతో పనిచేయించుకుంటున్నారు. 10 సంవత్సరములనుంచి వారితో ఈ విధముగా పనిచేయించుకుంటున్నారు. ఎంతకాలం వారిచేత రోజు కూలీ యిచ్చి పనిచేయించుకుంటారు? దీనిమీద స్పందించవలసిన అవసరం ఉంది. విద్యాశాఖామాత్యులు జీరో అవర్‌లో స్పందించుతూ ఉంటారు. సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాసినామని నాకు చెబితే ఎట్లాగు? దీనిమీద తొందరగా చర్యలు తీసుకోవాలి. 10 సంవత్సరాల నుంచి 1500 మంది టీచర్సు 345 సెకండరీ పాఠశాలలో రోజు కూలీ క్రింద 20 రూపాయలు చొప్పున పనిచేస్తున్నారు. శెలవు రోజులలో ఆ 20 రూపాయలు కూడా యివ్వడం లేదు. దీని మీద సరియైన చర్యలు తీసుకుంటామని మంత్రిగారు హామీ యివ్వాలని కోరుతున్నాను.

డాక్టర్ పి.వి. రంగారావు:– జీరో అవర్‌లో హామీ యివ్వడం సాధ్యం కాదు. సమస్యలు తెలుసు. ఈ సమస్యల పరిష్కారం గురించి – కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి మేట్ అవుతున్నాము, వారి మంజూరు గురించి, వారి అంగీకారం కోసము కేంద్ర ప్రభుత్వానికి పంపాము. సానుభూతితో చేస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఈ రోజున ఆంధ్రప్రదేశ్‌లో రైతులు పండించిన పంటలు మార్కెట్‌లకు తీసుకుని పోతే గిట్టుబాటు ధరలు దొరకడం లేదు, ఒక వైపున. మరొకవైపున మార్కెట్ కమిటీలలో – కమిటీలు లేకపోవడం వలన వ్యాపారస్థులు ఒకవైపున తూకాలు తేడాతోను, మరొకవైపున కమీషను ఏజెంట్స్ కమీషను పేరుతోను రైతులను దోచుకుంటున్నారు. రైతులు ఆ విధముగా అన్యాయము అవుతున్నారు. దీనికంతటికి కారణము మార్కెట్ కమిటీలు లేకపోవడమే. మార్కెట్ కమిటీలు వేస్తామని సంవత్సరాల తరబడి నుంచి చెబుతున్నారు కాని యిప్పటికీ వేయలేదు. కమిటీలు లేకపోవడం వలన రైతులకు నష్టము జరుగుతున్నది. ప్రభుత్వము మార్కెట్ కమిటీలు వేయడంలో జాప్యము చేస్తున్నది. ఈ మార్కెట్ కమిటీలు లేకపోవడంవలన రైతులకు అన్యాయం జరుగుతున్నది. వ్యాపారస్థులు చేస్తున్న అన్యాయాలు అరికట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా లేదా దయచేసి మంత్రిగారు చెబుతారా?

శ్రీ కె. ప్రభాకరరావు:– నోట్ చేసుకున్నాను....

శ్రీ సి· నర్సిరెడ్డి:– రైతులు అన్యాయం అయిపోతున్నారు· నోట్ చేసుకున్నాను అంటే ఎట్లాగు? సమాధానం చెప్పండి·

శ్రీ కె· ప్రభాకరరావు:– నోట్ చేసుకున్నాను· తత్సంబంధిత మంత్రిగారికి పంపుతాను· – నేను డాక్టరు పి·వి· రంగారావుగారినా ఏమిటి? అర్థంయ్యేటట్టుగా చెప్పేయడానికి····

Sri Mohammed Virasat Rasool Khan (Charminar):– Mr. Speaker, Sir, it is a very, very important matter and I hope you will give suitable instructions to the Government. I am thankful to the Home Minister for his presence in the House during the Zero Hour.

Sir, there is a lot of fear and confusion in the minds of the people in the Twin Cities. There is a lot of rumour in the Twin Cities that bombs have been kept in several Civil Courts, hotels, Registration Office, marriage halls and in the Government Offices near Tank Bund. Sir, a number of telephone calls are being received by the Police and other Departments and I would like to know what steps the Government is taking in this regard.

Sir, according to my information there is a Central Government Office here headed by the Controller of Explosives and he has kept experts for detection of bombs. In this context, I would like to know whether the Andhra Pradesh Government has created any new department here for detection of bombs by experts or we have to depend upon the Central Government?

Sir, as you are aware, bombs have exploded in Bombay and Calcutta and according to the American sources the next target is Delhi. What is going to happen in the Twin Cities? There is a possibility of bomb explosion in the Twin Cities and that is the reason for retaining the Commissioner of Police here. I request the Government to create a new Department with a Senior Officer for detecting such cases and for taking immediate action in this regard.

Earlier in my Zero-Hour mention I have raised the matter about bomb explosions in Patel Market and opposite High Court. But till now, no action has been taken in this regard.

Dr. M.V. Mysoora Reddy:– After the incidents of Bomb explosions in Bombay and Calcutta suitable instructions were given to the Police Department in this regard.

శ్రీమతి జి· అరుణ (చంద్రగిరి):– నేను చెప్పబోయే విషయం చాలా ఇంపార్టెంట్, దీనికి హోమ్ మినిస్టర్‌గారు, పాల్గ్ మినిస్టర్‌గారు, ఎండోమెంట్స్ మినిస్టర్‌గారు ఉ· 11·0 ముగ్గురూ ఉండాలి· తిరుపతిలో రూ· 35 కోట్ల వీలువైనటువంటి సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్ మాకు శాంక్షన్ అయింది· రాయలసీమ మొత్తములో కూడా చాలా సంతోషపడ్డాము· తిరుమల – తిరుపతి దేవస్థానం నుంచి రూ· 35 కోట్లు ఇచ్చారు· ఇందులో

శ్రీ ఎం·పి· మైసూరారెడ్డి:– హైకోర్టు ఆర్డరు కూడా ఉంది· వారు స్టే ఇచ్చారు· గ్రూప్ క్లాష్ అయింది· నేను చెప్పేది, యిది లా అండ్ ఆర్డర్ సమస్య· సివిల్ డిస్‌ప్యూట్‌లో పోలీసులు లంచాలు తీసుకుని యిన్‌వాల్వ్ అవుతున్నారని, లంచాలకు లొబడి తీస్తున్నారని సభ్యులు ఆరోపణలు చేశారు· అందువల్లనే నేను యింత కష్టపడి చెప్పాల్సిన అవసరం వచ్చింది· సివిల్ డిస్‌ప్యూట్‌లో ఇన్‌వాల్వ్ అయితే స్టాండింగ్ ఆర్డర్సు యింతకుముందే సి·పి·కి యివ్వడం జరిగింది· సివిల్ డిస్‌ప్యూట్‌లో యిన్‌వాల్వ్ అయితే తప్పకుండా వారిపై చర్యలు తీసుకోమని ఆదేశాలు యివ్వడం జరిగింది· ఎవర్నైనా ఒకవేళ తీరి గలాటా జరిగితే కంప్లయింటు వస్తే వెంటనే తప్పకుండా వారిపై చర్యలు తీసుకుంటున్నాం సివిల్ డిస్‌ప్యూట్స్‌లో అనవసరంగా పోలీసులు జోక్యం చేసుకుంటే If the Government feel there is any wrong on the part of the officers we will definitely take action. ఈ కేసులో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం యిన్‌వాల్వ్ అయింది· సమాచారం అందగానే పోలీసులు వెళ్ళారు· రెండు గ్రూపులు గలాటాకు దిగితే వాటిని నివారించవలసిన అవసరం వుంది కాబట్టి శాంతిభద్రతలు దృష్ట్యా పోలీసులు జోక్యం

చేసుకోవాల్సిన అవసరం ఉంది. గలాటా నివారించడానికి లాఠీ ఛార్జి చేయడం జరిగిందని నా రిపోర్టులో చెప్పడం జరిగింది. లాఠీ ఛార్జి చేసినా ప్రయోజనం లేకపోవడంతో గాలిలోకి 5 రౌండ్లు ఫైర్ చేశారు. ఈ గలాటానుంచి ఎం ఎల్.ఏ.ను బయటకు లాగే ప్రయత్నం చేశారు. అటువంటి ఫొటో పత్రికలో వచ్చింది మీరు చూసించారు

శ్రీ కె. విద్యాధరరావు:- బాదుకుంటూ లాక్కెళ్ళారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ఫొటోను మీరు కరెక్టుగా స్టడీ చేయండి అధ్యక్షా. పోలీసులు నేరం చేశారా లేదా అనేది పి.సి.ఆర్.లో వస్తుంది. ఆ ఫొటో తీసి చూపించితే కాంటెక్స్ట్ ఇన్ ప్రిటెక్స్ట్ మారిపోయే ప్రమాదం ఉంది. మీరు క్లోజ్‌డ్‌గా ఎనలైజ్ చేయండి. మీరు ఆలోచన చేయండి. పోలీసులు సజ్జద్ అలీమీద లాఠీ ఛార్జి చేశారా? లేదా? ఇంకొకరకంగా వుందా. మీరు ఏ నిపుణుని చేతన్నైనా విశ్లేషణ చేయించండి. ఈ ఫొటోను రెండు విధాలుగానూ చూడాలి. తొందర లేదు. న్యాయాన్యాయాలు వివారించండి.

Sri K. Vidyadhara Rao:- You should come to our rescue, Sir. ఫొటో చూడమన్నారు. పరిశీలన చేయమన్నారు. సజ్జాద్‌గారి చేతిలో లాఠీలున్నాయా? ఇద్దరు పోలీసు ఆఫీసర్ల చేతుల్లో లాఠీలున్నాయి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ప్రభుత్వం మీద, మంత్రుల మీద బురద చల్లాలని కాని, న్యాయాన్యాయాలు వివారించాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- సేవ్ చేయాలని, కాపాడాలని సిన్న జుడీషియల్ ఎంక్వయిరీ ఆర్డరు వేశారు. వంటిమీద దెబ్బలు కాకుండా యిద్దరు ఆఫీసర్ల చేతులలో లాఠీలతో ఎటాక్ చేస్తే.. They are attacking him with lathis. He is trying to avoid. He does not have a stick in his hand. ఆయన ఎటాక్ చేయడం గాని, గూండాయిజం, దౌర్జన్యం చేయడానికి వెడితే ఆయన చేతిలో ఆయుధం వుండాలి కదా? కనీసం లాఠీ కూడా లేదు. వీడియోలో అర్థం అవుతుందన్నారు. కాంటెక్స్ట్, ప్రిటెక్స్ట్ అర్థం కావడం లేదంటున్నారు.

ఛైర్మన్:- ఆయన చెప్పేది పోలీసు రెస్క్యూ చేయడానికి వచ్చిందని.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు చూడండి ఫొటో. రెస్క్యూ చేయడానికి వచ్చినట్లు తమరు రూలింగివ్వండి. లాఠీ మూవ్‌మెంటు చూడండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- కావాలంటే క్లారిఫికేషన్ అడగమనండి. మీరు ఫొటోను పరిశీలించండి. దాని గురించి ఆలోచించండి. శాసనసభ జరుగుతున్న సమయంలో పోలీసులు యిట్లా చేశారని ఒక సభ్యుడు అన్నారు. శాసనసభ జరుగుతున్నప్పుడు ఎక్కడైనా ఏ అన్యాయం, అక్రమం జరిగినా అది సభలో ప్రతిబింబిస్తుంది. ఆ అవకాశం వుంది.

రూలు-304 క్రింద ప్రత్యుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము: శ్రీ సయ్యద్ సజ్జత్, ఎం.ఎల్.ఎ.ను కొట్టబను గూర్చి.

ఒక కంప్లయింటు యిస్తే నిజారించేదానికినేను ఉన్నతాధికారులు వున్నాం. గౌరవనీయ శాసనసభ్యుడు మాకెవరికైనా కంప్లయింటు యిచ్చివుండవలసింది. దగ్గరలో వున్న పోలీసు స్టేషనుకు వెళ్లి చెబితే గలాటా సరిచేయడానికి అనకాశం వుండేది. ఆయనే స్వయంగా వెళ్ళవలసిన అవసరం లేదు. వెడితే నేను ఏమీ అనడం లేదు. వాళ్లిచ్చిన కంప్లయింట్ ఎఫ్.ఐ.ఆర్. ప్రకారం ఆయన ఒక గ్రూపును లీడ్ చేశారని కంప్లయింట్ వచ్చింది. అది ఇన్వెస్టిగేషనులో వుంది. అది కరెక్టు అనే పక్కా అని నేను చెప్పడం లేదు. ఇచ్చిన కంప్లయింటు యింకా యిన్వెస్టిగేషన్‌లో వుంది. ఆ కంప్లయింటు ప్రకారం ఆయన ఒక గ్రూపును లీడ్ చేశారు. నేను వున్నవే లేనివే అట్రిబ్యూట్ చేయడం లేదు. హోంమినిస్టరు ఏం చేశాడు? తప్పుడు రిపోర్టు యిచ్చాననని అంటున్నారు. ఉన్న వాస్తవం మీ ముందు వుంచుతున్నాను.

శ్రీ కె వెంకటేశ్వరరావు:- ఈ రిపోర్టులో మీరు ఎం.ఎల్ ఏ. ను కొట్టలేదంటున్నారు

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- పోలీసులు ఏ తప్పు చేసినా సమర్థించకూడదని బోడేహ్యా వెంకటేశ్వరరావుగారన్నారు. నాకు అవసరం లేదు. పోలీసులు తప్పుచేస్తే సమర్థించాల్సిన అవసరం నాకు లేదు. నిజానిజాలు బేరీజు వేయాల్సిన అవసరం వుంది. ఒక ప్రత్యేక శాసనసభ్యుడు నాకు చెబ్బలు తగిలాయని అంటున్నారు మరొకపక్క రెండు నిమిషాలు సుధ్య గలాటా జరిగితే విడదీయాల్సిన అవసరం, శాంతిభద్రతల దృష్ట్యా వాళ్లకు తెలిసినదాని ప్రకారం వాళ్లు చెళ్లారు. వెళ్లిన తర్వాత కత్తులు, తల్వార్లు, లారీలు పట్టుకుని రెండు పార్టీలవారు రాళ్లు విసురుకుంటూ కొట్టుకుంటున్నారు. పోలీసులు లాఠీ ఛార్జి చేస్తే అప్పు వాళ్లు అదుపులోకి రానందున లాఠీ ఛార్జి చేశారు. అది చేసినా ఉపయోగం లేనందున గాలిలోకి కాల్పులు జరపాల్సివచ్చింది. అందుకని అటువంటి సమస్య లేకుండా కేవలం ఛార్జిని శిక్షించాలని, ఎం.ఎల్.ఏ.కు దెబ్బలు తగిలాయని అవేదన చెందు నేను అర్థం చేసుకోగలను. తోటి శాసనసభ్యుడికి ఏ విధమైన అన్యాయం జరగ కూడదని తెలుసు. కాని పరిస్థితులన్నీ విశ్లేషణ చేయండి. మీ దృష్టికి తెచ్చాను. న్యాయా న్యాయాలు విచారించవలసిన అవసరం వుంది. ఇది ఇన్వెస్టిగేషన్‌లో వుంది. ఇన్వెస్టిగేషన్ పూర్తి అయిన తరువాత ఎవరిదయినా తప్పు ఉంటే, తప్పకుండా చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

ఛైర్మన్:- రిక్విజిషన్‌కు జుడీషియల్ ఎంక్వయిరీ కంటే ఎవరినయినా సీనియర్ ఆఫీసర్‌తో ఎగ్జామిన్ చేయమని చెబుతున్నారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- కేసు ఇన్వెస్టిగేషన్‌లో ఉంది అన్నప్పుడు ఎవరయినా తప్పు చేశారని తేలితే, పోలీసు సుమోటో కంప్లయింట్ ఇచ్చారు. అది కూడా ఇన్వెస్టిగేషన్ లో ఉంది. తప్పని తేలితే తప్పకుండా చర్య తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

శ్రీ పి· నాగేశ్వరరావు:- తప్పని తేలితే చర్య తీసుకుంటామంటున్నారు· తప్పని తేలితే ఏవిధంగానయినాచర్య తీసుకుంటారు· ఇది పెద్ద హామీనండీ? అసలు ఆ ఫొటో మీరు చూడండి· చూసి జడ్జిమెంట్ ఇవ్వండి· మీరు రూలింగ్ ఇవ్వండి·· పోలీసు ఆఫీసరు కొడుతున్నారు· ఆయన బాధతో ఉన్నారు· హోం మినిస్టరుగారు దయతో చూడమని కోరుతున్నాను· అక్కడ దగ్గరలో కూడా ఎవరూ లేరు· గమనించండి· కాబట్టి వాస్తవాలు బయటకు రావడానికి జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- నేను చెప్పింది హోంమినిస్టర్‌గారికి ఒక పక్కనే వినపడింది· హోం మినిస్టరుగారికి, ఎక్కడయినా అవాంఛనీయ పరిస్థితి ఏర్పడితే, తప్పని సరిగా అలాంటి పరిస్థితిని కంట్రోల్ చేయడంకోసం, పోలీసుకు కొన్ని సందర్భాలలో, లాఠీఛార్జి చేయవచ్చు· గాలిలో కాల్పులు జరపవలసి వస్తుంది· కానీ మీరు ఇప్పుడు మావాళ్ళు ఇచ్చిన రిపోర్టు మీరు చదవలేదు· అయన దెబ్బలు చూస్తే కనిపిస్తుంది·మీరు చెప్పిన విధంగా జరగలేదని కనిపిస్తుంది స్పష్టంగా దెబ్బలు కనిపిస్తున్నాయి· కావాలని కొట్టిన పరిస్థితి ఉందని చెబితే, వారు పోలీసువాళ్ళు చెప్పింది చదివినారు తప్ప ఆయన స్వయంగా· వెళ్ళి చూడలేదు కదా?

డా· ఎం·వి· మైసూరారెడ్డి:- స్వయంగా ఆ సమయంలో ఎవరూ వెళ్ళి చూడరు· వారి పార్టీలు ప్రభుత్వంలో వున్నచోట కూడా ఇదేవిధంగా చెబుతారో లేదో వారికి తెలియాలి· స్వయంగా ఎవరూ వచ్చి చూడరు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- ఒకమాట చెప్పారు· రెండవది చెప్పలేదు· కొన్ని సందర్భాలలో అలాంటి పరిస్థితి వస్తుంది· హోంమినిస్టరు చూడరు కదా· సరే చూడరు· పిని చెప్పడం న్యాయం కాదు· అందుకని జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి· ఇక్కడ దెబ్బల పరిస్థితి చూస్తే దయచేసి, అంత తీవ్రంగా లాఠీఛార్జి చేసిన ఆఫీసరుమీద చర్య తీసుకోవాలి·

శ్రీ కె· విద్యాధరరావు:- తమరు ఫొటో చూశారు· డీంట్ల షేషియల్ ఎక్స్‌ప్రెషన్ చూస్తే కొడుతుంటే బాధపడుతున్నట్లు స్పష్టంగా ఉంది· ఇద్దరు ఆఫీసర్లు లాఠీ తీసుకొని, సబ్ ఇన్‌స్పెక్టర్ అయితే క్లియర్‌గా కొడుతున్నట్లు ఉంది· మిగిలిన వాళ్ళు ఎవరూ లేరు· పోలీసు రక్షణ వేస్తే లాఠీ ఎత్తి ఉంది· ఫొటో ఎక్స్‌ప్రెషన్ ఏవిధంగా ఉంది చూడండి· స్మిల్‌ఫొటోగ్రాఫ్, ఏ విధంగా అయినా వస్తుంది అని ప్రాజెక్ట్ చేయాలని మినిస్టరుగారు చెబుతున్నారు· కనుక తమరు రూలింగ్ ఇవ్వండి·We are all under the custody of the Hon'ble Speaker. You have to come to our rescue and safeguard our privileges, interests and welfare. శాసనసభ్యులను పట్టుకొని ఈ విధంగా బాదుతుంటే, ఈ విషయం ఫొటోగ్రాఫ్ రుజువు చేస్తుంటే మంత్రిగారు వారు చెప్పింది చదివి రక్షణ చేయదలచుకోడం, పోలీసువారు చెప్పింది చదవాలనే అభిప్రాయంతో వారు ఉన్నారు· కానీ ఫొటోగ్రాఫ్‌లో, నగ్నంగా కనిపిస్తుంది· కాబట్టి మీరు రూలింగ్ ఇవ్వండి· We will abide by your ruling.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము: శ్రీ సయ్యద్ సజ్జత్, ఎం.ఎల్.ఎ.ను కొట్టుటను గూర్చి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్ష, ఈ ఫొటో చూస్తే ఏమీ కనిపిస్తుందంటే, పోలీసు మ్ డిస్పర్స్ చేసే పరిస్థితికి తెచ్చారు. కొడుతున్నారు. అందరూ పారిపోతున్నారు. ్డగారు పారిపోడానికి ఇబ్బందో, లేక పారిపోలేకపోయారో, ఆయన నిలుచుంటే లీసులు కొడుతున్నట్టు కనిపిస్తుంది. మరి ఇంత జరిగినా కూడా హోంమినిస్టరుగారు ందించకపోతే, అది సమంజసం కాదు. వారు ఈ ఫొటో చూడాలి. కావాలంటే పంపు న్నాను. ఇందులో కావాలని కొడుతున్నట్టుగా కనిపిస్తోంది. తమరిద్వారా ఇది హోం సిస్టరుగారికి పంపుతున్నాను. కనీసం దీనిని చూచి వారు నిర్ణయం చేస్తే బాగుంటుందని అభిప్రాయం.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:- మా హోం మినిస్టర్ సాహెబ్ ఏఐఆర్ పఢ్‌కర్ సునాయా. పూరే హాల్ బోల్ రహే హైం. 21 తారీఖ్ కో వహాఁ సే ఠోబా నికాలా గయా ఉస్కే బాద్ 27 తారీఖ్ కో ఫిర్ ఠోబా వహాఁ పర్ బిఠానే కా హుక్మ్ దియా గయా. 27 తారీఖ్ కో ఫిర్ ఠోబా కో జబ్ బిఠానే కే హుక్మ్ దియే గయే తబ్ తక్ వహాఁ పర్ పోలీస్ కా పికెట్ బిఠాయా హువా థా. ఏ.సి.పి. నే వహాఁ పర్ ఏక్ గార్డ్ ముఖర్ర్ కియా థా. ఏ.సి.పి. కో దుకాందార్ నే దేఖర్ పోలీస్ గార్డ్ రఖా థా. వో గార్డ్ 12 ఆద్మీ పర్ మష్‌తమిల్ థా. జబ్ 27 తారీఖ్ కో ఠోబా బిఠానే కే ఆర్డర్ మిలే బిఠానే వక్త్ జరూర్ గడ్‌బడ్ హో సక్తీ హై. దుకాందార్ కీ ఇత్తిలా పర్ 24 పోలీస్ వాలే బైఠే హుయే థే. దుకాందార్ నే అప్నీ హిఫాజత్ కే లియే గుండోం కో జమ్ కర్‌కే బిఠా లియా థా. ఫిర్ హోం మినిస్టర్ కైసే కహ్‌తే హైం కి సాదా గుండోం కో లేకర్ ఠోబా బిఠానే కే లియే ఆయే థే, ఔర్ పోలీస్ బాద్ మేం ఆయీ. చార్‌మినార్ పోలీస్ స్టేషన్ కీ డైరీ మంగవాకర్ దేఖీయే. కైసే దోనోం సే పోలీస్ కా గార్డ్ థా. క్యా పోలీస్ గరీబ్ లోగోం కే లియే నహీం హై. మైం హుకూమత్ సే మతాలిబా కర్‌తా హూం కి ఏ.సి.పి. ఔర్ ఎస్.సి.పి. కో మాత్తల్ కరే. హోం మినిస్టర్ సాహెబ్ ధోకా దే రహే హైం, వో ఝూఠ్ బోల్ రహే హైం.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- నన్ను తిడుతున్నారో, మాట్లాడుతున్నారో నాకు ర్థం కావడం లేదు. కడప పంపిస్తాము అని శాసనసభ్యులు అంటున్నారు. హోంమినిస్టరుగా బాధ్యతను నిర్వహిస్తున్నాను. నాకు ఎవరిమీద పర్సనల్ గ్రడ్జ్ లేదు. వాళ్లు ఎక్కడికో యి గలాటా చేసుకుంటే నాకేమిటి సంబంధం? కడప పంపుతాము అంటున్నారు. రిస్తున్నారా సార్.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్ష, సజ్జాద్ మీద జరిగిన దానికి హోంమినిస్టరుగారు కునే చర్య తీసుకుంటారు. ఒక ఎం.ఎల్.ఎ. మీద ఈ రకంగా జరగడం మాకు కూడా కారంగానే ఉంది. కాని ఆయన మాట్లాడేటప్పుడు హోంమినిస్టర్‌గారు కడపకు చెందిన ను. ఫ్లాదరాబాదులో ఇవి అన్నీ జరుగుతున్నాయి. ఆయనకు కడపకు పంపించేస్తానని ్నారు. ఇటువంటి మాటలను రికార్డులనుంచి తొలగించాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఆప్ ఏక్ మినట్ బైఠియే. ఆప్ కా సిలసిలా దో ఘంటే సే చల్ రహా హై. అభీ 4.30 కా కాలింగ్ అటెన్షన్ బాకీ హై. ఏక్ బజకర్ తీస్ మినట్ పర్ అసెంబ్లీ ఖత్మ్ కరనే కే తాల్లుక్ సే కహ్ రహే హైం.

శ్రీమతి పి జనార్ధన్ రెడ్డి:- సజ్జాద్ సాహెబ్ ఉర్దూ మేం కహే హైం కి హోమ్ మినిస్టర్ కరప్ట్ హైం""".

మిస్టర్ స్పీకర్:- జో కుఛ్ భీ హోమ్ మినిస్టర్ కే ఖిలాఫ్ కహే హైం వో రికార్డ్ మేం నహీం జాయేగా. ఇస్కో రికార్డ్ సే నికాల్ దియా జాయేగా.

మిస్టర్ స్పీకర్:- (ప్రతిపక్ష సభ్యుల వైపు చూస్తూ) ఏమి జరిగింది నాకు మొత్తం తెలుసు. అమానుల్లాఖాన్ సాబ్‌కూ తెలుసు. నాకూ తెలుసు ఎవరు ఏమన్నా కూడా.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఆయనను మేము ఏమీ అనలేదు సార్.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- హైదరాబాదు నుంచి తరిమేస్తామని ఆయన అన్నారు.

హైదరాబాద్ సే భగా దేంగే కహకర్ సజ్జాద్ సాహెబ్ బోల్ రహే హైం.

మిస్టర్ స్పీకర్:- వైసా బోలే హైం తో రికార్డ్ మేం నహీం జాయేగా.

మిస్టర్ స్పీకర్:- దానిమీద ఎంత ఇబ్బందులు పడతామో, అది ఏమి ఉంద్దో నాకు తెలుసు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, ఇది రెండు వర్గాల మధ్య ఘర్షణ. ఈ రెండు వర్గాల మధ్య ఘర్షణను ఎవాయిడ్ చేయడంకోసం ఈ లాఠీఛార్జ్ జరపడం జరిగింది. పోలీసులు గాలిలోకి కాల్పులు జరపడం కూడా జరిగింది. మిగత ఫొటోలు మీ దగ్గరకు పంపిస్తున్నాను. మీరు చూడండి. కావాలంటే సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వైరీ చేయిస్తానని కూడా చెబుతున్నాను. ఈ ఇస్యూమీద.

మిస్టర్ స్పీకర్:- ఎంక్వైరీ చేయించి, యాక్షన్ తీసుకోవచ్చు. దానికి మనం ఇంకా ఏమైనా చేసి, సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వైరీ చేయించవచ్చు.

(అంతరాయం)

వచ్చేది వస్తాయి. దీంట్లో మనం ఇబ్బందుల్లో పడతాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఆంధ్రజ్యోతిలో వచ్చిన ఆ ఫొటోగ్రాఫ్‌లో ఇద్దరు పోలీసు ఆఫీసర్లు ఆయనను క్రిందుతున్నారు. వాళ్లను సస్పెండ్ చేయమనండి. వాట్ కెన్ ది బీట్ యూస్ ఎం.ఎల్.ఏ.?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, ఇది రెండు వర్గాల మధ్య ఘర్షణ. మీరు అలోచించండి. ఇక్కడ ఉన్న ప్రతిపక్ష నాయకులను, శాసనసభ్యులను నేను కోరేది ఏమిటంటే, రెండు వర్గాల మధ్య ఘర్షణ జరుగుతున్నది. ఆ ఘర్షణను ఎవాయిడ్

*** Expunged as ordered by the chair.

యడానికి పోలీసులు లాఠీ ఛార్జి చేయడం జరిగింది· దానికి కూడా ఘటితం లేకపోవడం ల్ల ఆ సంఘటన పోలీసులు గాలిలోకి కాల్పులు జరపడం వరకువెళ్ళింది కాబట్టి దీనిని పక్షణతో ఆలోచించాల్సిన అవసరం ఉంది· ప్రతిపక్ష నాయకులూ, శాసనసభ్యులూ ందరూ విజ్ఞతతో ఆలోచించవలసిన అవసరం ఉందని నేను మనవిచేస్తున్నాను· ఇష్ దే ఫీల్, దెన్ ఐ కెన్ ఎపాయింట్ ఏ సీనియర్ ఆఫీసర్ ఫర్ ఎంక్వైరీ

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ఆ, ఫొటోలో సజ్జాద్ తప్ప ఎవర్నైనా ాన్నారేమో చూడండి· రెండు మురాలు అంటారు· ఘర్షణలు అంటారు··

మిస్టర్ స్పీకర్:– వీళ్లకు కనపడింది· సజ్జాద్‌గారు వచ్చినపుడు అక్కడ జరిగిన యాక్షన్ ఆయన చెప్పారు·

శ్రీ కె విద్యాధరరావు – యాక్షన్ కాదు సర్· ఎం·ఎల్·ఎ·లను పట్టుకుని ారుతుంటే దానిమీద యాక్షన్ తీసుకోకపోతే, ఇంక మీరు మాకు రక్షణ ఏమి కల్పిస్తారు

శ్రీ పి· నాగేశ్వరరావు.– మేము చాలా ఓపికగా మాకు తెలిసిన ఇన్‌ఫర్మేషన్ ఇచ్చాము· మీద్వారా హోంమంత్రిగారి హృదయం కరిగించి, ఏదైనా న్యాయం చేయాలని···

మిస్టర్ స్పీకర్:– నేను కూడా హృదయం కరిగే 304 ఇచ్చి సిన్న చెప్పాను··

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, మాకు తెలిసినంతవరకు చెప్పాము· అక్కడ రెండు గ్రూప్స్ లేవు· క్లాసెస్ లేవు· ఇద్దరూ కొట్టుకోలేదు· తిట్టుకోలేదు అని మేము అనడం లేదు· ఎకౌంటింగ్ టు అవర్ పార్టీ· ఇక్కడ మాకు తెలిసింది పోలీసులు ఎం ఎల్·ఎ·ల మీద లాఠీ ఛార్జి చేశారనే విషయం మా ఫొటో ద్వారా చెప్పడానికి ప్రయత్నం చేశాము· జుడీషియల్ ఎంక్వైరీ షేయించమని అడిగాము· దాంట్లో నిజం బయటకు వస్తుందనే అభిప్రాయంతో అడిగాము కాని హోంమినిస్టర్‌గారి ధోరణి పోలీసు ఆఫీసర్లను రక్షణ చేసే విధంగా ఉంది తప్ప న్యాయం బయటకు తెచ్చేలాగ లేదు· అయనను కరిగించలేకపోయాము· సజ్జాద్‌గారికి అన్యాయం జరిగింది· జుడీషియల్ ఎంక్వైరీ చేయని దానికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తోంది·

(సి·పి·ఐ· పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)·

శ్రీ టి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మేము కూడా చాలా ఓపికగా హోంమినిస్టర్‌గారికి నచ్చ చెప్పడానికి ప్రయత్నించాము· ఆయన (సజ్జాద్ గారి) దెబ్బలు చూస్తే అక్కడ వాస్తవం కనపడుతోంది· అక్కడ రెండు గ్రూపుల మధ్య తగాదాలు వచ్చాయి· అందులో హోంమంత్రిగారు కల్పించారని మేము అనడం లేదు· అక్కడ ఆయన దెబ్బలు చూసినా, ఫొటోలు చూసినా, స్పష్టంగా ఆయనను కొట్టినట్లు కనపడుతోంది· జుడీషియల్ ఎంక్వైరీ వేయమని అడిగాము· అది వేయనందుకు నిరసనగా, ఆఫీసర్లమీద యాక్షన్ తీసు కోవడానికి వ్యతిరేకించినందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తోంది·

(సి·పి·ఐ·(ఎం·) పార్టీ సభ్యుడు వాకౌట్ చేశారు·)

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):-(ప్రతిపక్ష సభ్యులవైపు మాస్తూ) ఆ రోజు మీ శాసనసభ్యుడు బగ్గిడి గోపాల్‌ను పట్టుకుని కొట్టారు కదా. ఆ రోజు ఏమైంది? ఏమిటండీ, మాట్లాడతారు మీరు?

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (ఆలంపూర్):- అధ్యక్షా, ఇది లెజిస్లేటర్ల గౌరవ మర్యాదలకు సంబంధించిన విషయం. వారు ఎం.ఐ.ఎం. ఎం.ఎల్.ఏ. అయి ఉండవచ్చు. మేము బి.జె.పి. ఎం.ఎల్.ఏ. అయి వుండవచ్చు. సిద్ధాంత విభేధాలు ఉండవచ్చు. కాని ఒక లెజిస్లేటర్ మీద ఈ విధంగా పోలీసులు దౌర్జన్యం చేసినపుడు, ఇది భవిష్యత్తులో ప్రిసిడెంట్‌గా మారుతుంది. రేపు ఛార్జున ఏ లెజిస్లేటర్‌నైనా కొట్టి మేము తప్పించుకోవచ్చుననే అభిప్రాయం ప్రతి పోలీసు ఆఫీసరుకు కలుగుతుంది. ఇది జరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదం మనకు ఉంది. మనం ఇది గ్రహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. హోంమినిస్టరుగారు ఏదో ఎంక్వైరీ చేస్తాము, అది తేలిన తరువాతే యాక్షన్ తీసుకుంటాము అన్నారు. ఇప్పుడు వారు స్వయంగా తనమీద ధౌర్జన్యం జరిగింది. లాఠీ ఛార్జి జరిగింది అని చెబుతుంటే, ఎంక్వైరీ చేసిన తరువాత, అది తేలిన తరువాత, యాక్షన్ తీసుకోవడం సబబైన పని కాదు. ఇమ్మీడియెట్‌గా ముందు పోలీసు ఆఫీసర్‌ను సాక్ చేయండి. ఎంక్వైరీలో తేలిన తరువాత వారిని రీ-ఇన్‌స్టేట్ చేయండి. తప్పు ఉంటే, వారి మీద కేసు రిజిస్టర్ చేయండి. లేకుంటే, పోలీసు ఆఫీసరుమీద యాక్షన్ తీసుకోండి. ముందుగా, ఇమ్మీడియట్‌గా ఆ పోలీస్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి సస్పెండ్ చేయండి.

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:- సర్, ఒక గౌరవ శాసనసభ్యుడు బాగా చావు దెబ్బలు తిని, తన్నులు తిని మనకందరికి ఆయన దెబ్బలు చూపించి ఆయన చాలా ఆవేదనతో, కష్టంతో ఆ విషయం చాలా స్పష్టంగా రిప్రజెంట్ చేశారు. అందువల్ల, ఇక్కడ పోలీసు ఆఫీసర్లు రాబోయే రోజుల్లో వారు తమను తాము కాపాడుకోవడానికి సజ్జాద్‌ను కేసులో ఇరికించారు. అందువల్ల సజ్జాద్‌ను ఎఫ్.ఐ.ఆర్.లో వారు ముద్దాయిగా ఇరికించారు. ఇది కేవలం మొత్తం పోలీసు ఆఫీసర్లు పన్నిన కుట్ర. అందుకని సజ్జాద్ పేరు ఎఫ్.ఐ.ఆర్.లోంచి తీసెయ్యాలి. వెనువెంటనే దానికి కారణమైన ఆఫీసర్లను సస్పెండ్ చేయడం కాదు, వాళ్లను ఐ.పి.సి. సి.ఆర్.పి.సి. క్రింద...

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పిందే చెబితే ఎట్లా?

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అందుకు హోంమంత్రిగారు అంగీకరించక పోతే, మేము వాకౌట్ చేస్తున్నాము.

(శ్రీ ఎన్.వి. కృష్ణయ్య సభనుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- ఆనరబుల్ హోం మినిస్టర్‌గారు చాలా డిటెయిల్డ్‌గా చెప్పారు. ఒక వర్గానికే రెండు గ్రూపులు ఉన్నాయని. నేను ఆ గొడవలలోకి పోవడం లేదు. కంట్రోల్ చేయడానికి పోలీసులు వచ్చారు అంటున్నారు. మన మస్కత్‌గారు చెప్పినట్లు

పోలీసులు ముందే అక్కడ ఉన్నారు· దేరీజ్ నో క్వశ్చన్ ఆఫ్ గూండాస్· ఇది పేపర్లో క్లియర్‌గా వచ్చింది· ఒక ఎం·ఎల్·ఎ·ను పోలీసులు కొడుతున్నారు· ఆ పోలీసులను ఎంక్వైరీ అయ్యేవరకు మీరు సస్పెండ్ చేసి, ఎంక్వైరీ చేయండి· అక్కడ ఒక ప్రజా ప్రతినిధి ఉండి, గొడవ జరిగినపుడు, ఎం·ఎల్·ఎ·ను రెస్కూ్య చేసి, అయనను అక్కడ నుంచి బయటకు తెచ్చి, లాఠీ ఛార్జ్ చేయవచ్చు· కాని ఆయన మీదనే లాఠీ ఛార్జ్ చేసినట్లు క్లియర్‌గా ఫొటోలో వచ్చింది· ఆ ఫొటోలో క్లియర్‌గా ఉన్న పోలీసు ఆఫీసర్‌ను సస్పెండు చేస్తేనే న్యాయం జరుగుతుంది· లేకపోతే న్యాయం జరగదని నేను మా పార్టీ తరఫున మనవి చేస్తున్నాను·

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు ఇది రెండు వర్గాల మధ్య ఘర్షణ· శాంతియుత ప్రదర్శన ఏమీ కాదు· రెండు వర్గాల మధ్య ఘర్షణ· ఎం·ఎల్·ఎ·
12·50 గారికి చాలా వేస్ ఉన్నాయి· There are lot of forums to express if
మ· there is any injustice done to him. You can express through one of those forums. అసెంబ్లీలోగాని, ఇంకోచోటి గాని ఎక్స్‌ప్రెస్ చేయడానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడానికి శాసనసభలో రైజ్ చేయడానికి, హోమ్ మినిస్టర్ దృష్టికి తీసుకురావడానికి అనేక మార్గాలు ఉన్నాయి· అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నాయి అని చెప్పడానికి చాలా దారులు ఉన్నాయి· పోలీస్ స్టేషన్లో కంప్లయింట్స్ ద్వారా చెప్పవచ్చు· కానీ అటువంటిది ఏదీ లేకుండా అంటే ఇది శాంతియుత ప్రదర్శన కాదు· రెండు వర్గాల మధ్య ఘర్షణ జరుగుతూంటే దానిని నివారించడానికి మాత్రమే అక్కడ పోలీసులు లాఠీ ఛార్జ్ జరిపారు····

(అంతరాయం)

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– ఎం·ఎల్·ఏ· మీద ఎందుకు చేయాలి?

డా· యం·వి· మైసూరారెడ్డి:– ఫ్రెష్ ఓపెన్ చేశారు· ఇక్కడ ఉన్నది· దృష్టిలో పెట్టుకొని సభ్యులందరినీ, వారియొక్క ఆందోళననూ దృష్టిలో పెట్టుకొని నేను ఒక సీనియర్ ఐ·పి·ఎస్· అధికారి చేత విచారణ జరిపిస్తాను అని మీకు మనవిచేశాను· ప్రతిపక్ష నాయకులు అందరూ ఆలోచన చేయవలసిన సమస్య ఇది· శాంతియుత ప్రదర్శన జరిగేటప్పుడు అంటే మనం ఆలోచన చేయాలి కానీ, ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ నివారించేందుకు పోలీసులు శాంతిభద్రతలు కాపాడెందుకు లాఠీఛార్జ్ చేయడం జరిగింది· గాలిలోకి కాల్పులు జరపడం జరిగింది· దీనిని దృష్టిలో పెట్టుకొని ఒక సీనియర్ ఐ·పి·ఎస్· అధికారి చేత విచారణ జరిపిస్తాను· ఇంతకన్నా ఎక్కువ నేను చెప్పలేను·

Md. Virasat Rasool Khan:- We do not have faith in that.

Mr. Speaker:- The matter is to be closed at any time.

Sri Md.Virasat Rasool Khan:- I am not here to hear you in the Chambers. You hear me.

Mr. Speaker:- I am hearing.

Sri Md. Virasat Rasool Khan:--I want only two clarifications 1. The reply given by the Home Minister is a *** and...

. డా. యం.వి. మ్మెసూరారెడ్డి:- అధ్యక్ష్, ఏ పదాలంటే ఆ పదాలను మీరు ఎలా వేయడం బాగాలేదు. The words *** are not....

Mr. Speaker:- Yes.

Sri Md. Virasat Rasool Khan:- I will prove it. If I do not prove it that the reply is not *** you can expunge my words

Mr. Speaker:- They are unparliamentary.

Sri Md. Virasat Rasool Khan:- You have to come to my rescue. Please come to our rescue. The Minister has said that Mr. Sajjad has not given any complaint which is 100% false. Mr. Sajjad has given a written complaint and we have got acknowledgement also. How the Minister said that Mr. Sajjad has not given a complaint? This is the first false reply given by the Minister for Home.

డా. యం.వి. మ్మెసూరారెడ్డి:- 12.30 మధ్యాహ్నం ఓ అరగంట తరువాత వెళ్ళారు. అప్పుడు మాత్రం కంప్లయింట్ లేదు.

మిస్టర్ స్పీకర్:- వారు వచ్చినప్పుడు కంప్లెయింట్ లేదు.

(అంతరాయం)

డా. యం.వి. మ్మెసూరారెడ్డి:- పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి కంప్లయింట్ ఇవ్వాలి. కాని తరువాత 3 రోజులకు ఇచ్చాను అంటే ఎలా?

Sri Md. Virasat Rasool Khan:- We have got acknowledgement. On the same day at 2.30 p.m. We got acknowledgement. How the Hon'ble Minister says that there is no complaint. What is the necessity to give a written complaint when two fractions are involved in a case? He has given a false reply that Mr. Sajjad has not given a written complaint.

*** Expunged as ordered by the chair.

Whenever, there is any gadbad, what the police does? First they arrest the M.L.A. and produce him in the court and then takeaction -- they lathy charge. Police also arrest the rowdies and send them to the Police Station. Here the police beat the M.L.a. mercilessly. It is clear case of conspiracy, the conspirac of the A.C.P. Charminar to murder Mr. Sajjad. Before coming to the police station, Mr. Sajjad informed the ACP that he is coming to the police station side and so provide him some police. As soon as he went there, the police said that they were waiting for him. So saying they mercilessly beat Mr. Sajjad. The Police arrested the rowdies and took them to the police station. There is a conspiracy that Mr. Sajjad be eliminated and the person who do it will be given Rs. 1 lakh.

Mr. Speaker:- You are now explaining all these...

Sri Md. Virasat Rasool Khan:- We do not have the faith on the police. We don't wantany enquiry by an I.P.S. Officer. We want judicial enquiry and suspension of the Police Officers concerned, till the enquiry is completed. Please order an judicial enquiry and suspension of the police officers and after enquiry, if it is found that the police officers are not involved, they may come out and join in their duties.

These are the two demands.

డా· యం·వి· మ్మెసూరారెడ్డి:- నేను ముందే చెప్పాను· ఇందులో అంటే ఈ విషయంలో సీనియర్ ఐ·పి·ఎస్· అధికారి చేత ఇన్వెస్టిగేషన్ చేయిస్తాను· దర్యాప్తులో లోటుపాట్లు ఉంటే సీనియర్ ఐ·పి·ఎస్· అధికారిచేత చేయిస్తాను· ఇది ఇరువర్గాల మధ్య వచ్చిన ఘర్షణను నివారించడానికి, శాంతిభద్రతల దృష్ట్యా పోలీసుల బోక్యం చేసుకోవడం జరిగింది· మీరు ఆలోచించండి· ఐ·పి·ఎస్· చేత చేయిస్తే సరిపోతుంది· న్యాయవిచారణ అక్కరలేదు·

(శ్రీ సయ్యద్ సజ్జాద్ పోడియంవద్ద కూర్చున్నారు·)

(అంతరాయం)

Sri K. Vidyadhara Rao:- The House is not in order. Here is a case wherein one M.L.A. belonging to a minority community, has been beaten...

డా· యం·వి· మ్మెసూరారెడ్డి:- ఇరువర్గాలమధ్య ఘర్షణ అంటే మ్మెనారిటీల మీదే జరిగింది· ఇరువర్గాల మధ్య మ్మెనారిటీలు ఉన్నారు· ఆఫీసర్‌కూడా మ్మెనారిటీ వ్యక్తే···

(అంతరాయం)

Sri K. Vidyadhara Rao:- It was between two minority communities--agreed. When a M.L.A. belonging to a minority community has been beaten up by the Police inhumanly...

డా· యం·వి· మ్మెసూరారెడ్డి:- ఒక్క ఫోటోగ్రాఫ్‌తో నిజం నిరూపణ కాదు· అందుకే సీనియర్ ఐ·పి·ఎస్· అధికారిచేత విచారణ జరిపిస్తామని చెప్పాను· ఇది ఇరువర్గాల మధ్య ఘర్షణ·

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- జ్యుడీషియల్ ఎంక్వయిరీ అంగీకరించడం లేదు. నిన్న మీరు ఒప్పుకున్నారు. ఇవాళ మెనారిటీస్‌కి విశ్వాసం కలగజేయడానికి మెనారిటీకి చెందిన శాసనసభ్యుడికి అన్యాయం జరిగింది. పోలీసులు అమానుషంగా కొట్టారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- సీనియర్ ఐ.పి.ఎస్. అధికారిని వేస్తాము అంటే కూడా దీనిలో నాకు అనుమానం వస్తుంది అంటే ఇటువంటి యాక్షన్ జరగడం మంచిది కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- విశ్వాసం కలిగించడం కోసం దయచేసి జ్యుడీషియల్ ఎంక్వయిరీకి అంగీకరించండి.

మిస్టర్ స్పీకర్:- సీనియర్ ఐ.పి.ఎస్. అధికారితో ఎంక్వయిరీ చేయమన్నారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- సార్ రెండు వర్గాల వారు మెనారిటీలే ఉన్నారు. ఆఫీసర్ కూడా మెనారిటీ వర్గానికి సంబంధించిన వ్యక్తి. ఎవరిమీద విశ్వాసం ఉంచాలి నాకు అర్థము కావడం లేదు. ఇప్పుడు రెండు వర్గాల మధ్య ఘర్షణలో ఒక శాసనసభ్యుడు ఇన్‌వాల్వ్ అయినాడు అని చెప్పి అధికారుల మీద యాక్షన్ తీసుకోమనడం ఒకనారి ఆలోచించండి. నేను ఏమీ చేయలేను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఒక సీనియర్ ఐ.పి.ఎస్. అధికారితో ఎంక్వయిరీ చేస్తాం అన్నారు కదా,

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్ ఇరువర్గాల వారు మెనారిటీలకు చెందినారు కాబట్టి అని మాట్లాడడం సరైనది కాదు. ఇట్ ఈస్ ఎ క్వశ్చన్ ఆఫ్ పబ్లిమన్ రెట్స్ not being a Majlies Member ఇయన్ని పోలీసువారు కొట్టారని చెపుతున్నారు. దానికి ఆధారముగా ఫొటోగ్రాఫ్స్ ఉన్నాయి ఈ ఫొటోగ్రాఫ్స్ అన్ని పేపర్స్‌తో వచ్చాయి. ఫొటోగ్రాఫ్స్ తప్పు అంటున్నారు మంత్రిగారు, ఒక ఆఫీసర్ కొడుతున్నట్లు స్పష్టముగా కనిపిస్తోంది.

డా. యం.వి. మైసూరారెడ్డి:- నేను తప్పు అనలేదు నేను విచారణ చేయించుతానని చెప్పాను. విచారణలో అన్ని విషయాలు తేలుతాయి.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- ఇరు వర్గాల కొట్టాట మీద విచారణ జరిపించండి కానీ, బేసిక్‌గా ఎవరైతే శాసనసభ్యులు దెబ్బతిన్నారు, ఆయన పోలీసువారు కొట్టారు అంటున్నారు. మీరు అసలు అవి ఏమీ ఒప్పుకోవడం లేదు ఇతనిని రిస్క్యూ చేయడం కోసం లాఠీ ఛార్జ్ చేసినారు, తరువాత పోలీసులు ఏర్ ఫైర్ చేశారు. ఎవర్ని రిస్క్యూ చేయడం కోసం, కొట్టినట్లు ఫొటోగ్రాఫ్స్‌లో చాలా స్పష్టముగా కనిపిస్తూ ఉంటే దాని గురించి జవాబులో ఏమీ చెప్పకుండా మేము ఎంక్వయిరీ చేస్తామని చెప్పడం, ఏదో మెనారిటీస్ అని

చెప్పడం, అది ఏమీ సమస్య కాదు, పోలీసువారు అతనిని కొట్టారు. ఆయన పేరు చెప్పిన ఆఫీసర్ని సస్పెండ్ చేయండి, ఇట్ ఈజ్ సాట్ ఎ రిమూవల్, పనిష్‌మెంటు పెండింగ్ ది ఎంక్వయిరీ మీరు సస్పెండ్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– సీనియర్ ఐ.పి.ఎస్. ఆఫీసర్‌తో ఎంక్వయిరీ అన్నారు కదా.

డా. ఎం వి. మైసూరారెడ్డి:– పోలీసులు పరిస్థితి అదుపులోకి తీసుకురాకుంటే శాసనసభ్యుని ప్రాణాలకే ముప్పు వాటిల్లేది అలా కాకుండా ఉండడానికి ఆయనను రక్షించడానికి ఈ ప్రయత్నం చేస్తే ఆయనపై చర్య తీసుకోమనడం సమాజానికి గొడ్డలి పెట్టు కొతుంది. ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగినప్పుడు శాంతిభద్రతలను కాపాడే యంత్రాంగం మీద చర్యలు తీసుకోమని కోరడం సమాజానికే గొడ్డలి పెట్టు కొతుంది. మీరు ఒకసారి ఆలోచించండి. మీరు నిర్ణయం చేస్తే నేను ఒప్పుకొంటాను.

(అంతరాయం)

శ్రీ ఎం. రఘుమారెడ్డి.– సార్, మీరు శాసనసభ్యుల యొక్క హక్కులను కాపాడాలి మీరు మా అందరి రక్షణకు రావాలి సార్. శాసనసభ్యునికి దెబ్బలు తగిలాయి, అవి అందరికీ చూపించితే అసలు హోంమంత్రిగారి రిపోర్టులో అసలు ఆ దెబ్బలు ఎట్లా తగిలాయి అన్నది చెప్పలేదు. ఎవరు కొట్టారు అని అడగలేదు, తనంతట తాను కొట్టుకున్నారా? పోలీసులు కొట్టారా? ఎందుకు దెబ్బలు తగిలాయి. లేక హోంమినిస్టర్ వచ్చి కొట్టాడా?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– భాష బాగా లేదు సార్. రికార్డులనుంచి తొలగించాలి సార్ ఈ మాటలు మాట్లాడడం కాదు సార్ ఎంక్వయిరీ చేయించుతామని చెప్పాను కదా తగాదాలలో తలదూర్చి శాసనసభ్యుల హక్కులు అని చెప్పడం మంచిది కాదు సార్

(అంతరాయం)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– శాసనసభ్యులకు దెబ్బలు తగిలాయి కాబట్టి

శ్రీ ఎం.వి. మైసూరారెడ్డి:– తగాదాలలో తల దూర్చమని ఎవరు చెప్పారు శాసన సభ్యుల హక్కులు అని చెప్పి మనం మాట్లాడడం మంచిది కాదు. బయట ప్రజలు చూస్తూ ఉంటారు వాళ్లు నవ్వుకొంటారు. మనమందరం కలిసి చాలామంది బలహీనులను రక్షించాలి, కానీ ఇలా మాట్లాడడం బాగా లేదు సార్.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– వాట్ ఈజ్ ది యాక్షన్ టు బి టేకెన్ చెప్పండి

డా.ఎం.వి. మైసూరారెడ్డి:– నేను ముందే మనవి చేశాను సార్, ఈ సమస్య తోటి శాసనసభ్యుడు ఇన్‌వాల్వ్ అయి ఉన్నాడు కాబట్టి ఎంత తగాదాల్లో తలదూర్చినా ఏ పరిస్థితి ఉన్నా కానీ, బయట సభ్యసమాజం ఉంటుంది కాబట్టి వారి హక్కులను రక్షించాలి, మన హక్కులకంటే పౌరుల హక్కులు ప్రాధాన్యం కాబట్టి వాళ్ల హక్కులను

రక్షించాలి· అటువంటి సమయంలో తగాదాలలో తలదూర్చినా తోటి శాసనసభ్యుడు కాబట్టి సీనియర్ ఐ·పి·ఎస్· అధికారితోటి మొత్తం సమగ్రంగా విచారణ చేయించవలసినదిగా మనవి చేశాను సార్· సీనియర్ అధికారితోటి విచారణ చేయిస్తున్నాను కాబట్టి ఆ ఇద్దరినీ వారి వారి స్థానములలో కూర్చోవలసినదిగా మనవిచేస్తున్నాను· ఇతర ప్రతిపక్ష నాయకులను మొత్తం సమస్యను విశ్లేషించమని చెపుతున్నాను· బయట ప్రజానీకం చూస్తున్నారు·

Mr. Speaker:- The House is adjourned for ten minutes.

(The House then adjourned at 1.10 p.m.)

సభ తిరిగి మధ్యాహ్నం 1·50 గంటలకు సమావేశమైనది·

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు·)

Mr. Speaker:- All the reports are deemed to have been presented.

ప్రభుత్వ సంస్థల సమితి నివేదికల సమర్పణ

(PUBLIC UNDERTAKINGS COMMITTEE)

1. Eighth Report of the audit Paras of the Reports of C & a G of India for 31.3.85 (Commercial) on A.P. State Irrigation Dev. Corporation Ltd.,

2. Ninth Report on the audit paras of the Reports of C & A. G., of India for 31.3.90-No: 3 of 1991 (Commercial) on the A.P. Forest Dev. Corporation Ltd.,

3. Tenth Report on the audit paras of the Reports of C & A.G. of India for 31.3.1989 - No: 3 of 1991 (Commercial) on the Agro Industries Dev. Corporation Ltd.,

4. Eleventh Report on the audit paras of the Reports on C & A.G., of India for 31.3.1989 No: 4 (Commercial) on the A.P. Essential Commodities Corporation Ltd.,

నేను మీ అలవాట్లను మాడదలచుకున్నాను· మీరు యిదే సభలో మాట్లాడిన మాటలను పాణ్యం ఎన్నికల గురించిన మాటలను, హోమ్ మంత్రిగారి గూర్చి అన్న మాటలన్నిటినీ ఎక్స్‌పంజ్ చేస్తున్నాను· అలా వారు అనడం మంచిది కాదు·

1993-94 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన

(1) అభ్యర్థన నెం· IX రవాణాశాఖ
(2) అభ్యర్థన నెం· XV ప్రజాపనులు
(3) అభ్యర్థన నెం· XLIV రోడ్లు, వంతెనలు
(4) అభ్యర్థన నెం· XLIII చిన్నతరహా, ఓడరేవుల అభివృద్ధి·

Sri Kudupudi Prabhakara Rao(Minister for Commercial Taxes):- Sir, on behalf of the Minister for Law, Courts and Transport, I beg to move:-

That the Government be granted a sum not exceeding Rs.9,77,48,000/- under Demand No. IX Transport Department.

That the Govèrnment be granted a sum not exceeding Rs.74,94,09,000/- under Demand No. XV Public Works.

That the Government be granted a sum not exceeding Rs.305,84,31,000/- under Demand No.XLIV-Roas and Bridges.

That the Government be granted a sum not exceeding Rs. 15,77,38,000/- under Demand No. XLIII Minor Port Development.

Mr. Speaker:- Demands moved. All the Cut motions are also moved.

DEMAND No. IX - TRANSPORT - Rs. 9,77,48,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు నుండి మార్టేరువరకు నడుపుచున్న ఆర్·టి సి బస్సు (ఒంటిగంటకు మార్టేరు వస్తున్న)ను ఆచంటకు ఎక్స్టెండ్ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

రాష్ట్రంలో ఆర్·టి·సి· బస్సు ఛార్జీలు పెంచినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నుండి పాలకొల్లుకు ఎదురు బదురు ఆర్·టి·సి· బస్సులు వేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం (ఆర్·టి·సి· డిపోనుండి) నుండి వయా కంచుస్థంభంపాలెం వరకు నడుపుచున్న బస్సును వయా ఆచంట, పెనుమంచిలిమీదుగా నడపమని కోరినను యింతవరకు మార్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు నుండి పాలకొల్లు ఉదయం 8 గంటలకు వస్తున్న బస్సును నడుపుచున్న బస్సును పాలకొల్లువరకు కాక యలమంచిలి వరకు ఎక్స్టెండ్ చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నుండి హైదరాబాద్‌కు ఆర్·టి·సి· బస్సు నడుపుచున్న బస్సును నడుపుచున్న బస్సును పాలకొల్లువరకు కాక యలమంచిలి వరకు ఎక్స్టెండ్ చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో బస్‌స్టాండ్ ఆర్·టి·సి· వారు నిర్మించనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా దొడ్డిపట్ల గ్రామము (యలమంచిలి మండలం)లో ఆర్·టి·సి· బస్సుస్టాండ్ నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

నాసిరకం విడిభాగాలను తెప్పించి డోన్‌ల కమిటీలు ఆర్·టి·సి· పరిపాలనలో పెద్ద అధికారులను అదనంగా ఏర్పరచి నష్టాలకు కారణమౌతున్న విధానానికి నిరసనగా,

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

ఆర్·టి·సి· ఛార్జీలు అసాధారణంగా పెంచినదానికి నిరసనగా·

Sri C. Vittal Reddy:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

రాష్ట్రంలో విచక్షణారహితంగా బస్‌ఛార్జీలు పెంచినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

రాష్ట్రంలో బస్సుల రాకపోకలను అరికట్టుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

రాష్ట్రంలో ఆర్.టి.సి. శాఖలలో తీవ్రంగా దుబారాను, దుర్వినియోగమును అరికట్టుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

రాష్ట్రంలో ప్రైవేటు కార్మీరులను అరికట్టినందుకు, ఆర్.టి.సి. శాఖ తీవ్రమైన నష్టము సంభవించుతూ వున్నందున, తీవ్రమైన నిరసనగా.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

For allowing private bus apreatoros to ply vehicles to the detriment of the A.P.S.R.T.C.'s revenue.

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

Fot not being able to provide adequate transport facility to the mango growers in the state of Andhra Pradesh.

Sri D. Rajagopal:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా కోడేరుకు నడుపుచున్న అన్ని ఆర్.టి.సి. బస్సులు వయా పండితవిల్లూరు గ్రామములోపలి నుండి నడపమని కోరినను యింతవరకు చర్య తీసికోనందుకు నిరసనగా

Sri K. Ramulu:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ మండలం, వెల్మనేడు గ్రామానికి సబర్బన్ బస్సు, కొరకు విజ్ఞప్తి చేసి నెలలు గడిచినా బస్సు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా, ఇబ్రహీంపటన్ నియోజకవర్గంలోని మారుమూలగ్రామాలకు బస్సు సౌకర్యము కల్పించవలెనని ఆర్.టి.సి. అధికారులకు విజ్ఞప్తి చేసి సంవత్సరము గడిచినా రవాణాసౌకర్యము, విద్యార్థులకు, రైతులకు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరు మండలము, ముచ్చర్ల గ్రామానికి ప్రజల రవాణా సౌకర్యము కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండలములోని మంచాన్‌పల్లి గ్రామానికి సబర్బన్ బస్సు రవాణా సౌకర్యము కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గముల ప్రయివేటు బస్సులు నడిపిన గ్రామాలకు ఆర్ టి.సి. బస్సులు రవాణా సౌకర్యము కలిగించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ బస్సు డిపో నిర్మాణము, పూర్తి చేయనందుకు ప్రజలకు రవాణా సౌకర్యము పెంచనందుకు నిరసనగా.

Sri D. China Mallaiah:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

భద్రాచలం నుండి వేములవాడకు ఒక ఆర్.టి.సి. బస్ వయా హన్మకొండ వంగర ప్రధానమంత్రిగారి గ్రామం వయా స్నేదాపూర్ మండల్, వయా బొమ్మనపల్లి, చిగురు మామిడి, కరీంనగర్, వేములవాడకు నడుపుమని కోరినా యింతవరకు నడుపలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

ఆర్.టి.సి. డిపోలలో అదనపు ధరలు పెట్టి వస్తువుల కొనుగోలు, తదితర కుంభ కోణాలు అరికట్టడంలో యాజమాన్యం వైఫల్యం చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

ఆర్·టి·సి·లో అనవసరమైన డివిజన్లను పెంచి, డివిజన్‌వారిపై ఉద్యోగాలకు ఛైర్మన్ లకు అనవసరమైన ఖర్చులు పెంచుతూ క్రింది ఉద్యోగులకు ప్రమోషనులు యివ్వకపెండింగ్ పేస్తున్న చర్యలను అరికట్టుట బడుట లేనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

ఆర్·టి·సి·లో వర్కుషాపులలో కండక్టర్ మరియు డ్రైవర్స్ యూనియన్‌లలో ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులను, కార్యకర్తలను అనేకపోట్లు పక్షపాతం అపనిందలు వేసూ, సెస్పెండ్ చేసూ వారి కోర్కెలు నెరవేర్చకుండా పెండింగులో వుంచుతున్న సమస్యలు పరిష్కరించలేని యాజమాన్య చర్యలకు నిరసనగా·

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

ఆర్·టి·సి· బస్‌స్టాండ్లలో మరుగుదొడ్లలో, మూత్రశాలలో మేంటినెన్స్ లేకుండా చిల్లర డబ్బులు అవమానపరుస్తూ వసూళ్లు చేస్తున్న చర్యలను ప్రోత్సహించుతున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

ఆర్·టి·సి· బస్‌స్టాండ్లలోని హోటళ్లలో క్వాలిటీక్వాంటిటీ తగ్గించి అపరిశుభ్రముగా ఆహారపదార్థాలను అందించుతూ, అదనపు డబ్బులు వసూలు చేస్తున్న చర్యలను అరికట్ట బడనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

అ బస్ ప్రయాణీకులపై విచక్షణారహితంగా ఛార్జీలు పెంచినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

అనేక మండలాలలో బస్‌స్టాండ్‌లు నిర్మించబడనందుకు ప్రధానంగా కరీంనగర్‌జిల్లా చిగురుమామిడి, కోహీర్ బెజ్జంకి, శనిగరం లాంటిచోట కూడ నిర్మించనందులకు నిరసనగా·

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

చిగురుమామిడి మండలంలోని దొమ్మటపల్లి గ్రామం ఆర్·టి·సి· వాహనాలకు కూడలి స్థలం· బస్‌స్టాండు లేక చుట్టుగ్రామాల జనము ఎండకు, వానకు, మూత్ర విసర్జనకు ఇబ్బంది పడుతున్నవారిని విముక్తి చేయుటకు 50వేల రూ·తో ఆ గ్రామస్థులు బస్‌స్టాండు భూమి కొనినా, గత మినిస్టర్ మరియు తాత్కాలిక మినిస్టరుగారు స్టాండ్ నిర్మాణమునకు అంగీకారము తెల్పి ఈనాటికి నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

హుస్నాబాద్‌లో ఆర్.టి.సి. డిపో నిర్మాణము యిస్తామని వాగ్దానం చేసి రాజకీయ పరమైన పక్షపాతం, కుట్రకు లోనై పెండింగు చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

ఆర్.టి.సీ. కార్యాలయాలలో విపరీతమైన అవినీతి పేరుకుపోతున్న దానిని అరికట్ట లేనందుకు నిరసనగా

Sri G. Nagi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

For failing to implement the announced scheme of cargo cum passenger service through the A.P.S.R.T.C. to fecilitate Girijans to sell their produce.

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

For failing to connect all villages with the minimum of a bus connection in the state of Andhra Pradesh.

Sri P.V. Krishna Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

For failing to complete the construction of bus stations with minimum fecilities throughout the state of Andhra Pradesh.

Sri L.B. Dukku:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

For failing to introduce the electrovan in the A.P.S.R.T.C. and thus save scarce petrolium products.

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by 100/-

For failing to still lift the gulf surcharge despite the fact that the gulf war was over a considerable time back.

Sri G. Appala Suryanarayana:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

For failing to treat students in the co-operative junior colleges on par with students of other junior colleges as far as bus fares of the A.P.S.R.T.C. is concerned.

Sri N. Yethiraja Rao:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

For failing to nationalise the bus routes arround Vijayawada.

Sri N. Raghuram:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

In protest of creating employment opportunity in other states at the cost of the unemployed in Andhra Pradesh by giving out the activity of Bus Body Building by the A.P.S.R.T.C.

Sri B. Satyanarayana Murthy:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

For abnormally increasing the fares for bus travel thus hitting hard the common man.

Sri K. Subbarayudu:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

For failing to prevent the fraud in bogus driving licences resulting in Andhra Pradesh tapping the country in the list of road accidents among the states of the country.

Sri M.B. Chowhan:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,77,48,000/- for Transport by Rs. 100/-

రాష్ట్రంలోని ఎ·పి·యస్·ఆర్·టి· బస్సులలో రద్దీ పెరిగినందున, నూతన బస్సుల్ని ప్రవేశపెట్టినందులకు ఈ కేటాయింపు ఏమాత్రం సరిపోనందులకు నిరసనగా

DEMAND No. XV - PUBLIC WORKS - Rs. 74,94,09,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 74,94,09,000/- for Public Works by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలము యిలపకుర్రు గ్రామపంచాయతీ సంగటిదేవు వద్ద డ్రైనుపై కార్బ్రిడ్జి సగము మాత్రమే కట్టి బ్రిడ్జి పూర్తి చేయనందుకు నిరసనగా.

Sri D. Rajagopal:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 74,94,09,000/- for Public Works by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలము చింతదిబ్బ గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 74,94,09,000/- for Public Works by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలము కుంభొట్లపాలెం గ్రామములో పంచాయతీ బిల్డింగు నిర్మించనందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 74,94,09,000/- for Public Works by Rs. 100/-

బొమ్మనపల్లి, వీగురుమామిడి మండలంలోని గ్రామం. ఈ గ్రామాభివృద్ధి కమిటీ వారు ప్రీగా బిల్డింగ్ మరియు ఫర్నిచర్ యిస్తామని ప్రకటించినా ఎం.ఎల్.ఎ.గారు గత ముఖ్యమంత్రి మరియు హెల్త్ మినిస్టర్‌గారు, అదేవిధంగా ఈనాటి ముఖ్యమంత్రిగారి, హెల్త్ మినిస్టర్‌గారల దృష్టిని ఆకర్షించినా ఈ దినమునాటికి ప్రసూతి చికిత్సా కేంద్రమును మంజూరు చేయబడనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 74,94,09,000/- for Public Works by Rs. 100/-

హాస్పిటల్ 30 పడకల హాస్పిటల్‌కు కాంపౌండ్‌వాల్, నీటివసతులు, కరంటు వసతులు, సిబ్బంది నియామకం చేసి ఫుల్ స్థాయిలో యివ్వబడుట లేనందుకు నిరసనగా

DEMAND No. XLIII - MINOR PORT DEVELOPMENT - Rs.15,77,38,000/-

To reduce the allotment of Rs.15,77,38,000/- for Minor Port Development by Rs. 100/-

కాకినాడ ఓడరేవును అభివృద్ధి చేయబడుట లేనందుకు నిరసనగా.

DEMAND No. XLIV - ROADS AND BRIDGES - Rs. 305,84,31,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move .

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లా ఆచంట గ్రామములో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల లోపల స్లాబ్ ఊచలు కనిపించువిధంగా పగిలి ఉన్నందున బాగుచేయమని అనేకసార్లు కోరినను యింతవరకు చర్య తీసికోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

ఖమ్మం జిల్లా నుండి అశ్వారావుపేటకు పోవు రోడ్డు మెట్టపల్లి నుండి 13 కి.మీ. పోయే పెద్దగోలుకొండ రోడ్డు కుర్తవెల్లి, ముద్దునూరు మధ్యనున్న వాగువలన వర్షా కాలంలో 20 గ్రామాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నా వాగుపై కాజువే నిర్మాణం చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

ఖమ్మం జిల్లా నుండి మధిరకు పోవు రోడ్డు కళకోటనుండి మోటమర్రివరకు పోవు కమాండేరియా రోడ్డుకు రాయనపేట, మోటమర్రి మధ్యనున్న వాగు వంతెన నిర్మాణం పూర్తి చేసి రవాదారి సౌకర్యం కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

ఖమ్మం నుండి బోనకల్లు ఆర్.అండ్.బి. రోడ్డు వాగులవంతెన నుండి బోనకల్లు వరకు రోడ్డు అధ్వాన్నంగా ఉన్నను మరమ్మత్తు చేయనందుకు మరియు డి.టి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

మధిర మండలం హెడ్క్వార్టర్స్ హాస్పటల్లో విద్యుత్తు మరమ్మత్తు సరిగా లేనందుకు, అక్కడున్న బావిలో పూడిక తీయించి మరమ్మత్తు చేయనందుకు నిరసనగా

Sri D. Raja Gopal:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలం ఫల్గొనారు గ్రామమునుండి పడ్డిపర్రు గ్రామమువరకు బస్సు రూటు రోడ్డు బాగుచేయనందుకు నిరసనగా

Sri P. Ramaiah:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణా జిల్లా మచిలీపట్నం-చల్లపల్లి రోడ్డులో కొత్తమాజేరు నుండి లంకపల్లి వరకు అభివృద్ధి పర్చుటకు 1992-93లో మంజూర్నైనా ఇప్పటివరకు పనినీ చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లా రామానగరం-ఘంటసాల రోడ్డులో, పుచ్చగడ్డనుండి చేవరకోటవరకు అభివృద్ధిపర్చుటకు 1991-92 మంజూర్నైనా యిప్పటివరకు ఆ పనిని చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లా యం.వి. రోడ్డునుండి శ్రీకాకుళం రోడ్డు మొవ్వ, గూడపాడు గ్రామాల లిమిట్స్‌లో చెడిపోయివున్న భాగాలను అభివృద్ధి పర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లా నిడుమోలు-కూచిపూడి రోడ్డులో కారకంపాడు వద్ద బాగా చెడిపోయివున్న భాగాన్ని అభివృద్ధి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లా చల్లపల్లి-నడకుదురు రోడ్డులో, పుష్కరం వర్కు చేయగా మిగిలివుండి తీవ్రంగా చెడిపోయివున్న భాగాన్ని అభివృద్ధి పర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లా గుడివాడ-చల్లపల్లి-కొత్తపాలెం రోడ్డులో అయ్యంకి నుండి కూచిపూడి వరకు కూచిపూడినుండి కొడాలివరకు కి·మీ· 2300 నుండి 29·00 వరకు ఆర్·ఆర్·పి· క్రింద అభివృద్ధి పర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లా మచిలీపట్నం-చల్లపల్లి రోడ్డులో లంకపల్లి నుండి చల్లపల్లివరకు (కి·మీ· 20 00 నుండి 26 00 వరకు) ఆర్·అండ్·బి· క్రింద అభివృద్ధి పర్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లా రామానగరం-నడకుదురు రోడ్డులో దేవరకోటనుండి ఘంటసాల (కి·మీ· 3 80 నుండి 6·00 వరకు) ఘరియు వెలుగురావుపాలెం నుండి వెలువోలు (కి·మీ·15·60 నుండి 20 00 వరకు) అభివృద్ధి పర్చనందుకు నిరసనగా

Sri K. Ramulu:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

శ్రీశైలం రోడ్డు నాగార్జునసాగర్ రోడ్డు మధ్యగల లింకురోడ్డు 24·కి·మీ· (రామాపూర్ స్టేజీనుండి అగపల్లి స్టేజీవరకు) 1976 నుండి రోడ్డు మరమ్మత్తు చేపట్టి నందుకు నిరసనగా·

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

కరీంనగరం జిల్లాలో మానేరునదిపై వంతెనను వెడల్పు చేయుటకు మంజూరుచేసి స్పాన్సర్లు మాత్రమే నిర్మించబడి 3 సం·లు గడిచినా మిగతా నిర్మాణం చేయబడనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

కొత్తపల్లినుండి హుస్నాబాద్ రోడ్ డాంబరు చేయు సిమిత్తము 32 లక్షల రూపాయలు మంజూరు చేసి 2 సం·లు గడిచినా అట్టి రోడ్ డాంబరు చేయబడనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

హుస్నాబాద్ [illegible]ద్దిపేట రోడ్ అదేవిధంగా శనిగరం నుండి కరీంనగర్ రోడ్ రిపేరు చేయబడనందులకు నిరసనగా

1993-94 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంటు కొరకు అభ్యర్థన. 18 మార్చి, 1993

Sri Y. Ramakrishnudu:- Sir, I beg to move

To deduct the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

In protest of the deplorable condition of the Roads including the National and State Highways in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

For failing to deep up the road infrastructure with a proper ratio to the vehicle population in the State of Andhra Pradesh.

Sri N. Anjaneyulu:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

For not even attempting to reconstruct the bridge on NH 43 at the enterence of Salur town which got washed away in the Cyclone of May 1990.

Sri K. Subbarayudu:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

Regret for not allocating sufficient grants to provide infrastructure like buildings etc., for remaining mandals.

Sri P. Kanaka Sundara Rao:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

In protest of not being able to provide all the villages of the State with an all weather materablel road in Andhra Pradesh.

Sri M.B. Chowhan:- Sir, I beg to move

ముఖ్యమంత్రి తరపున ఆర్థికశాఖామంత్రి ప్రకటన: శాసనసభ్యులతో ప్రభుత్వ శాఖపర సంప్రదింపుల సమితుల ఏర్పాటు గురించి.

To reduce the allotment of Rs. 305,84,31,000/- for Roads and Bridges by Rs. 100/-

రాష్ట్రంలో ఆర్.అండ్.బి. రోడ్స్ రిపేర్స్‌కి, మెటలింగ్, బ్లాక్‌టాప్‌లకు ఈ కేటాయింపు సరిపోనందుకు, షాద్‌నగర్ నుండి దేవరకొండ ఆర్ అండ్ బి రోడ్‌కు నిధులు కేటాయించనందుకు నిరసనగా

Mr. Speaker:- Cut motions moved.

All the post-poned Questions will be posted tomorrow. All the notices under 304 are also postponed.

Now, the House is adjourned to meet again at 4.00 P.M. today.

(The House then adjourned to meet again at 4.00 P.M.)

సభ తిరిగి సాయంత్రం 4 గంటలకు సమావేశమైనది.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు.)

Chairman:- The House is adjourned for hald an hour for

సభా కార్యక్రమము.

Chairman:- The House is adjourned for half an hour for want of quorum.

(The House then adjourned.)

(సభ తిరిగి సాయంత్రం 4-30 గంటలకు సమావేశమైనది.)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

ముఖ్యమంత్రి తరపున ఆర్థికశాఖామంత్రి ప్రకటన:

శాసన సభ్యులతో ప్రభుత్వ శాఖపర సంప్రదింపుల సమితుల ఏర్పాటు గురించి.

Sri K. Rosaiah:- Sir, with your permission, on behalf of the Chief Minister, I would like to make the following statement:

The Government have decided to constitute Consultative Committees with Legislators to various Government Departments. In this regard, a letter has already been sent to the Secretary Legislature on 17.3.1993 to find out the options of the Hon'ble Members to indicate as to in which Committee they prefer to be included. The following are the Departments for which the Consultative Committees are proposed to be constituted.

1. General Administration Department.
2. Finance & Planning (Finance Wing) Department.
3. Finance & Planning (Planning Wing) Department.
4. Finance & Planning (Works and Projects) Department.
5. Revenue Department.
6. Home Department.

7. Municipal Administration and Urban Development Dept.
8. Housing Department.
9. Panchayathi Raj & Rural Development Department.
10. Health, Medical and Family Welfae Department.
11. Education Department.
12. Women Development, Child Welfare & Labour Dept.
13. Industries and Commerce Department.
14. Food & Agriculture and Civil Supplies Dept.,
15. Agriculture and Co-operation Department.
16. Agriculture and Forest Department.
17. Law Department.
18. Energy, Forests, Environment, Science and Technology Department.
19. Irrigation and Command Area Development Dept.
20. Irrigation and Command Area Development (Projects) Department.
21. Employment Generation and Youth Service Dept.
22. Tourism and Culture Department.
23. Transport, Roads and Buildings Department.
24. Social Welfae Department.

The Government is anxious to finalise these Committees at the earliest. The Hon'ble Members are, therefore, requested to communicate their options to the Secretary, Legislature immediately in this regard.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఒక్కొక్క కమిటీలో ఎంతమంది వుంటారు? 4. సా

శ్రీ కె. రోశయ్య:- నార్మల్‌గా టోటల్ నెంబరునుబట్టి అందరు కమిటీలలో వచ్చేటట్లు చూస్తాము. అప్షన్ యిచ్చేటప్పుడు ఒకటే యివ్వడం కుదరదు. ఒకటి, రెండు అని యిస్తే కూర్చుని సర్దుబాటు చేస్తాం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇప్పటికే మూడున్నర సంవత్సరాలు అయివోయింది. లాస్ట్‌లో యిప్పుడు పెడుతున్నారు. కొంతవరకు...

Sri K. Rosaiah:- Better late than never. మీ టైములో మీరు అసలు చేయకుండా వున్నారు. ఎటు తిరిగి మీరు చేయలేరు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రోశయ్యగారు అప్పుడు ఎం.ఎల్.ఎ.గా లేరు. తెలుగుదేశము ప్రభుత్వములో పెట్టాము..

శ్రీ కె. రోశయ్య:- ఒకే మీటింగు ఒకేసారి పెట్టి ఎత్తివేయడం కాదు. ఏమైనా we are trying to do. మొత్తానికి ఒక ఆలోచన - అధ్యక్షా, యిక్కడ చూస్తున్నారు తమరు. అనేకమంది గౌరవసభ్యులు ప్రతి డిపార్టుమెంటు మీద ప్రతి డిమాండు మీద మాట్లాడాలంటారు. వారి వారి నియోజకవర్గాలలో వున్న సమస్యల గురించి

ఇప్పాలని వుంటుంది· కాని అవకాశం లేకుండా పోతున్నది· అందుకని ఈ కన్సల్టేటివ్ కమిటీలను యింప్రూవ్ చేసి పార్లమెంటరీ సిస్టమ్‌లో – పార్లమెంటులో యీ కన్సల్టేటివ్ కమిటీస్ ఫంక్షనింగ్ చాలా ఎఫెక్టివ్‌గా వుంది· ఎఫెక్టివ్‌గా తీసుకురావాలని చేస్తున్న ప్రయత్నం యిది·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ముఖ్యమంత్రిగారు యీ కమిటీలకు స్టాట్యుటరీ పవర్స్ యిస్తున్నారా? లేకపోతే ఓన్లీ అడ్వయిజరా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, మేము కూడ కానిస్టిట్యూట్ చేశామని వారు చెప్పారు· వారు ఏ లెన్స్‌లో కానిస్టిట్యూట్ చేశారో అనే లెన్స్‌లో మేము కానిస్టిట్యూట్ చేస్తాము· చంద్రబాబునాయుడుగారు, కన్సల్టేటివ్ కమిటీస్ అంటే ఏమిటో కూడ తెలియకుండా ప్రశ్న వేస్తే ఎట్లా Let us do this thing without any further delay. The name itself indicates that it is consultative committee.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– బాగా తెలుసు·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, కన్సల్టేటివ్ కమిటీస్ గురించి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, నేను ప్రస్తావన చేయడానికి తమరు అనుమతి ఇచ్చారు· ఇప్పటికే మూడున్నర సంవత్సరాలు అయింది ఇప్పుడు వేస్తున్నారు· సంతోషము· ప్రజాస్వామ్యములో కన్సల్టేటివ్ కమిటీస్ చాలా అవసరము· ఇంతకు ముందు వేసినవి కొన్ని నెలలే పనిచేశాయి· కాబట్టి మీద్వారా లీడర్ ఆఫ్ ది హౌస్‌ను కోరేదేమంటే, యీ కన్సల్టేటివ్ కమిటీస్ బాగా పనిచేస్తే అసెంబ్లీలో యింత పెద్ద చర్చలు చేయాలనే బాధ వుండదని నా అభిప్రాయం· ఈ కమిటీలు మధ్యలో ఆగిపోకుండా పనిచేసేట్లు చూడాలి·

శ్రీ కె· రోశయ్య.– నాయుడుగారు చెప్పిన సలహాతో నూటికి నూరు పాళ్లు ఏకీభవిస్తున్నాను·

శ్రీ డి· శివరామరాజు:– ఇదివరలో కన్సల్టేటివ్ కమిటీ వుండేది నేను అప్పర్ హౌస్‌లో వుండగా – అంతా చర్చించిన తరువాత మెజారిటీ మెంబర్స్ ఒక అభిప్రాయానికి వచ్చారు· అప్పుడు మండలి వెంకటకృష్ణారావుగారు విద్యాశాఖ మంత్రిగా వుండేవారు· మెజారిటీ ఒపీనియన్ యిది అని వారికి చెబితే, కన్సల్టేటివ్ కమిటీ అంటే తెలుసునా, మిమ్మల్ను కన్సల్ట్ చేస్తాము అన్నారు· అలాంటి కమిటీలా? ఇక పాయింటు నెంబరు 2, కమిటీలకు ఎటెండు అయ్యే సభ్యులకు టి·ఎ·, డి·ఎ·లు యిస్తారా? లేకపోతే స్వంతంగా జేబునుండి పెట్టుకోవాలా?

Mr. Speaker:- This is more consultation. ఇది అసలు కన్సల్టేషను·

శ్రీ కె· రోశయ్య: రెండవ మాటకు పాజిటివ్‌గా జవాబు చెబుతున్నాను· మొదటి మాటకు జవాబు చెప్పేదేమంటే – మీరు మండలి వెంకట కృష్ణారావుగారి తలకాయ తినివేసి ఉంటారు· మొత్తం సిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి–ఎక్కువ ప్రశ్నల ద్వారా విషయాలు

తెలుసుకోడానికి, ప్రయోజనం చేకూర్చడానికి చేస్తున్న ప్రయత్నం ఇది. ఒక నెల, రెండు నెలల కొరకు కాదు వీటిని పెట్టింది - వీళ్ళెళ్లే co-terminus.ఇంకా సంవత్సరం 9 నెలల టైము ఉంది. మన టర్మ్ ఎంతవరకు వుందో, దానితో కో-టర్మినస్‌గా వుండే దానికి ఆలోచన చేస్తున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రబాబునాయుడు:- మా రఘుమారెడ్డిగారు పార్లమెంటు మెంబరుగా ఉండి వచ్చారు. అలాగే ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిగారు కూడా పార్లమెంటు మెంబరుగా ఉండి వచ్చారు. ఇప్పుడు కన్సల్టేటివ్ కమిటీలు పెడుతున్నారు. సంతోషం. అసెంబ్లీలో మేము మ్రొక్కోసం అరవలేక పోతున్నాము. పార్లమెంటులో ఏవిధంగా మ్రొక్ సిస్టం ఉందో ఆ విధంగా ఇక్కడ కూడా మ్రొక్ సిస్టం పెట్టండి. టి.వి. లైవ్ టెలికాస్ట్ పెడితే బాగుంటుంది. అసెంబ్లీలో ఏమి జరుగుతున్నదో ప్రజలకు తెలుస్తుంది.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ప్రజలకు తెలుస్తుంది. తెలియడం మంచిదే. కాని ఇవన్నీ జాగ్రత్తగా ఆలోచించాలి. మ్రొక్ సిస్టానికి సంబంధించినంతవరకు ఇంప్రూవ్‌మెంటు చేయవలసిన అవసరం ఉందని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ మ్రొక్ సిస్టం మనకు అంత ఎఫెక్టివ్‌గా లేదనేది ఒకటి. ఇవి ఉన్నాయి. వీటిని మనం ఆలోచించి నిర్ణయం తీసుకుందాము.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: శ్రీ సయ్యద్ సజ్జత్, ఎం.ఎల్.ఎ.ను కొట్టుటను గూర్చి.

మిస్టర్ స్పీకర్:- ఉదయం జరిగిన దానిలో మధ్యాహ్నం 3 1/2 గంటలకు ఫ్లోర్ లీడర్సుతో కలిసి మాట్లాడడం జరిగింది. ఆ డెసిషను డిక్లేర్ చేస్తానని చెప్పాను. ఎంక్వయిరీ ఐ.పి.ఎస్. ఆఫీసరుతో కాకుండా సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసరుతో చేయిస్తే బాగుంటుంది. The concerned S.I. and the C.I. may be transferred. I als direct the Government to take action against the bogus passport holders and those who are over-staying here. వాటిమీద అవసర మైన యాక్షను వెంటనే తీసుకుంటే బాగుంటుంది. లేకపోతే జరిగే వర్యల గురించి మనం చూస్తున్నాము. వాటిమీద యాక్షను తీసుకోవాలని నిర్ణయం చేయడం జరిగింది.

Sri Ch. Vidyasagara Rao:- Sir, let it be 'Shall'

Mr. Speaker:- 'May' also leads to 'Shall'. It would be 'Shall' గవర్నమెంటుకు ఇక్కడినుంచి వస్తే it would be 'shall'.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరు చెప్పినటువంటి సూచనలు ఏవైతే ఉన్నాయో ఆ సూచనలను తప్పకుండా అమలుపరచడానికి ప్రయత్నం చేస్తాము.

Mr. Speaker:- Now, apology from the Member Sajjad. Whatever he said in the House is not only unparliamentary but also hurt members. It is not good on his part.

شری سید سجاد :۔ اسپیکر صاحب جو واقعات میرے ساتھ رونما ہوئے ہیں غصہ اور جذبات میں تھا ہوم منسٹر کے اگر دل لگی بات سے ٹھیس پہنچی ہے جیسے وہ نشہ میں تھے میری زبان سے نکل گیا تھا اسکے لئے میں معافی چاہتا ہوں۔

راسپیکر :۔ منسٹر صاحب کو جو بھی سجاد صاحب کہہ رہے ہیں۔

شری محمد جانی :۔ اسکے علاوہ انھوں نے ہوم منسٹر کو کہا کہ آپ کرڑپہ کے ہیں شہر میں نہیں رہنے دونگا یہ اچھی بات نہیں ہے۔

మిస్టర్ స్పీకర్:- ఉదయం ఏడ్చెతే తొలగించానో అటువంటిది రికార్డ్సులోకి రావద్దని చెబుతున్నాను· ఏది రికార్డ్సుకు పోదని చెప్పాను· మాఫీ కావాలని అడిగారు· ఉదయం జరిగిన దానితో మంత్రిప్పైన వచ్చినవి ఏవీ రికార్డ్సులోకి పోవని చెబుతున్నాను·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, అన్నీ రికార్డునుంచి తొలగించారా?

మిస్టర్ స్పీకర్:- మినిస్టరుగారిమీద ఏవైతే దుర్భాషలాడిన విషయాలు ఉన్నాయో అవి అని క్లియర్గా చెప్పాను·

1993-94 సంవత్సరానికి బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన·

(1) అభ్యర్థన నెం· XXIX పట్టణాభివృద్ధి
(2) అభ్యర్థన నెం· XLIX స్థానిక సంస్థలకు, పంచాయతీరాజ్ సంస్థలకు, నష్టపరిహారములు మరియు కేటాయింపులు·
(3) అభ్యర్థన నెం· XXXVI గ్రామీణాభివృద్ధి·

Mr. Speaker:- Satyanarayana Murthy, - initiation of the demand.

శ్రీ బి· సత్యనారాయణ మూర్తి (పరవడ).- అధ్యక్షా, పంచాయతీరాజ్, మునిసిపాలిటీ మరియు గ్రామీణాభివృద్ధి పద్దులపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· ఏ దేశమైనా, ఏ రాష్ట్రం అయినా పురోభివృద్ధి చెందాలని అనుకుంటే పల్లెసీమలు అభివృద్ధిచెందాలి· అప్పుడే ఈ దేశ పురోభివృద్ధి కాని ఆ రాష్ట్రపురోభివృద్ధి కాని ముందుకు సాగుతుంది· అయితే ప్రధాననాయకులు అంతా గాంధీజీగారి ఆశయాలతో ఉన్నాము· అంతా గాంధీజీ గారి ఆశయాలతో ఉన్నాము· గాంధీగారి సిద్ధాంతాలతో ఉన్నాము అని చెప్పుకున్నేవారు ఈ సమాజంలో ఎక్కువగా ఉన్నారు· మనదేశంలో ఈ పంచాయతీరాజ్ పరిపాలన ఉండాలి· గ్రామాలు అభివృద్ధి చెందాలి అని పంచాయతీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయాలనే దృక్పథంతో గాంధీగారు 1949 జనవరిలో తమ అభిప్రాయాన్ని తెలియజేసారు· దానిని గురించి 1957లో బలవంతరాయ్ కమిటీని, అశోక్ మెహతా కమిటీని, జి·వి·కె·రావు కమిటీని వేసి కేంద్రంలో చర్చించడం జరిగింది· అలాగే గత 15, 20 సంవత్సరాలుగా కేంద్రం అనేకమైన కమిటీలతో పంచాయతీరాజ్

వ్యవస్థ గురించి చర్చించడం జరిగింది· ముఖ్యంగా మనదేశంలో ఉన్నటువంటి రాష్ట్రాలలో కెల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ పంచాయతీరాజ్ పరిపాలనా వ్యవస్థలో మూడు మూవులు ఆరు కాయలుగా అభివృద్ధి చెందేది· ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ పంచాయతీరాజ్ సంస్థలను ఇంకా ఏవిధంగా పరిపుష్టమైన సంస్థలుగా చేయాలనే ఉద్దేశంతో మొట్టమొదటిసారిగా ఎమ్·టి· రాజు కమిటీ, తరువాత నరసింహం గారి కమిటీ, ఆ తరువాత వెంగళరావుగారి కమిటీ వేసి ఆలోచించడం జరిగింది· ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఈ పంచాయతీ రాజ్ వ్యవస్థకు ఆర్థిక పరిపుష్టి కలిగించాలి·వారికి స్వయంప్రతిపత్తి ఇచ్చినప్పుడే ఆ పంచాయతీరాజ్ వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది· కాని మనరాష్ట్రంలో గతంలో 13 సంవత్సరాలు ఎన్నికలు లేకుండా ఉన్న పరిస్థితి మీకందరికీ తెలుసు· ప్రజాస్వామ్యంలో గ్రామస్థాయినుంచి కేంద్రస్థాయి వరకు ఎక్కడైనా ప్రజాప్రతినిధులు ఉంటేనే ఆ సంస్థకు మనుగడ ఉంటుంది· ప్రజా ప్రతినిధులు లేకపోతే ఆ సంస్థలు అలాగే ఉంటాయనే విషయం తమకు తెలియనిది కాదు· తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ స్థానిక సంస్థలకు పరిపుష్టి కలుగజేయాలి· వీటిని ఇంకా పటిష్టంగా తీర్చిదిద్దాలని ఏవైతే అశోక్‌మెహతా కమిటీ సిఫార్సులు ఉన్నాయో· ఏవైతే బలవంతరాయ్ కమిటీ సిఫార్సులు ఉన్నాయో, ఏవైతే ఎమ్·టి·రాజు కమిటీ సిఫార్సులు ఉన్నాయో వాటన్నింటిని దృష్టిలో ఉంచుకొని 1987లో మండలిక వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగింది· స్థానిక సంస్థలకు పరిపాలనా పరిపుష్టి కలిగించాలి· వారికి ఆర్థిక పరిపుష్టి కలిగించాలి అనే కాకుండా పరిపాలనా వికేంద్రీకరణ కూడా జరగాలనే భావంతో ఆ రోజున మండలిక వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది· పరిపాలన సామాన్య ప్రజలకు ఎప్పుడైతే అందుబాటులో ఉంటుందో అప్పుడు మనం ప్రజలకు పరిపాలన అందించినవారం అవుతాము· ఆ భాగంలో 1985లో దీనిని ఆలోచించి 1986లో ఈ పట్టాన్ని మనం తీసుకొని రావడం జరిగింది· 1986 నుంచి 1989 వరకు కూడా అనేకసార్లు స్థానిక సంస్థల అధ్యక్షులతో, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులతో చర్చించడం జరిగింది· ఈ పంచాయతీ రాజ్ వ్యవస్థకు ఇంకా ఏవిధమైన అధికారాలు ఇవ్వవలసినవి ఉన్నాయి· దీనికి ఆర్థిక పరిపుష్టి ఏవిధంగా కలిగించాలి· ఈ సంస్థలను ఏ విధంగా పటిష్టం చేయాలనే దృక్పథంతో ప్రాంతీయ సమావేశాలు అనేకసార్లు జరిపి అధికారాలు పెంపొందించడానికి ప్రయత్నం చేయడం జరిగింది తప్ప ఎప్పుడూ స్థానిక సంస్థల హక్కులను హరించే విధంగా ఎప్పుడూ గత ఏడు సంవత్సరాలుగా చేయలేదు· ఈ రోజున భారతదేశ ప్రధానమంత్రిగా ఉన్న శ్రీ పి·వి· నరసింహారావుగారు కూడా స్థానిక సంస్థలలో పని చేసినటువంటి వ్యక్తే ఆయన ఒకప్పుడు సమితి అధ్యక్షులుగా పనిచేశారు· ఈ రోజున మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి శ్రీ కె·· విజయభాస్కరరెడ్డిగారు కూడా జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులుగా చేశారు· మన స్పీకరుగారు కూడా స్థానిక సంస్థలలో ఉన్నటువంటి వారే· అధ్యక్షా, తమరు కూడా స్థానిక సంస్థలలో ఉన్న వారేనని తెలుస్తున్నది· ఈ శాసనసభలో ఉన్నవారిలో 30% స్థానిక సంస్థలలో ఉండి వచ్చినవారే· స్థానిక సంస్థలన్నీ వారి దృష్టి కేంద్రీకరిస్తారో, ఏ స్థానిక సంస్థలైతే అభివృద్ధి చెందుతాయో, ఏ స్థానిక సంస్థలు అయితే సక్రమంగా పనిచేస్తాయో అక్కడ మనం బడ్జెటులో కేటాయించిన నిధులలో కనీసం 60% అయినా వినియోగం అవుతున్నాయి· దీనివలన ఏ రకంగా పరిపుష్టి కలుగుతుంది· శాసనసభ్యుడు, శాసనసభ్యుడుగా మెలగలేడు· మంత్రి, మంత్రిగా మెలగలేడు· సాకాని జిల్లా పరిషత్తు వ్యవస్థకు మాత్రము సరిగా ఉండే అవకాశం ఉంటుంది· పరిపాలనలో

4·30

సరిగా ఉంటే సౌలభ్యం కలుగుతుంది. పరిపాలనలో సౌలభ్యం కలగడమే దీనికి ముఖ్య కారణం. మన రాష్ట్రములో స్థానిక సంస్థలు, మునిసిపాలిటీలు, పంచాయతీరాజ్ వ్యవస్థలు ఉన్నవి. ఆవాళ 1983 సంవత్సరములో తెలుగుదేశం ప్రభుత్వము అధికారము లోనికి వచ్చినప్పుడు ఆనాడున్న జిల్లాపరిషత్తు ఛైర్మన్లు, సమితి ఛైర్మన్లు తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా ఉన్నటువంటి కాంగ్రెసుపార్టీకి చెందినటువంటివారు. ఈ సంగతి గుర్తుంచుకోవాలి. ఆ తరువాత రెండు సంవత్సరాలు మేము అధికారంలో ఉన్నప్పటికి వారి అధికారాలు ఆ రెండు సంవత్సరాలు కాపాడుకుంటూ వచ్చాము. ఆనాడు మేము ప్రణాళికా బోర్డులు ప్రవేశపెడితే – అనాడు యిప్పటి సభానాయకుడు రోశయ్యగారు ప్రణాళికా బోర్డులను వ్యతిరేకిస్తూ ఒక ఉద్యమాన్ని లేవదీశారు. ప్రణాళికా బోర్డులో సమితి అధ్యక్షులను మెంబర్లుగానే ఫీశాము. సమితులకు సంబంధించి, జిల్లా పరిషత్తులకు సంబంధించి మేము ఒక జి.ఓ. కూడా యివ్వలేదు. వారికి స్వేచ్ఛ యిచ్చాము. ఆ రకంగా ఈ ప్రభుత్వము ఆమోదించడం జరిగింది. కాని ఆ తరువాత అదృష్టమో, దురదృష్టమో కాని 1989 సంవత్సరములో కాంగ్రెసు పార్టీ అధికారంలోనికి వచ్చింది. అధికారానికి వచ్చిన ఆరు నెలలకే ముఖ్యమంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డిగారు ఒకమాట చెప్పారు. వారికి కోపము ఎందుకు వచ్చిందో మండలాల పట్ల తెలియదు. మండలాలు రద్దు చేస్తామన్నారు. ఆ తరువాత నుంచి స్థానిక సంస్థల హక్కులను ఎట్లాగు హరించాలా, ఏ ఏ అధికారాలు తీసి వేయాలి అని మనిషి యొక్క అవయవాల భాగాలను తీసివేసినట్లుగా ఆలోచన చేయడం మొదలు పెట్టారు. ఆ విధంగా మనిషిలోని అవయవాల భాగాలను తీసివేయడం మొదలు పెట్టారు. జిల్లా పరిషత్తులకు సంబంధించి, మండలాలకు సంబంధించి ట్రాన్స్ఫర్ను విషయంలో ఒక జి.ఓ. ఇస్యూ చేశారు. వీరికున్నటువంటి అధికారాలు తీసి వేశారు. యం.డి.ఓ.ల మీద, జి.డి.ఓ.ల మీద వరుసగా వీరికున్న అధికారాలు తీసివేశారు. తరువాత టీచర్ను విషయంలో తీసివేశారు. ఏదైనా అధికారుల మీద కనుక వీరికి అధికారం ఉంటే లప్పుడే పరిపాలన సరిగా జరుగుతుంది. ఈ విధంగా రాష్ట్రప్రభుత్వము ద్వంద్వ విధానం మొదలు పెట్టింది.

స్థానిక సంస్థలకున్నటువంటి అధికారాలను ఈ విధంగా హరించివేసే స్థానిక సంస్థల మనుగడకు ఎట్లాంటి ప్రమాదం ఉండదని కాంగ్రెసు ప్రభుత్వము ఎట్లాగు అనుకుంటున్నది. దీనివిషయంలో ఈ ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యము ఏమిటి? ఎట్లాగు మనుగడ జరుపుతాయో ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము ఏమిటో మనకు తెలియదు. ఆఖరికి నిరుద్యోగులుగా ఉండే వారి గురించి ఉద్యోగాల నియామకాల విషయంలో వారికి ఉపాధి కల్పించే విషయంలో ఉన్నటువంటి సెలక్షను కమిటీలకు జిల్లాపరిషత్తు ఛైర్మన్లుగా ఉంటూ వారు కమిటీలో ఉంటూ వారు మూడు మార్కులవరకు వేసే అధికారం వారికి ఉండేది. దాంట్లో వారికి డి.డి.ఓ. కలెక్టరు కూడా మెంబర్లుగా ఉండేవారు. ఆ విధముగా ఉండే స్థానిక సంస్థల విషయంలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చాక వారికున్నటువంటి హక్కులను ఈ కాంగ్రెసు ప్రభుత్వము హరించకుంటూ వస్తున్నది. దానివలన భర్తీ చేయవలసిన 14,000 మంది ఉపాధ్యాయులను నియామకము చేయకుండా పోయారు. మండలాలను రద్దుచేస్తామన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్ఠము ఎట్లాగు చేయాలా అనే విషయంలో మన రాష్ట్రములో ఎన్నో కమిటీలు వేశాము. శ్రీ వెంగళరావుగారి అధ్యక్షతన ఒక కమిటీని

వేశాము· అట్లాగే నరసింహారావుగారి అధ్యక్షతన ఒక కమిటీ వేశారు· యం జి రాజుగారి అధ్యక్షతన ఒక కమిటీనివేశారు· కాని ఏమి చేశారు? దీనిని యింకా పటిష్టమైన వ్యవస్థగా రూపుదిద్దాలని ఈ కాంగ్రెసు ప్రభుత్వము 1990 సంవత్సరము బి·పి ఆర్·విరల్ అధ్యక్షతన కమిటీని వేశారు· తమకు తెలుసు· మాకు తెలుసు· వారు యిచ్చిన రిపోర్టులోని సిఫారసులు ఏమైనాయి? కమిటీకి సంబంధించి ఏమైనా డి ఓ లు యిచ్చినారా? ఈ కాంగ్రెసు ప్రభుత్వము స్థానిక సంస్థలను నిర్వీర్యము చేయాలని చూస్తున్నది· దీనిని నాము రూపాలు లేకుండా చేయడానికి ఈ కాంగ్రెసు ప్రభుత్వము ఈ విధముగా చేస్తున్నది· ఈ కాంగ్రెసు పార్టీలో విభిన్న దృక్పథాలు, సిద్ధాంతాలు కలిగినటువంటి వారు ఉన్నాము కాంగ్రెసు పార్టీకి చెందిన శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావుగారు పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూసే ప్రభుత్వము· ప్రభుత్వమే కాదు· ఆ ప్రభుత్వం కంటే ఓఫ్ సెక్రటరీ మిన్న అని సేంట్‌మెంట్ యిచ్చారు· కర్నూలు జిల్లాకు చెందిన మన ముఖ్యమంత్రిగారు శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారి జిల్లాకు చెందిన జిల్లా పరిషత్ ఛైర్మను – శ్రీ మసాలా ఈరన్నగారు అప్పటికి ఈ విధముగా స్థానిక సంస్థల హక్కులను హరింప చూస్తే బ్రతికి బట్ట కట్టినట్లే అని అన్నారు· శ్రీ వి· హనుమంతరావుగారు పి·సి·సి· అధ్యక్షులు కాంగ్రెసు చరిత్రే వోయిందని చెప్పారు· చట్ట సభ సభ్యులు· శ్రీ నారాయణరెడ్డిగారు మండలాలు రద్దుపరిస్తే తాను సత్యాగ్రహం చేస్తానన్నారు· శ్రీ జానారెడ్డిగారు మండలాలు రద్దుచేస్తే వ్యతిరేకించుతాము అని అన్నారు· శ్రీ హరిరామ జోగయ్యగారు కూడా వ్యతిరేకిస్తామన్నారు· కాంగ్రెసు పార్టీలోని సభ్యులే అనేక రకాలుగా అనేకమైన విభిన్న దృక్పథాలు కలిగి ఆ విధముగా మాట్లాడడం స్టేట్‌మెంట్లు యివ్వడం జరిగినది· కారణం ఏదైతే – తెలుగుదేశం ప్రభుత్వం అనాడు మండలాలను ప్రవేశపెట్టింది· ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యముతో మండల వ్యవస్థను ప్రవేశ పెట్టింది· మండలాలు ప్రవేశపెట్టి వారికి చక్కటి పరిపాలన అందించాలనే ఉద్దేశ్యంతో అన్ని కోణాల నుంచి పరిశీలించి ప్రవేశపెట్టడం జరిగింది· వారికి పరిపాలన అందుబాటులో అందించడానికిగాను 300 కోట్లరూపాయలవరకు ఖర్చుపెట్టి కృషి చేయడం జరిగింది అనాడు ఆ పార్టీ· ఈనాడు ఈ కాంగ్రెసు ప్రభుత్వము ఈ స్థానిక పరిపాలన వ్యవస్థను ఏవిధముగా నిర్వీర్యం చేయాలని సంకల్పించిందో, స్థానికసంస్థల అధికారాలు ఏవిధంగా ఉన్నాయో వాటిని ఏవిధంగా హరించాలని చూస్తున్నారో, తమరికే తెలుసు· చెన్నారెడ్డిగారు వెళ్లిపోయిన తరువాత ముఖ్యమంత్రిగా శ్రీ యన్· జనార్థనరెడ్డిగారు వచ్చారు· వారు ముఖ్యమంత్రిగా వచ్చాక ఒక చక్కని సేంట్‌మెంటు యిచ్చినారు ఈ సంస్థలను పటిష్టము చేస్తాము, ఎన్నో అధికారాలు కల్పించుతాము ఎన్నో ఆశలు కల్పించారు· కాని ఆయన అధికారములోకి వచ్చిన నాలుగునెలలు తరువాత వారు తిరిగి మండలాలు తగ్గిస్తామని, వారు మొదట్లో చెప్పిన మాటను మార్చుకోవడం జరిగింది· కాని తరువాత అప్పటి పంచాయతీరాజ్ మంత్రిగారు శ్రీ జలగం ప్రసాదరావుగారు మండలాలను రద్దు పరచడం లేదు· పటిష్టపరుస్తామని ఒక సేంట్‌మెంటు యిచ్చారు· విభిన్న దృక్పథాలతో చెప్పారు·

ముగ్గురు పంచాయతీరాజ్ మినిస్టర్లు మారారు· శ్రీ డి·కె·సమరసింహారెడ్డిగారు పంచాయతీరాజ్ మినిస్టరుగా వచ్చాక – వారు ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు· అందులో సమరసింహారెడ్డిగారు, దివాకరరెడ్డిగారు, ధర్మారావుగారు ఆ సబ్ కమిటీలో

ఉన్నారు· వారు దేశం అంతా తిరిగి వచ్చారు· ఎంతో ఆశలు పెట్టారు· పంచాయత్‌రాజ్ వ్యవస్థను పటిష్టము చేస్తారనే అవగాహనతో ఉన్నాము· సమరసింహారెడ్డిగారు శాసనసభలో చట్టాన్ని తెస్తామని ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు· సబ్ కమిటీ రిపోర్టు ఫిబ్రవరిలో ప్రవేశ పెడతామని స్టేట్‌మెంటు యిచ్చినారు· కాని యిప్పుడు మార్చి 18వ తేదీ వచ్చింది· శ్రీ బి·పి· ఆర్· వితల్ కమిటీ సిఫార్సులు ఏమైనవి? శ్రీ డి·కె· సమరసింహారెడ్డిగారు సబ్ కమిటీ ఏమి చేస్తున్నది? ఈ కాంగ్రెసు ప్రభుత్వం ·

(శ్రీ కె· ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు·)

పంచాయతీరాజ్ వ్యవస్థ ఎన్నికలు నిర్వహించాలని అనుకుంటున్నదా? అనుకున్నట్టయితే పంచాయతీరాజ్ వ్యవస్థకు ఎన్నికలు ఎప్పుడు పెడతారు? కేంద్రంలో 72, 73 ఎమెండుమెంట్సు వచ్చినవి· అవి రాష్ట్రప్రభుత్వ చట్టానికి అనుగుణంగా ఉన్నవి· 1986 జిల్లాపరిషత్తుల, మండల ప్రజాపరిషత్తుల చట్టంలో రిజర్వేషన్సు కల్పించాం మేము· ఎస్సీలకు 9 శాతం ప్రాతినిధ్యం యిచ్చాము· బి·సి·లకు రిజర్వేషన్సు యిచ్చాము· ఎస్·సీ·లకు, ఎస్·టీ·లకు రిజర్వేషన్సు పెంచాము· కేంద్రానికి అనుగుణంగా
5·01 చేశాము· ఆ రకంగానే మనము కూడా ఆ రోజు ఈ రాష్ట్రప్రభుత్వం కూడా ఈ
పా· పంచాయత్ రాజ్ వ్యవస్థలకు సకాలములో ఎన్నికలు జరపాలన్నే దృక్పథంతో తక్షణమే ఆ రోజు మనము ఎన్నికలు జరుపుకున్నాము ఈ రాష్ట్రములో· కాని ఈ రోజు ఈ ఉపకమిటీ రిపోర్టు మరి ఆరు రోజుల లోపల రాలేని పక్షములో ఈ సెషన్‌లోనే మనము చట్టము పెట్టకపోతే 72వ అమెండుమెంటు ఆరు నెలలు అవుతుంది అన్ని రాష్ట్రాలు ఆమోదించాలి· అన్ని రాష్ట్రాలు ఆమోదించిన తరువాత కేంద్రములో రాష్ట్రపతి ఆమోదముద్ర పడాలి· అది వచ్చిన తరువాత మనము చట్టం చేయాలి· ఆ చట్టం అంటే ఆనాడు మన అసెంబ్లీ ఉండాలి· అంటే ఆరు నెలలు పోయిన తరువాత పెట్టుకుంటే సంవత్సర కాలం పడుతుంది ఒక చట్టాన్ని మన ప్రభుత్వం రూపొందించాలి అనుకుంటే, అంటే ఈ లెక్కన ఒక సంవత్సరం పాటు స్థానికసంస్థలకు ఎన్నికలు లేవని మన దృష్టిలో అర్థమవుతోంది· ఈ దృక్పథం మీద మొదటికే ఈ ప్రభుత్వానికి ఒక నిర్దుష్టమైన ప్రణాళిక లేదు· స్థానిక సంస్థల పైన మండలాల పైన ఒక నిర్దుష్టమైన ప్రణాళిక లేదని అర్థమవుతోంది· అందుచేత మంత్రిగారివి ఈ సమాధానాలు ముగిసే లోపలనే మీరు ఎన్నికలు పెడతారా అసలు, ఈ మండలిక వ్యవస్థను కొనసాగిస్తారా లేదా, లేదూ ఈ మండలిక వ్యవస్థను రద్దు పరచి గతములో మాదిరిగానే 100 గ్రామాలను ఒక దగ్గరనే పొండిరా నాయనా మరి పరిపాలన వికేంద్రీకరణ లేదు, సామాన్య ప్రజానీకం పరిపాలన తెలుసుకోకూడదు· తెలుసుకుంటే మాలాంటి వారికి ఇబ్బంది అని చెప్పేసి మరల గతములో మాదిరిగానే సమితులు కొనసాగిస్తారా? ఈ రెండూ కూడా ఈ సెషన్‌లోనే తెలియపరచాలి· ఎందుచేతనంటే గ్రామాలలో పరిపాలన లేదు· మనము ఏదో ఇక్కడ అసెంబ్లీలో చట్టాలు చేసేవారమే కాని వాటిని అమలుపరచేది స్థానిక సంస్థలు· మనకి తెలుసు· ఒక్క రెండు డిమాండ్సు మినహా–ఇరిగేషన్‌లో, ఒక పార్ట్, ఒక ఎలక్ట్రిసిటీ డిమాండు మినహా ప్రతి ఒక్క డిమాండు ఏదయినే మనము ఈ సభలో ఆమోదిస్తున్నామో ఆ ప్రతి ఒక్క పద్దు కూడా స్థానిక సంస్థల ద్వారా పరిపాలన చేయవలసిందే· ప్రతి ఒక్క రూపాయి కూడా స్థానిక సంస్థలే వాటిని ఖర్చు చేయాలి· వాటిని సకాలములో సరిగా

ప్రజలకు అందింపజేయాలి అంటే మన ప్రభుత్వం ఈ రాష్ట్రం ప్రజా ప్రతినిధులకు విలువ ఇవ్వదు అన్న మాట· పరిపాలన అంతా కూడా అధికారులచేతే జరగాలి· 1100 మండలాలు స్పెషల్ ఆఫీసర్స్ చేతిలో ఉంటే, 22 జిల్లా ప్రజాపరిషత్తులు కలక్టర్ల చేతిలో ఉంటే పరిపాలన ఈ రాష్ట్రములో ఎక్కడ ఉందని అడుగుతున్నారు· అంటే ప్రజాస్వామ్యం మీద కాంగ్రెసు పార్టీకి నమ్మకం లేదన్నమాట· అంటే పరిపాలన మీద, దక్షత మీద, నాయకుల మీద ఈ పార్టీకి, ఈ ప్రభుత్వానికి ఒక అవగాహన లేదు· అందుచేత మంత్రిగారిని నేను ఈ డిమాండ్స్‌ద్వారా కోరేది మండలిక వ్యవస్థను మాత్రమే మీరు కొనసాగించాలి· కొనసాగించ లేని పక్షములో మీరు ఏ పద్ధతులలో కొనసాగించలేకపోతున్నారు, ఎందుకు కొనసాగించలేక పోతున్నారు అనేది ఈ సమావేశములో తెలియపరచాలి· రెండోది, ఎన్నికలు, నిర్దుష్టముగా మీరు మేలో ఎన్నికలు జరుపుతామని చెప్పి హైకోర్టులో ఒప్పుకోవడం జరిగింది· అందుచేత మేలో ఎన్నికలు దృష్టిలో అనుకుంటే ఈ సభలోనే ఒక చట్టం రావలసి ఉంది· ఆ చట్టాన్ని మీరు కేంద్రప్రభుత్వానికి అనుగుణ్యంగా తీసుకొని రావలసి ఉంది· అందుచేత మంత్రిగారిని, ఆ చట్టం కూడా ఈ సభలో తీసుకొని రాలేదు కనుక నిర్దుష్టముగా ఈ సభలోనే వారిని తెలియపరచవలసిందిగా కోరుతున్నాను· ఈ రోజు స్థానిక సంస్థలలో పరిపాలన ఎలా ఉంది అంటే వారికి పరిపుష్టి కావాలి, ఏ స్థానిక సంస్థలకు అయినా సరే నిధులు కావాలి· ఆ నిధులు ఇవ్వని పక్షములో మనము పరిపాలన చేయలేము· మరి ప్లానింగు బోర్డులు పెట్టినప్పుడు ఇవి స్థానిక సంస్థల మీద రుద్దవలసిన అవసరం కాంగ్రెస్‌పార్టీ ఈ రోజు కమిటీలు పెట్టింది· అంటే స్థానిక సంస్థలు ప్రక్కకు పోయినాయనా? ఈ మండల ప్రజా పరిషత్తు, జిల్లా ప్రజాపరిషత్తు చట్టాలు మనము అక్కరలేదని అంటే ఈ నిధులు లెక్క లేకుండా పోవలసిందేనా? ఉదాహరణకు మన మంత్రిగారు సమరసింహారెడ్డిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు· ఈ రోజు స్థానిక సంస్థలలో డబ్బులు అన్నీ కూడా అవినీతిమయం అవుతున్నాయని· అవినీతిమయం ఎందుకు అవుతున్నాయి? కారణం ప్రజాప్రతినిధులు లేక పోవడమే, దేనికయినా కంట్రోలు కావాలి· ఏ అధికారి పైన కూడా జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజాపరిషత్తు అధికార్ల పైన శాసనసభ్యులకు హక్కులు లేవు· మంత్రిగారు ఉన్నారు అంటే 1100 మండలాలు వారు చూడలేరు· అంటే అధికారుల చేతిలోనే ఉంటే అవినీతి మయం అవకాశాలే ఆ నిధులు ప్రజలకు ఎక్కడ పెడతాయని నేను అడుగుతున్నాను· అందు చేత మంత్రిగారిని కోరేది ఈ ప్రజాస్వామ్యములో వీటికి కూడా కాస్త వెలువలను ఇచ్చి తక్షణమే ఎన్నికలు జరిపించాలని చెపుతున్నాను· ఇప్పుడు జిల్లా ప్రజాపరిషత్తులు ఏ పరిస్థితిలో ఉన్నాయి· ఏ జిల్లా ప్రజా పరిషత్తుకు కూడా ఆర్థిక పరిపుష్టి సరిగా లేదు· వారికి నాలుగైదు గ్రాంట్లు మాత్రమే వెడుతున్నాయి· అవి అన్నీ వారి జీతాలకే సరిపోతున్నాయి· మనము రోడ్ల నిర్వహణకు, ఒకసారి మన జనార్థనరెడ్డిగారి బ్రిముల్లో రు·66 కోట్లు ఎంతో ఈ రాష్ట్రములో ఇచ్చారు· ఇది మీనవా ఈ రోడ్లకొరకు మూడేళ్లలో మనము ఎటువంటి మామూలుగా సంవత్సరం ఇచ్చే గ్రాంటు మీనవా ప్రత్యేకమైన గ్రాంటు జిల్లా ప్రజాపరిషత్తులకు ఇవ్వలేకపోయాము· మనము ఇచ్చేటటువంటిది మెయింటినెన్స్ గ్రాంటు, అది కేవలం వారి జీతభత్యాలు, యంత్రాల మరమ్మత్తులకు మాత్రమే సరిపోతోంది· రెండోది, ఎమ్·ఎన్·పి· గ్రాంటు · రు· 6 కోట్లు మాత్రమే వారు కేటాయించారు·

ర 6 కోట్లు అంటే జిల్లాకు రు. 30 లక్షలు కూడా లేకపోతే మంచినీటి సమస్య ఎక్కడ దురొస్తుంటాము? అంటే జిల్లా ప్రజాపరిషత్తులో మంచినీటి సమస్య ఎలా తీరుస్తారు? దయితే డ్రాట్‌లో ఇచ్చిన గ్రాంటు మినహా వేరే ఎమ్.ఎన్.పి. గ్రాంటు కనపడలేదు. యితే మినిస్టరుగారిని కోరేది, ఈ నిధులు అన్నీ కూడా మనము – ఉదాహరణకు పుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వములో కూడా, అయితే మీరు అడుగుతారు నిధుల రించి ఆలోచించారా అని – తప్పకుండా ఆలోచించడం, అది ఆలోచించబట్టే ఆనాడు ఎంటర్ టైన్‌మెంట్ టాక్స్ కేవలం పంచాయత్‌లకే వోయింది. దానికి కూడా కొంత మండలాలకు ర్ పెట్టాము. ఆ రకంగానే అనేకమైనటువంటివి సోషల్ ఫారెస్ట్రీ. ఫిషరీస్ కూడా ఇవన్నీ కూడా జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజాపరిషత్తు చట్ట పరిధిలో పెట్టి వారి ఆర్థిక రిపుష్టి పెంచుకోమని చెప్పడం జరిగింది. కాని మరి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దయినా కొన్ని స్థానిక సంస్థలకు ఆర్థిక పరిపుష్టి పెంచుకోవడం కొరకు కొన్ని ర్గాలు అన్వేషింపవలసి ఉంది. ఎందుకంటే గతములో జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజాపరిషత్తులలో ఎన్.ఆర్.ఇ.పి. ఆర్.ఎల్.ఇ.జి.పి. కేంద్రప్రభుత్వం నిధులతో కొంత డ్డు మెరుగుపరచుకొనే అవకాశం ఉండేది. మరి జవహర్ రోజ్‌గార్ యోజన వచ్చిన రువాత గ్రామస్థాయిలోకి రు. 110 కోట్లు పెడితే కేవలం జిల్లా ప్రజాపరిషత్తులకు శాతం మొత్తంమీద రు. 45 కోట్లు పెడుతోంది. అంటే జిల్లా ప్రజాపరిషత్తులకు . 45 కోట్లు వస్తే మండల ప్రజాపరిషత్తులకు అసలు నిధులే లేవు. అంటే ఈ లెక్కన మండల ప్రజాపరిషత్తులలో ఉన్న రోడ్లు అన్నీ అధ్వాన్న స్థితిలోనే ఉన్నాయి. మరి ఇది డా మనం ఆలోచించాలి. మండల ప్రజాపరిషత్తులకు నిధులు మొత్తం ఇచ్చేది ఒక పెర్ పటా ఇన్‌కమ్ రు. 5 మాత్రమే. ఈ పెర్ క్షేపిటా ఇన్‌కమ్ రు. 5 మినహా మండల ప్రజా రిషత్తులకు ఇతర ఆదాయాలు వచ్చే అవకాశం ఏమాత్రం లేదు. దీనిపైన గతములో డయితే రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ మీద వచ్చే నిధులు కూడా మండల ప్రజాపరిషత్తులకు వ్వాలని చెప్పి అనుకున్నాము. ఆ రకంగా మండల ప్రజాపరిషత్తుల గురించి మంత్రిగారు లోచించాలి. జిల్లా ప్రజాపరిషత్తులలో ముఖ్యంగా ఈ నిధుల కొరత వల్ల చాలా ఇబ్బంది గుతున్నారు. ఈ ఎన్.ఆర్.ఇ.పి. ఆర్.ఎల్.ఇ.జి.పి. లేకపోవడం వల్ల జిల్లా ప్రజా రిషత్తులకు కూడా స్పెక్ట్రిక నిధి ఏర్పరచవలసి ఉంది. ప్రభుత్వం నుంచి కొంత, 40 తం అయినా సరే బడ్జెట్‌లో స్థానిక సంస్థలకు కేటాయించాలి. క్షేటాయించగలిగిన నాడు జిల్లా ప్రజాపరిషత్తులు మనుగడ సాధిస్తాయని మనవిచేస్తున్నాను. అందుచేత మంత్రి గారిని కోరేది నిత్యం ఇచ్చే మాదరిగా కాకుండా ప్రత్యేకంగా జిల్లా ప్రజాపరిషత్తులకు కొంత నిధులు కేటాయించమని కోరుతున్నాను. మండల ప్రజాపరిషత్తుల పరిధిలో మండల ధ్యక్షులకు కొన్ని అధికారాలు ఇచ్చాము. ఆ మండల ప్రజాపరిషత్తు అధ్యక్షుడు ఆ మండలములో సోషల్ వెల్ఫేర్ అధ్యక్షుడుగా ఆయన్నే పెట్టాము. అదే రకంగా ఆ మండలములో ఉన్నటువంటి సోషల్ ఫారెస్ట్రీకి కూడా ఆయన్నే అధ్యక్షులుగా పెట్టాము. లాగమండల స్థాయిలో అధికారాలు పెంచాము. ఈ రోజు మండల స్థాయిలో ఏ కమిటీలు వు. మండల్ స్థాయిలో అసలు రెవ్యూ అనేది లేకుండా వోయింది. స్పెషల్ ఆఫీసర్స్‌నే శారు. అంటే 3 మండలాలకు, 4 మండలాలకు ఒక స్పెషల్ ఆఫీసర్. ఎక్కడో జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉన్నటువంటి స్పెషల్ ఆఫీసర్ 4 మండలాలలో రెవ్యూ లేయాలంటే

ఒక మండలాధ్యక్షుడు పరిపాలించలేని రోజులలో 4 మండలాలకు ఒక స్పెషల్ ఆఫీసర్ పరిపాలన చేయడం అది ఎంత సాధ్యమవుతుంది? కలెక్టరును తీసుకున్నట్లయితే ఆయన అనేక కార్పొరేషన్లకు ఛైర్మన్‌గాను మునిసిపల్ కార్పొరేషన్లకు స్పెషల్ ఆఫీసర్‌గాను వుంటున్నారు. ఐ.టి.డి.ఎ. ఛైర్మన్‌గా కూడా వుంటున్నారు. ఈ విధంగా విస్తృత అధికారాలతో జిల్లా పరిషత్తుల విషయం పట్టని పరిస్థితిలో జిల్లా కలెక్టర్ వున్నారు. ఈ యొక్క జిల్లా ప్రజాపరిషత్తుల విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించి, నిధులను పెంచవలసిందిగా కోరుతున్నాను.

గ్రామ పంచాయతీల కాలపరిమితి మార్చి 31తో పూర్తి కానున్నది. మంత్రిగారు ఒకమాట అన్నారు. కాలపరిమితి అయిపోయింది కాబట్టి మండల, జిల్లాప్రజా పరిషత్తులకు స్పెషల్ ఆఫీసర్లను నియామకం చేయడం జరిగిందని వారన్నారు. పంచాయతీలకు కూడా స్పెషల్ ఆఫీసర్లను వేస్తారేమోనని నాకు భయం వేస్తోంది. ఇన్ని గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను వేసినట్లయితే మనం ఎవరం గ్రామాలకు వెళ్లే అవసరం లేదు. ఏ అధికారి ఎక్కడ ఉన్నారో, గ్రామాలలో ఏమి జరుగుతోందో తెలిసే పరిస్థితి ఉండదు. మంత్రిగారు గ్రామపంచాయతీ సర్పంచుల కాలపరిమితి, అధికారాలను పొడిగిస్తారా అని అడుగుతున్నాను. గతంలో లాగా కాదు. ఇప్పుడు కేంద్రం యిచ్చే జవహర్ రోజ్‌గార్ నిధులు ఉన్నాయి. వాటిని ప్రతి సంవత్సరం నిర్దుష్టంగా ఖర్చు చేయవలసి వుంటుంది. వీటిని ఖర్చు చేయాలంటే గ్రామపంచాయతీ సర్పంచులు తప్పనిసరిగా వుండాలి. కొన్ని రోజులలోనే గ్రామ సర్పంచుల పదవీకాలం పూర్తవుతుందని అంటున్నారు. వీరి కాలపరిమితి పొడిగిస్తారా లేదా? సర్పంచ్ ఏ పార్టీకి చెందిన వాడినా, ప్రజా ప్రతినిధులు కానివ్వండి. అధికారులు కానివ్వండి. ఎవరు పోయినా గ్రామ పెద్దగా రిసీవ్ చేసుకొని, తగు సలహాలను యిస్తారు. అటువంటిది జీవో. నం. 696/33/2/4 ద్వారా ప్రత్యేకాధికారికి గ్రామపంచాయతీ సర్పంచ్‌ల మీద అధికారాలను యిచ్చారు. క్రింది స్థాయిలో కూడా ప్రజాప్రతినిధుల హక్కులను హరించే పరిస్థితి ఏర్పడింది. సర్పంచ్‌ల అధికార స్థాయిని గుర్తించి ఆఫీసర్‌ను విత్‌డ్రా చేయవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా గ్రామపంచాయతీ అధ్యక్షుని పదవీకాలం పొడిగించవలసిందిగా మరలా విజ్ఞప్తి చేస్తున్నాను.

గ్రామపంచాయతీలకు ఎన్నికలు పెట్టే విషయంలో కొన్ని సలహాలను యివ్వదలచుకున్నాను. గ్రామపంచాయతీలకు ప్రత్యక్ష ఎన్నికలు వున్నంతకాలం గ్రామాలు ప్రశాంతంగా వున్నాయి. పరోక్ష ఎన్నికల విధానంలో గ్రామాలలో పోట్లాటలు, వైషమ్యాలు తలెత్తే అవకాశాలు వున్నాయి. అందువలన గ్రామపంచాయతీలు, మండల ప్రజాపరిషత్తులకు, ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని ప్రవేశపెట్టవలసిందిగా, పరోక్ష ఎన్నికల విధానాన్ని గురించి మరచిపోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామాలను నాశనం చేయవద్దని, తగాదాలను పెంచవద్దని కోరుతున్నాను.

(బెల్)

గ్రామ పంచాయతీలకు ఆర్థిక పరిస్థితిని పెంపొందించే విషయం కూడా ప్రభుత్వం ఆలోచించవలసి వుంటుంది. జవహర్ రోజ్‌గార్ ఒక్కటే సరిపోదు. గ్రామస్థాయిలో పంచాయతీ అధ్యక్షుల అధికార పరిధిని పెంచవలసి వుంటుంది. గ్రామపంచాయతీలకు

పోరంబోకు భూములను యిస్తున్నాము· మండల రెవిన్యూ అధికారి (యం·ఆర్·ఓ) కి మాత్రమే అధికారం వుండే తప్ప, ఆ అధికారాన్ని సర్పంచ్‌కి దాఖలు చేయబడదు· సర్పంచ్‌కి ఒక్క రూపాయి ఖర్చు పెట్టే అధికారం లేదా ఒక్క సెంటు భూమి యిచ్చే అధికారం కూడా లేకుండా వుంది· పటిష్టమైన చట్టాలను చేసి పోరంబోకు భూములపై అధికారాన్ని గ్రామ పంచాయతీల హ్యాండోవర్ చేయవలసిందిగా కోరుతున్నాను·

అధ్యక్షా, పంచాయతీ రాజ్ ఛాంబర్ ఒకటి వుంది· ఒక కమిటీ కూడా వుంది· ఆ ఛాంబర్ ఏ పరిస్థితిలో ఉంది· జీతాలు యివ్వలేని పరిస్థితిలో ఆ ఛాంబర్ అప్పులకు పడుతోంది· తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో ఆ ఛాంబర్‌కు శ్రీ యస్·టి· రామారావుగారు రూ· 80 లక్షలు యివ్వగా అందులో రూ·12 లక్షలు జీతాలకు సరిపోయింది· ఆ ఛాంబర్ యొక్క ప్రాధాన్యతను పెంచాలని మా ప్రభుత్వ కాలంలో ఆలోచించడం జరిగింది· పంచాయతీ రాజ్ ఛాంబర్‌ను పటిష్టం చేయాలంటే మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్తుల సెక్రటరీ, సూపర్వైజర్, రిజిస్ట్రార్స్, ఈ ఛాంబర్ ద్వారానే కొనాలని నిర్దుష్టంగా జీవో యిచ్చాము· ఈనాడు ఎన్నో మండల, జిల్లా ప్రజాపరిషత్తులు ఆ ఛాంబర్స్ ద్వారా సూపర్స్, రిజిస్ట్రార్స్ కొంటున్నారా? 90 శాతం మంది ఆ ఛాంబర్స్ ద్వారా తీసుకోవడం లేదు· దానికి చెందు కారణాలు ఉన్నాయి· ఈ ఛాంబర్‌కు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ లేక సకాలంలో సెక్రటరీ సూపర్వైజ్, రిజిస్ట్రార్స్ అందించలేకపోతున్నారు· దాన్ని ఆసరాగా తీసుకొని యం·డి·వో·లు· ఇ·డి·వోలు, వారు సకాలంలో యివ్వడం లేదనే కారణం చూపుతూ, పిడిగా కొంటున్నారు·ఈ ఛాంబర్‌కు ప్రత్యేకంగా కొన్ని నిధులను కేటాయించి, పటిష్టం చేయవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను· కేవలం ఫర్నిచర్, సెక్రటరీ కోసం మాత్రమే ఈ పంచాయతీరాజ్ ఛాంబర్ వున్నది అనుకోకుండా ప్రజా ప్రతినిధులకు ఒక పుడియాగా కూడా యిది వ్యవహరించే విధంగా రూపొందించాలి· పంచాయతీరాజ్ వ్యవస్థలోకు టి·వో·లు, అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన సూచనలు, నిర్ణయాలు తీసుకొని ఛాంబర్ వుండాలనేది మీడియాగా ఛాంబర్ వుండే విధంగా పటిష్టం చేయవలసిందిగా, తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

మండల ప్రజాపరిషత్తులలో/జిల్లా ప్రజా పరిషత్తులలో, గ్రామ పంచాయతీలలో మినరల్‌సెస్ అనేది ఒకటి వుంది· ఆ మినరల్‌సెస్ కూడా వారికి సకాలంలో అందడం లేదు· కారణం ఎ·డి·, మైన్స్, కలెక్ట్ చేయడు· పంచాయతీలకు ఆయన ద్వారా రావలసి వుంటుంది· పంచాయతీలకు మినరల్‌సెస్ సకాలంలో వచ్చే విధంగా చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను· విశాఖపట్నంలో కోటిరూపాయలు రావలసి వున్నది· విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ వారే రూ·80 లక్షలు సెస్ జిల్లా ప్రజాపరిషత్తుకు కట్టవలసి వున్నది· స్టీల్ ప్లాంటే, అంతేకాకుండా పెద్ద పెద్ద కర్మాగారాల వాళ్ళు కూడా మినరల్ సెస్ కట్టడం లేదు·

పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన నిధులను ఒకే అధికారి ఖర్చు చేస్తారు· ఇద్దరు మంత్రులు ఎందుకు అని అడుగుతున్నాను· మాకు చాలా కన్‌ఫ్యూజన్‌గా ఉంది· కేవలం రాజకీయ ఉపాధికోసం ఈ విధంగా రెండు శాఖలు చేశారు· రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్ ఒకే మంత్రి అధీనంలో వుంటేనే కోఆర్డినేషన్ వుంటుంది· ఛీఫ్

ఇంజనీర్, పంచాయతీరాజ్ మంత్రిగారి అధీనంలో వుంటారు. నిధులు మాత్రం గ్రామీణ డెవలప్‌మెంట్‌కు సంబంధించినట్టివి. ఏదైనా జరిగితే ఇద్దరు మంత్రులలో ఎవరు బాధ్యత వహిస్తారు? ఈ యొక్క ద్వంద్వ విధానం వద్దు. ఇందువల్ల పరిపాలనలో స్తంభన ఏర్పడుతుంది. ఈ రెండు శాఖలకు సంబంధించి ఒకే ప్రిన్సిపల్ సెక్రటరీ, ఒకే చీఫ్ ఇంజనీర్, ఒకే డిడివో వున్నారు. ఎందుకు వేరే మంత్రిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టించో చెప్పవలసి వున్నది.

గ్రామీణాభివృద్ధిలో రెండు విషయాలు వున్నాయి. ఈనాడు యు డి వో డి.డి.వో.ల మీద పి.డి. అజమాయిషీ చేస్తున్నారు. గ్రామీణాభివృద్ధి ఫండ్‌మీద పి.డి గారికి అజమాయిషీ వున్నందున డి.డి.వో.లకు, యం.డి.వో.లకు తగినంత ప్రాముఖ్యత లేకుండా పోయింది. ఈ ఫండ్‌ను ఖర్చుపెట్టే తీరులో అవకతవకలు జరిగినప్పుడు అటువంటి అధికారులను సస్పెండ్ చేసే హక్కు కూడా పి.డి.గారే తీసుకుంటున్నారు. ఆ అధికారాన్ని డి.డి.వో. యం.డి.వో. లకు యివ్వవలసిందిగా కోరుతున్నాను. చట్టబద్ధమైన అధికారాలు మండల ప్రజాపరిషత్తులకు లేకపోవడంవల్ల వారు అధికారాన్ని చెలాయిస్తున్నారు.

గ్రామీణాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 'ప్రసూతి పథకం' అనే దాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దాన్ని పటిష్టం చేయడానికి నిధులను పెంచవలసిందిగా కోరుతున్నాను. ఎ,బి,సి. అంటూ సెంటర్స్‌ను పెట్టి కొన్ని మండలాలకు 5 మందికి, 10 మందికి యిస్తూ వుంటే గ్రామాలలో తగాదాలు వస్తున్నాయి. అర్హులు అయినవారు చాలా మంది వుంటున్నారు. ఎంతమంది నిరుపేదలు వుంటున్నారో, వారందరికీ ప్రసూతి సౌకర్యం యిస్తే, ఉపాధిని కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా చట్టం మార్చవలసిందిగా కోరుతున్నాను. గ్రామీణాభివృద్ధి సంస్థ ఫండ్స్ ఖర్చుపెట్టే విషయంలో శాసనసభ్యులు గవర్నింగ్ బాడీలో సభ్యులుగా వుంటున్నారు. డి.ఆర్.డి.ఎ. బడ్జెట్ ఆమోదించే వరకు అది పరిమితమై పోతున్నది. పరిపాలన, లబ్ధిదారుల ఎంపిక, గ్రామాల డేటాయింపు, పథకాల ఎంపిక, షీటితో శాసనసభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు బాధ్యత లేకుండా వుంటున్నది. గవర్నింగ్ బాడీలో గ్రామాలను ఎంపిక చేసే పద్ధతిలో వీరు సభ్యులుగా వుండడం ఎందుకు? డి.ఆర్.డి.ఎ., గవర్నింగ్ బాడీ పటిష్టం చేయవలసిందిగా కోరుతున్నాను.

మునిసిపాలిటీలలో సుమారు 112మంది స్పెషల్ ఆఫీసర్స్ ఉన్నారు. స్థానిక సంస్థలు 5-20 ఏమాదిరిగా ఉన్నాయో మునిసిపాలిటీలూ అదేమాదిరిగా ఉన్నాయి. మునిసిపాలిటీలలో స్పెషల్ ఆఫీసర్లు వున్నారు కాని వారు వార్డుల అభివృద్ధికొరకు గానీ, పారిశుధ్యం కొరకుగానీ శ్రద్ధ వహించకపోవడం మూలంగా అనేకప్రాంతాలలో అతిసార వ్యాధి ప్రబలుతోంది. ఉదాహరణకు మా జిల్లాలో ఉన్న భీమునిపట్నం మునిసిపాలిటీలో అతిసార వ్యాధివల్ల 39 మంది చనిపోయారు. అదేవిధంగా అనకాపల్లి మునిసిపాలిటీలో 10మంది చనిపోయారు. మునిసిపాలిటీలలో వున్న ప్రత్యేకాధికారులు వుండడమేకాని వారు ఏమీ పట్టించుకోవడం లేదు. అయితే మునిసిపాలిటీలలో నిధుల కొరత ఉందని చెపుతున్నారు. అందువల్ల నేను మనవిచేసేది ఏమిటంటే మునిసిపాలిటీలలో వసూలయ్యే ప్రొఫెషనల్ టాక్స్, ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్, అదేవిధంగా రోడ్ టాక్స్ – ఈ మూడు రకాల టాక్స్‌లద్వారా వసూలయ్యే డబ్బును నూటికి నూరుపాళ్లు మునిసిపాలిటీలకే ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను...

ఛైర్మన్:- సత్యనారాయణగారూ, మీకు మంచి ఫ్యూచర్ ఉంది· వెరీ తాలూకు ఆర్డర్‌ను ఒదే చేయండి··

శ్రీ టి· సత్యనారాయణమూర్తి:- ముగిస్తున్నాను అధ్యక్షా, నేను కోరేది మునిసిపాలిటీలలో వసూలయ్యే మూడు రకాల పన్నుల్ని నూటికి నూరుపాళ్లు వాటికే ఇచ్చి పరిస్థితులు మెరుగుపడేట్టు చూడండి· ఇక మరొక విషయం ఏమిటంటే కొన్ని పంచాయతీలను మునిసిపాలిటీలలో విలీనం చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయింటున్నారు· అయితే కొందరు కోర్టుకు వెళ్ళారు· కొందరు కోర్టుకు వెళ్లలేదు· మా అనకాపల్లి మునిసిపాలిటీలోనే 11 పంచాయతీలు ఉన్నాయి· అవీ అటు పంచాయతీలు కావు, ఇటు మునిసిపాలిటీలు కావు· గాజువాక మునిసిపాలిటీలలో 3 పంచాయతీలు ఉన్నాయి· అట్లాగే భీమునిపట్నం మునిసిపాలిటీలో రెండు పంచాయతీలు ఉన్నాయి· నేను మనవిచేసేది ఈ విషయాన్ని సమీక్షించి పంచాయతీలకు స్వేచ్ఛ ఇవ్వాలని కోరుతున్నాను· ఇక విశాఖపట్నం కార్పొరేషన్ విషయం [illegible]స్తానం· విశాఖపట్నం భారతదేశంలోనే ఒక మహానగరంగా రూపుదిద్దుకొంటున్నది· [illegible] తెలుగుదేశం ప్రభుత్వం ఉండగా ఓ·డి·ఎ· ఫండ్స్ తెచ్చాము· ఆ ఫండ్స్‌ను [illegible] మరలా ఈ ప్రభుత్వం ఒక్క పైసా కూడా కేటాయించలేదు· అందువల్ల [illegible] కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధిని కేటాయించి నగరాన్ని అభివృద్ధి చేయవలసిన [illegible]· ఇక రెండవది ఏమిటంటే విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో మంచినీటి [illegible] ప్రభుత్వంలో తీవ్రతరం కానున్నది· ఈ రోజు ఉన్నటువంటి మేఘాద్రిగెడ్డగాని, [illegible] చాలదు· ఎందుకంటే విశాఖపట్నం నగరం పదింతలు పెరిగిపోతోంది· విశాఖపట్నంలో కర్మాగారాలు పెరిగిపోతున్నాయి· భవిష్యత్తులో థర్మల్ పవర్ ప్లాంట్ ఉంటోంది· సుమారు 100 కోట్లతో పరిశ్రమలు వస్తున్నాయి· అందువల్ల ప్రభుత్వము [illegible] ఒక సూపర్ ప్లాన్ వేసి విశాఖ మునిసిపల్ కార్పొరేషన్‌లో మంచినీటి సమస్యను [illegible] తీర్చకపోతే మంత్రిగారు దీనిగురించి ఈ సభలో హామీ ఇవ్వకపోతే భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉన్నది పరిస్థితి ఉంది· అందువల్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి [illegible] మునిసిపల్ కార్పొరేషన్ నిధులను పెంచాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చిన [illegible] ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఎ· కోదండరెడ్డి:- అధ్యక్షా, మునిసిపల్ పరిపాలనా శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన పద్దులపై కొన్ని విషయాలు మీద్వారా మనవిచేయదలచుకొన్నాను· శాసనసభ మొదలైనప్పటినుంచీ ప్రతిసారీ ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ, కాంగ్రెసు పార్టీ 1989లో అధికారానికి వచ్చిన తరువాత - ఈ మూడుసంవత్సరాల నుంచి ఏమీ చేసిందని ప్రశ్నించడం జరుగుతోంది· నాకంటే ముందు మాట్లాడిన గౌరవ సభ్యుడు కూడా ప్రశ్నించడం జరిగింది· పంచాయతీరాజ్ వ్యవస్థగురించిగానీ, మునిసిపాలిటీల గురించి గానీ ఒక్కమాట మీతో మనవిచేయదలచుకొన్నాను· పంచాయతీరాజ్ ఎన్నికలుగానీ, మునిసిపాలిటీల ఎన్నికలుగానీ సక్రమంగా 5 సంవత్సరాలకు ఒకసారి జరగాలి, క్రింద గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయివరకూ అభివృద్ధి జరగాలనేది దృష్టిలో పెట్టుకొని దివంగత నాయకుడు రాజీవ్‌గాంధీగారు ఒక సమగ్రమైన నగర పాలిక బిల్లును తీసుకురావడం జరిగింది· అయినే మీకు గుర్తుండే ఉంటుంది· ఆనాడు ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ మద్దతు పలికిన షి·పి·సింగ్‌గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు నగర పాలిక బిల్లు పార్లమెంటులో వచ్చినప్పుడు అది పాస్‌కాకుండా అడ్డు తగలడం

జరిగింది. అయినా తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, వి.పి.నరసింహారావుగారు ప్రధానమంత్రి అయిన తరువాత ఈ సమగ్రమైన చిత్రపటం మదింపుచేయడం జరిగింది దానివల్ల సత్ఫలితాలు వస్తాయన్న నమ్మకం మాకు ఉంది. 1983లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. 1981లో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరిగాయి. 1983 కంటే ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్ నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరచడానికి – రోడ్లు వెడల్పు చేయడానికిగానీ, విద్యుత్ దీపాలు ఏర్పాటుచేయడానికి గానీ, పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత డ్రైనేజీని మార్చి పెద్ద డ్రైనేజీను ఏర్పాటుచేయడానికిగానీ ప్రయత్నాలు ఏమీ జరిగింది. కానీ దురదృష్టవశాత్తూ 1983లో ఆంధ్రరాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగింది. ఎన్.టి.రామారావుగారు అంటే నాకు చాలా గౌరవం. కానీ ఆయన ముఖ్యమంత్రిగా అయిన తరువాత, ఆ పార్టీకి పెడిన మేనిఫెస్టోలను గానీ, శాసనసభ్యులకు గానీ, అప్పుడప్పుడే అధికారంలోకి వచ్చారు కాబట్టి ఎత్సాహం ఉండింది కాని అనుభవం లేకపోవడం వల్ల దాదాపు 7 సంవత్సరాల పాటు ఆంధ్రరాష్ట్రం అన్ని రంగాలలోనూ వెనకబడిపోయింది. అభివృద్ధిలో హైదరాబాదు నగరం కూడా చాలా వెనకబడిపోవడమేకాకుండా అనేకసమస్యలు పేరుకుపోవడంవల్ల -ముఖ్యంగా ట్రాఫిక్ మంచినీటి సమస్యగానీ ఇలా అనేక సమస్యలు పేరుకుపోయాయి. 1989లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేసరికి అనేక సమస్యలు పెరుకుపోయాయి. వేను ఒక్క విషయం మీకు గుర్తుచేస్తున్నాను. 1986లో హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరిగిన తరువాత తెలుగుదేశం పార్టీ, ఎం.ఐ.ఎం. పార్టీ కలిసి కార్పొరేషన్‌లో మునిసిపాలిటీ జరిగింది. అనాడు ఎం.ఐ.ఎం. పార్టీకి చెందిన మేయరు కనులు జరగడం లేదు సోడ్ బాగాలేవు. నీళ్లు లేవు. డ్రెయినేజీ సరిగా లేదని ఎన్నోమార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకొన్నారు. కాని ఎన్నడూ ప్రభుత్వం పట్టించుకోలేదు. నరూపాయలు ఇవ్వలేదు. చివరకు వధిలేక నగరానికి చెందిన మేయరు, ప్రథమ పౌరుడు చార్మినార్ దగ్గర సత్యాగ్రహం చేయడం జరిగింది. తెలుగుదేశం హాములో, ఎన్.టి.ఆర్. గారు ముఖ్యమంత్రిగా ఉన్నరోజులలో అలా జరిగిందంటే పరిస్థితి ఎంత అధ్వాన్నమైపోయిందో మీరు గ్రహించాలి. కాని ఈనాడు మేము అలాంటి పరిస్థితిని తీసుకురాలేదని మనవిచేస్తున్నాను. ఆనాడు రాయలసీమ ప్రాంతానికి చెందిన శాసనసభ్యులంతా వారి ప్రాజక్టులనుగురించి సత్యాగ్రహం చేసినప్పుడు, బయట ఉద్యమాలు జరిగినప్పుడు రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి సమస్యలను పరిష్కారం చేయకపోగా ముఖ్యమంత్రిగారే రాజీనామా ముందు బిచానా వేసుకొని పడుకోవడం జరిగింది. ఈ పరిస్థితి చూశాము. ఒక్క హైదరాబాదు సిటీనే కాదు, రాష్ట్రం మొత్తంకూడా చాలా ఇబ్బందులలోకి అయింది ఈనాడు కూడా అప్పటి ఏడు సంవత్సరాల పాలనగురించి ఆలోచిస్తే భయం వేస్తుంది. ఇది హైదరాబాదుకు సంబంధించిన కొన్ని సమస్యలు మాత్రమే మీ దృష్టికి తీసుకురావలసి కొన్నాను. ప్రత్యేకంగా త్రాగే నీటి సమస్య గురించి తెలుగుదేశం పార్టీకి అవగాహన లేదు. కేవలం పథకాలు వేయడం, ఫౌండేషన్లు వేయడం తప్పితే వారికి అవగాహన లేకపోవడం వల్ల త్రాగేనీటి సమస్య చాలా అధ్వాన్నం అయింది....

(అంతరాయం)

శ్రీ కె· నూకరాజు:– ఇప్పటి సంగతి కూడా చెప్పండి· మీరు వచ్చాక ఒక స్కీముకు కూడా ఇవ్వలేదు·

5·30 శ్రీ ఎం· కోదండరెడ్డి:– నా దగ్గర అంకెలు కూడా ఉన్నాయా చెప్పడానికి· పా· వైజాగ్ సిటీలో రోజువిడిచి రోజు నీరు ఇచ్చారు మహాశయా మీరు· ఆనాడు వర్షాలు బాగా ఉన్నాయి· అన్నీ బాగా ఉన్నాయి, అయినా అంధ్ర రాష్ట్రానికి, వైజాగ్ నగరానికి ఆ గతి తేసుకువచా రు

శ్రీ టి· సీతారాం(ఆముదాలవలస):– ఈనాడు మంత్రిగా ఉన్నటువంటి పి· జనార్థన రెడ్డిగారు అనాడు భాళీ కుండలు ప్రదర్శన జరిపారు· నగరానికి నీళ్లకోసం ఆ ప్రదర్శన జరిపారు· అయితే ఈనాడు ఎస్సూర్డ్ డ్రింకింగ్ వాటర్‌కోసం మీరు ఏమిషేశారో స్పష్టంగా క్లేర్‌గా చెప్పండి· మేము ఫెయిల్యూర్ అయ్యాము కాబట్టి ప్రజలు తీర్పు చెప్పారు· What is that you are going to do?

ఛైర్మన్:– సభ్యులు మాట్లాడేది మాట్లాడండి· మినిస్టరుగారు రిప్లయి ఇస్తారు· అంతే గాని మీలో మీరు మాట్లాడుకోవడం ఎందుకు?

శ్రీ ఎం· కోదండరెడ్డి:– సీతారాంగారు ఆవేశంలో ఉన్నారు· ఈ ప్రజలకు కావలసిన సమాధానాలు, పరిష్కరించే విషయం గురించి రాజకీయాలలో ముడి పెట్టకుండా నేను మాట్లాడుతున్నాను· నేను మనవిచేసేది పరిపాలనానుభవం లేకపోవడం వల్ల ఏడు సంవత్సరాల కాలంలో సమస్యలు పేరుకుపోయాయి· 1989లో మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అనాటి ముఖ్యమంత్రి ఈ రోడ్ల దుస్థితిని గురించి ప్రధాన మార్గాలన్నింటినీ ఆర్·అండ్·బి·కి అప్పజెప్పి వెంటనే రిపేర్ చేయించడం జరిగింది· తరువాత నలభై కోట్ల రూపాయలు అదనంగా ఇచ్చి చిన్న చిన్న మార్గాలలో కూడా బి·టి· రోడ్లు వేయడం జరిగింది· ఈరోజు కోట్ల విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఎంతో మీమీలో మీకు తెలియనిది కాదు· ఇది దాపరికం కాదు· దాదాపు 15 కోట్ల రూపాయలు వైజాగ్ సిటీకి ఇచ్చి, 40 పర్సెంట్ పాత నగరానికి ఇచ్చి డ్రైనేజ్ గానీ, రోడ్లకు సంబంధించిన పథకాలను గానీ రూపొందించడం జరిగింది· ఇక్కడ హుస్సేన్‌సాగర్‌లో నీటికి బాగుచేయడానికి దాదాపు 18 కోట్ల రూపాయలు కేంద్రంనుంచి రాబట్టడం జరిగింది· నేను ఇది ఎందుకు చెపుతున్నానంటే మునిసిపల్ ఎలక్షన్స్ వస్తున్నాయి· పంచాయతీ ఎలక్షన్స్ వస్తున్నాయి· అందువల్ల రాజకీయ పార్టీలలో హాట్‌హాట్ జేస్తున్నాయి· కాస్త కదలిక ప్రారంభమైంది· ఎక్కడ చూసినా, ప్రత్యేకంగా వైజాగ్‌లో రాజకీయ పార్టీల వారు స్థానిక సమస్యలను లేవదీసి రాజకీయం చేస్తున్నారు· ఇది సమంజసం కాదు· మేము ఎప్పుడూ అధికారంలో ఉన్నా లేకపోయినా, ప్రజా సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేశాం· ఇప్పుడు కూడా అదేవిధంగా ప్రయత్నం చేస్తున్నాం· మేము అధికారంలో ఉన్నా, మేం కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులమైనా జంటనగరాలలో మంచినీటి సమస్య గురించి మాట్లాడడం జరిగింది· ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది· అదేవిధంగా డ్రైనేజ్ గురించి, వెట్ల సమస్యగురించి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది· నేను గౌరవ మంత్రిగారికి మనవిచేస్తున్నాను· సిన్న ఒక సమస్య

వచ్చినప్పుడు గౌరవ శాసనసభ్యుడు నరసింహారెడ్డిగారు ఆవేదనతో చెప్పడం జరిగింది. మెదక్, సిద్దామాబాద్ జిల్లాలకు సేద్యం కొరకు 2 టి.ఎం.సి.ల నీరు వదలిపెట్టమని కోరడం జరిగింది. హైదరాబాదు సిటీకి చెందిన శాసనసభ్యులం మాకు నీళ్లు కావాలంటే అక్కడి రైతులు దెబ్బతింటారు. అక్కడి రైతులకు నీళ్లు కావాలంటే ఇక్కడి ప్రజలు ఇబ్బంది పడతారు. ఈరోజు హైదరాబాదు నగర జనాభా 40 లక్షలకు మించిపోయింది. అందువల్ల హైదరాబాదు నగరానికి త్రాగే నీటి సరఫరాకుగాను ప్రత్యేకంగా ఒక ప్రాజెక్టు ఉండాలి. అందులో ఒక్క చుక్క కూడా వేరే రకంగా వాడకోకూడదని మీకు మనవిచేస్తున్నాను. సింగూరుగాని, మంజీరాగాని, రేపు వచ్చే కృష్ణా జలాలు గానీ, ఏదైనా సరే ఇక్కడ మంచి నీటి సరఫరాకు ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టు ఉండాలని మనవిచేస్తున్నాను. ఈ సమస్యను గురించి మనం ఎన్నోసార్లు మాట్లాడుకొన్నాం. మొన్న మాట్లాడినప్పుడు కూడా మంత్రిగారిని కోరింది ఏమిటంటే శాసనసభ సమావేశాలు అయిన తరువాత అన్ని డిపార్ట్‌మెంట్లకు చెందిన అధికారులను కూడగట్టుకొని, ఢిల్లీకి వెళ్లి అక్కడ కూర్చుని ఈ ప్రాజెక్టుకు వరల్డ్ బ్యాంక్ సహాయాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేయండి. దానిని సాధించండి అని కోరడం జరిగింది. అందువల్ల నేను చెప్పేది ఏమిటంటే ప్రతి విషయంలోనూ, ప్రతి సందర్భంలోనూ ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ అనుభవం లేక ప్రభుత్వాన్ని విమర్శించడం సమంజసం కాదు అనే మాట చెప్పదలచుకొన్నాను తప్పితే మరొకటి కాదు. ఇకపోతే హైదరాబాదు సిటీలో 1935 లో అనాడు వున్న అవసరాలను బట్టి 5 లక్షల నుంచి 10 లక్షల జనాభాకు సరిపడా సివరేజ్ లైన్స్ వేయడం జరిగింది. ఇప్పుడు జనాభా విపరీతంగా పెరిగిపోవడం మూలంగా 1981 లో సివరేజ్ లైన్స్‌కొరకు వందకోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వం ఒక ప్రాజెక్టును రూపొందించడం జరిగింది. కాని 1982-83 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ పథకం గురించి ఆలోచించే మనిషి కూడా లేడు. మళ్లీ 1989లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో సందర్భాలలో, సంబంధిత మంత్రిగారుగాని, ముఖ్యమంత్రిగారు గాని సమావేశాలను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ వ్యవస్థను రీమోడలింగ్ చేయడానికి, ఇప్పుడు వున్న జనాభాకే కాదు. 2 వేల సంవత్సరం దాటినా అవసరంవచ్చే రీతిగా ఈనాడు మల్టీస్టోరీడ్ బిల్డింగ్స్ వస్తున్నాయి. పెద్ద పెద్ద కాంప్లెక్స్‌లు వస్తున్నాయి. పెద్ద పెద్ద హోటల్స్ వస్తున్నాయి. కాబట్టి వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రీమోడలింగ్ చేయవలసిన అవసరం ఉంది. రీమోడలింగ్ చేయకపోతే భవిష్యత్తులో ఇబ్బంది వస్తుంది. మీకు తెలుసు. మనం బషీర్‌బాగ్ ప్రాంతానికి పెడితే నీళ్లు నిలిచివుండడం చూస్తున్నాం. అందువల్ల ప్రధానంగా ఈ రెండు సమస్యలను పరిష్కరించ వలసిన అవసరం ఉంది. అయితే 1981-82లో హైదరాబాదు నగరంలో ఉన్న ప్రధాన రోడ్లను వెడల్పు చేసేందుకుగాను ఒక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఆ తరువాత మునిసిపల్ కార్పొరేషన్‌వారు ఏ కారణంచేతనో ఈ కార్యక్రమాన్ని ఆపివేశారు. దానికి కారణం ఏమిటన్నది తెలియడం లేదు. ఈనాడు ఎక్కడకు పోయినా రోడ్ల పరిస్థితి ఎట్లా ఉందంటే చాలామంది అంటుంటారు. కార్లో పోయేకంటే నడిచిపోయింది మేలు అనే పద్ధతిలో రోడ్లు ఉన్నాయి. అందువల్ల రోడ్లను వెడల్పుచేసే కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. నిన్న మొన్న కొత్తగా వచ్చిన కమీషనర్‌గారు కొంతమేరకు - అన్ని డిపార్ట్‌మెంట్స్-పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్,

ఇంజనీరింగ్, ఇతర సంబంధిత అధికారులతో ఒక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు· ఒక్కొక్క రోజు ఒక ఏరియాకు పోయి అక్కడి సమస్యలను తెలుసుకొని, గార్బా, డెబ్రీస్‌ను ఎత్తించడంగాని, పబ్లిక్ లెట్రిన్స్‌ను క్లీన్ చేయించడంగాని, మొదలైన పనులను చేయించడం జరుగుతోంది· ఈ కార్యక్రమాల సందర్భంగా మొదటి రోజున మేము వెళ్లడం జరిగింది· ఇంతకుముందు హైదరాబాదులో అక్కడక్కడా పబ్లిక్ లావెట్రీస్, యూరినల్స్ కనిపించేవి· ఇప్పుడు ఎక్కడి అవి కనిపించడం లేదు· వాటిని క్లీన్‌చేసేవారు లేక దాదాపుగా అన్నింటినీ డిస్‌మంటిల్ చేయడం జరిగింది· దానికి ప్రత్యేకంగా ఎక్కడైతే స్లమ్స్ ఉన్నాయో, వీధులు నివసించే ఆ స్లమ్స్‌లో ఓ·డి·ఏ· స్కీము క్రింద మీరు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టారు· చాలా సంతోషం· ఇక్కడే కాదు· విశాఖపట్టణం, విజయవాడలలో కూడా ఓ·డి·ఏ· స్కీమ్స్ చక్కగా అమలుజరుగుతున్నాయి· కాని వచ్చిన చిక్కు ఏమిటంటే పబ్లిక్ లెట్రిన్స్ ప్రజలకు సరిపోయే రీతిలో లేవు· వాటిని క్లీన్ చేయడానికి సమృద్ధిగా నీళ్లు లేవు· గతకుముందు హైదరాబాదులో 'సులభ్ కాంప్లెక్స్'లను ఏర్పాటుచేశారు· అయితే అవి సక్రమంగా జరగడం లేదు· పబ్లిక్ లెట్రిన్స్‌ను క్లీన్‌గా వుండేటట్లు చూడవలసిన అవసరం ఉంది· మంత్రిగారు కూడా చాలా సందర్భాలలో స్లమ్స్‌లో తిరగడం జరిగింది· వారికి బాగా అనుభవం ఉంది· కాబట్టి వీటి గురించి కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

అధ్యక్షా, హైదరాబాదు సిటీలో పబ్లిక్ పార్కులు కానీ, ఆట స్థలాలు కానీ చాలా చోట్ల చెక్కలు చూస్తే ఎన్నో పార్కులకు కేటాయించిన పబ్లిక్ ప్లేసెస్ అన్యాక్రాంతం అయ్యాయి· ఎవరెవరో కబ్జా చేసుకున్నారు· ఇళ్లు కట్టుకున్నారు· వాటి గురించి ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది· ఏదయినా సర్వే జరిపించి పోయినవి ఏమయినా ఉంటే వాటిని వెంటనే డబ్బు వసూలు చేసుకుని ఇకముందయినా పబ్లిక్ ప్లేసెస్‌కు కేటాయించిన వాటిని ఆటస్థలాలు కానీ, పార్కులకు కానీ అన్యాక్రాంతం కాకుండా ఫెన్సింగ్ వేసి అవసరం వచ్చిన రీతిలో స్థలాలు కాపాడుకోవడానికి ఏదయినా ప్రయత్నం చేయమని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను·

జవహర్ రోజ్‌గార్ యోజన హైదరాబాదు సిటీలో మొట్టమొదటి సంవత్సరం ప్రజా ప్రతినిధులను ఇన్‌వాల్వ్ చేసి ఎవరయితే నిరుద్యోగులుగా ఉన్న యువకులకు కొంతయినా సహాయం చేయడానికి ఒక సంవత్సర కార్యక్రమం తీసుకోవడం జరిగింది· అది ఎందు వల్లనో సక్రమంగా జరగలేదు· 1992–93 సంవత్సరానికి ఆ విధంగా కాకుండా మునిసిపల్ కార్పొరేషన్స్‌లో అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అథారిటీ మన బ్యాంకు వాళ్లు సమన్వయ పరచి ఆ రకంగాకొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది· ఇది కూడా అరిత పెద్దగా ఫలితం వచ్చినట్లుకనిపించడం లేదు· చాలామంది కంప్లయింట్ చేస్తున్నారు· ఇంత పెద్ద ఎత్తున రాష్ట్రంనుంచీ, కేంద్రం నుంచీ నిధులు ఇస్తున్నారు· కాబట్టి ఒక సక్రమమయిన పద్ధతిలో – సెట్విన్ కూడా కొంత ఈ విధానంలో తోడ్పాటు పడుతున్నాయి· ఆ సెట్విన్, జవహర్ రోజ్‌గార్ యోజన నిధులనన్నిటినీ ఒకచోట చేర్చి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపయోగపడే రకంగా సమగ్రమైన పద్ధతి చేసుకుంటే తప్ప 1993–94లో ఏదయితే నిధులు

కేటాయించారో అవి దుర్వినియోగం కాకుండా ప్రయత్నం చేయవలసిందిగా పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులను అందులో ఇన్‌వాల్వ్ చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రధానంగా వీధి దీపాల సమస్య. వీటి సమస్య గురించి ఎన్నో సందర్భాలలో మేము మంత్రిగారిని కోరడం జరిగింది. మంత్రిగారికి బాగా తెలుసు ఈ విషయం. ఇది ఎలక్ట్రిసిటీ బోర్డు, మునిసిపల్ కార్పొరేషన్ కొంత బకాయిలున్నాయని వాళ్లు అంటారు. దాదాపు ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్లు రు.6కోట్ల బకాయి ఉందని అన్నారు. ఏది ఏమయినా ఈ విధంగా కాకుండా ఎవరికయినా ఒకరికి అటు మునిసిపల్ కార్పొరేషన్‌కు కానీ, ఎలక్ట్రిసిటీ బోర్డుకు కానీ ఎవరికో ఒకరికి అప్పచెప్పకపోతే ఈ సమస్య పరిష్కారం కాదు. చిన్న బల్బు పోతే ఎక్కడయినా కాలిపోతే దాని గురించి 10 సార్లు ఏ.ఇ., కో ఇ.కో టెలిఫోను చేయడం వారం రోజుల తరువాత దానిని అటెండ్ చేయడం జరుగుతోంది. కాబట్టి దీనిని ఏదయినా ఒక డిపార్టుమెంటుకు అప్పచెప్పమని కోరుతున్నాను.

ప్రాపర్టీ టాక్సు గురించి గౌరవమంత్రిగారు చాలా ఎక్స్‌ప్లనేషన్ చేశారు. అధికారులు కూడా చాలావరకు మా రిప్రజెంటేషన్స్ విని, చదివి చాలానార్లు డిస్కషన్ కూడా చేసుకోవడం జరిగింది. ప్రాపర్టీ టాక్సు కట్టే వాళ్లు అధికారులు, మునిసిపల్ కార్పొరేషన్‌లో ఉన్న సిబ్బందికి కూడా చాలా ఇబ్బందిగా ఉంది. ప్రాపర్టీ టాక్సు విషయంలో ఒక వినూత్న మయిన పద్ధతిలో ఒక సైంటిఫిక్ పద్ధతిలో దీనిని తీసుకువస్తామని అన్న మాట చెప్పారు కానీ ఈ మధ్యన పేపర్లో చూసినప్పుడు 5 వంతులు, 6 వంతులు పెంచుతామనే మాట చెప్పడం జరిగింది. రు.1000 లు ఉంటే రు. 5000, 6000 లు వరకూ పెంచుతారనే మాట మాడడం జరిగింది. దానిని గురించి తమరితో మనవిచేస్తాను. రెంటల్స్ ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ఉంటాయి. ఒక ప్రాంతంలో కిరాయి ఎక్కువగా వస్తుంది ఒక ప్రాంతంలో అవసరం అయితే యజమాని ఇంటిలో ఉంటాడు. వాటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకుని చేయాలి. గతంలో చాలా అవకతవకలు జరిగాయి. దానిలో అధికారులు కూడా సిబ్బంది కాని కొంత ఇబ్బందికి గురయ్యారు. అందువల్ల మీతో మనవిచేసేది ఇంకా చాలా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ సిస్టం గురించి చాలా కన్‌ఫ్యూజన్ ఉంది. అందువల్ల వెంటనే ఒక సమావేశం ఏర్పాటు చేసి సమగ్రమయిన నిర్ణయం తీసుకుని ఏ విధంగా టాక్సు వేయబోతున్నారు కొత్త పద్ధతిలో ? చేస్తే ఎప్పటి నుంచి అమలులోకి వస్తుంది? ఇది చాలా మంది రిప్రజెంటేషన్స్ పంపించారు. అవి మంత్రిగారికి, కమీషనర్ గారికి ఇవ్వడం జరిగింది. మీరు టాక్స్‌లు కొత్త పద్ధతిలో నిర్ణయం చేసి ఏప్రిల్ 1993 నుంచే విధిస్తే బాగుంటుందని అసోసియేషన్స్ చెప్పడం జరిగింది. ఈ మాటను దృష్టిలో పెట్టుకుని చేయాలని మీతో కోరుతున్నాను.

వివరగా హైదరాబాదు సిటీకి ఎన్నికల విషయం. మునిసిపాలటీ ఎన్నికలు, పంచాయతీరాజ్ ఎన్నికల విషయంలో గౌరవ సభ్యులంతా కూడా వారి వారి అభిప్రాయాలు చెప్పడం జరిగింది.మా వరకూ మేము మొన్న శాసనసభలోనే మంత్రిగారి దృష్టికి తీసుకు రావడం జరిగింది. హైదరాబాదు సిటీలో అప్పుడు తొందరపాటుగా ఆదరాబాదరాగా డివిజన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక డివిజన్‌లో 5 వేలు, ఇంకో డివిజన్‌లో 30 వేలు ఉన్నాయి. అదేవిధంగా రిజర్వేషన్స్ కూడా స్థానికు కేటాయించిన డివిజన్ కానీ ఎస్.సి.,

ఎస్·టీ·లకు కేటాయించిన డివిజన్ గానీ సక్రమంగా లేదు· మీదు షీటిని అన్నిటినీ సరిదిద్ది అన్నీ డివిజన్స్ కూడా కొద్దో గొప్పో సమన్వయం చేసి రీ కాన్‌స్టిట్యూట్ చేసి, రిజర్వ్‌చేసిన డివిజన్స్‌ను మళ్ళీ ఒకసారి రీ కాన్‌స్టిట్యూట్ చేయమని చెప్పి కోరుతున్నాను· నా నియోజక వర్గంలో ఉస్మానియా యూనివర్సిటీలో మానికేశ్వరి నగరి అని చిన్న కాలనీ ఉంది· అయితే ఈ ప్రాంతం ఎలా ఉందంటే రవీంద్రనగర్‌కు కొంతభాగం నా నియోజకవర్గంలో·ఉంది· కొంత భాగం నర్సింగరావుగారి నియోజకవర్గంలో ఉంది· కొంతభాగం మేరీ రవీంద్రనాథ్ గారి నియోజకవర్గంలో ఉంది· ఎటూ కాకుండా ఉంది· అందుచేత మంత్రిగారిని కోరేది మీ అధికారులను పంపించి సర్వే చేయించినట్లయితే బాగుంటుంది· ఆ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు· ల్నెటు పోతే ఎవరి దగ్గరకు పోవాలో తెలియక ఇబ్బందిగా ఉంది· అందుకని ఒక అధికారిని పంపించి సర్వే చేయించి ఆ ప్రాంతాన్ని ఏదయినా ఒక నియోజక వర్గంలో కలవవలసిందిగా మనవిచేస్తున్నాను· నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్య వాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ పి· రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా, మన గ్రామీణ ప్రజలు రాష్ట్ర జనాభాలో 73 శాతం ఉన్నారు· అందువల్ల ఈ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి యొక్క సిగ్నిఫికెన్స్ మనకు అర్థం అవుతోంది· కానీ దానికి కేటాయించిన నిధులు మానినట్లయితే గవర్నమెంటు యొక్క పర్‌స్పెక్టివ్ కమిట్‌మెంట్ దాని యాక్షన్ ప్లాన్ కార్యాచరణ ఎటువెపు పయనిస్తున్నదో వారు సభకు సమర్పించిన పత్రాలలో పెర్‌ఫార్మెన్సు బడ్జెటు కానీ, వివరణ కానీ అర్థమవుతోంది· ఈ సంవత్సరం 1993-94 ఎస్టిమేట్ ఎక్స్‌పెండిచర్ పంచాయతీరాజ్ అన్ రూరల్ డెవలప్‌మెంట్ చూసినట్లయితే మొత్తం స్టేట్ ఎస్టిమేట్ ఎక్స్‌పెండిచర్ రు·9,217 కోట్లయితే పంచాయతీరాజ్‌కు మాత్రం రు· 762 కోట్లు కేటాయించడం జరిగింది· దీనిలో ఇన్‌క్లూడింగ్ జవహర్ రోజ్‌గార్‌యోజన అంటే 8 శాతం అన్నమాట· గత సంవత్సరం కంటే 80 శాతం తగ్గింది· గత సంవత్సరం రు· 842 కోట్లు ఖర్చుపెడితే ఈ సంవత్సరం మీరు పెట్టిన అంచనా రు· 762 కోట్లు· అంటే గత సంవత్సరం కంటే రు·80కోట్లు తగ్గిపోయింది· మాటలు మాత్రం గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌ను పరిపుష్టి చేయడం అన్నది మాత్రం చాల గొప్పగా చెప్పడం జరుగుతోంది· గత ఎస్టిమేట్ కంటే ఈ సంవత్సర ఎస్టిమేట్‌లో తగ్గించేశారు· పెరిగిన ధరలతో పోల్చి చూస్తే ఇది 16శాతం తక్కువగానే ఈ సంవత్సర కేటాయింపులు ఉన్నాయన్నది అర్థం అవుతోంది· మన గ్రామీణ ప్రజలు మనలను ఏమి అడుగుతున్నారు? రాజ్యాలు అడుగుతున్నారా? గొంతెమ్మ కోర్కెలు అడుగుతున్నారా? అయ్యా పరిశుభ్రమయిన నీరు అందించమని అడుగుతున్నారు· స్వాతంత్ర్యం వచ్చిన 44 సంవత్సరాల అనంతరం కనీసం మన గ్రామీణ ప్రజలకు అన్ని గ్రామాలకు కూడా నీరు అందించలేని పరిశుభ్రమయిన నీరు· కూడా అందించలేని స్థితిలో ఉన్నాము అన్న జిజ్ఞాస ప్రభుత్వానికి ఏమయినా ఉన్నదా?· ఉంటే కార్యాచరణ మనకు అర్థం అవుతోంది· గ్రామాలను మనం 3 జాబితాలుగా విభజించుకున్నాము· 1, 2, 3 అని ఇట్లా కొన్ని జాబితాలుగా రూపొందించుకుని మొదటి జాబితాలో ఉన్న గ్రామాలకు సంపూర్ణమయిన నీరు అందించలేకుండా ఉన్నాం· కొన్ని గ్రామాలకు ఇచ్చారు·

1993-94 బడ్జెటులో ఇచ్చింది గతంలో కంటే తగ్గించేశారు· రు· 74 కోట్లు గత సంవత్సరం ఖర్చు చేస్తే ఇప్పుడు దీనిని రు· 73 కోట్లకు దించేశారు· ఒక కోటి రూపాయలు తగ్గిపోయింది· మీరు ఇవ్వాళ స్నుట్నిక్, యుగమని, రోదసి యుగం అని చెప్పుకునే రోజులలో కనీసం గ్రామాలకు మంచినీళ్లు అందించలేని పరిస్థితిలో ఉంటే ఏం బాగుంటుంది· గ్రామీణ ప్రాంతాలలో పేద స్త్రీలున్నారు· ఎస్·సి·, బి·సి·లు ఎక్కువగా కాయకష్టం చేసుకునే వారు చిన్న చిన్న వర్గాల ప్రజలు ఉన్నారు· ఆ స్త్రీలు 5·50
కాలు మడుచుకునే దానికి వాటు మరుగులేని అవస్థలో ఉన్నారు· మనకు ఏమీ అనిపించదు· సా·
కనీసం మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయలేకపోయాము ఇన్ని సంవత్సరాలలో, మరుగుదొడ్లు సదుపాయం కూడా కల్పించకుంటే గ్రామీణాభివృద్ధి పరిస్థితి ఏమిటి? ఏమి చేయబోతున్నదో చెప్పండి· కనీసం ఊరికి నాలుగువైపులా 4 సామూహిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసే అవకాశం ఉందా, లేదా? దానికి ఈ బడ్జెటు రూపొందించక కేటాయింపులలో ఏమీ ఉన్నట్లు లేదు·

రూరల్ లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగ్రాం క్రింద నిధులు తగ్గిపోతున్నాయి· డి·ఆర్·డి·ఏ· కేటాయింపులు కూడా 1993-94లో రు· 48 కోట్లు ఉన్నాయి· 1993 జనవరి వరకూ ఖర్చు చేసినవి అందులో రు· 36·73 కోట్లు· అంటే డి·ఆర్·డి·ఏ·లో కూడా దాదాపు రు· 11·27 కోట్లు తగ్గిపోయింది· ఈ ప్రభుత్వం కమిట్‌మెంట్ ఎట్లా అర్థం చేసుకోవాలి? ఊహించండి·· స్పెషల్ ఫుడ్ గ్రెయిన్ ఫండ్స్ గురించి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చేదే· ఆ ప్రాజెక్టు· గత ఏడాదిలో రు· 47·7 శాతం నిధులు మాత్రం ఖర్చు పెట్టారు· ట్రైబల్ ప్రాంతంలో హారెస్ట్ ఆఫ్ ది హార్ ఏరియాలో దాదాపు రు·11·50కోట్లు ఖర్చు పెట్టారు· ఇది సక్రమంగా పూర్తిగా ఖర్చు కాలేదు· అదర్‌రూరల్ డెవలప్‌మెంటల్ ప్రోగ్రాం మానినట్లయితే 1992-93లో రు·186·23 కోట్లు అయితే ఇప్పుడు మనం పెట్టింది 1993-94లో రు· 56 కోట్లకు దించేశారు· తరువాత క్యాపిటల్ డౌట్‌లే కూడా పోయింది· అంతకుముందు రు· 16 లక్షలుంటే ఈ సంవత్సరం అసలే లేదు· ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదేమిటి? మీరు దేనికి ఇస్తున్నట్లో ఆలోచించవలసిన అవసరం ఉంది· వ్యవసాయ కార్మికులకు స్త్రీలకు ప్రసూతి ఎలవెన్సు చూడండి· గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కార్మికుల ప్రసూతి అలవెన్సు రూరల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా మనం ఇస్తున్నాము· గత సంవత్సరం రు· 10 కోట్లు మన ప్రభుత్వం ఇచ్చిన బడ్జెటు· కానీ ఖర్చు చేసింది రు· 7·40 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు· అంటే రు· 2·60కోట్లు ఖర్చు కాలేదు· ఎంత శ్రద్ధ ఉన్నట్లు? ఆలోచించండి· అందువల్ల నేను ప్రభుత్వానికి సూచించేది ఉన్నటువంటి బ్యాలెన్సు రు· 2·60 కోట్లు కూడా ఇప్పుడు మీరు ఇచ్చే ఈ సంవత్సరం కూడా 1993-94కి రు· 10 కోట్లు ఇచ్చారు· ఈ రు· 10కోట్లకి రు·2·60 కోట్లు క్యారీ ఫార్వర్డ్ చేసి మొత్తం రు· 12·60 కోట్లుగా ఈ సంవత్సరం దానిని బడ్జెటులో పెట్టాలని ఈ ప్రభుత్వానికి సూచిస్తున్నాను· వారు దానిని ఆలోచించాలని చెప్పి కోరుతున్నాను· రూరల్ డెవలప్‌మెంట్ క్రింద ఇచ్చే నిధులు సకాలంలో ఖర్చుపెడుతున్నారా? లేదు· వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ క్రింద, బంజరు భూముల అభివృద్ధి క్రింద ఇంత మొత్తంగా కేంద్రం ఇచ్చే పథకం, రు· 4·20 కోట్లు కేటాయిస్తే గత సంవత్సరం

ఇందులో 1993 జనవరి నాటికి రు 1.70 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. మిగతా రు.2.50 కోట్లు ఖర్చు పెట్టలేదు. ఈ బంజరు భూములు వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అభివృద్ధి అన్నది ప్రముఖంగా వినబడుతోంది. రేడియోలలో పత్రికలలో వస్తున్నది. కాస్తో వాళ్ల కార్యావరణ చూస్తే మాత్రం అది అక్కడే ఉంది. ఐ.ఆర్.డి.పి. విషయంలోకూడా ఇదే పరిస్థితి ఉంది. 1992-93లో అసలు కేటాయింపులే లేవు. కేంద్రం కూడా కేటాయించలేదు. అందువల్ల ప్రభుత్వం గమనంలోకి తీసుకుని కేంద్రంచ్చిన మన అవసరాల రీత్యా వత్తిడి తెచ్చే ఆ విధంగా కూడా నిధులు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. డి.పి ఏ.పి ఇది పూర్తిగా ఇరిగేషన్ పొటెన్షియల్ కోసం ఉద్దేశించబడింది. కరువుప్రాంతాలలో, దీని కార్యవరణ, 1992-93లో 5 వేల ఎకరాల టార్గెట్ పెట్టుకుంటే 1993 జనవరి నాటికి 1900 ఎకరాలు మాత్రమే అమలుజరిపారు ఇవి మీరు ఇచ్చిన లెక్కలే. జవహర్ రోజ్‌గార్ యోజన చూసినట్లయితే 1992-93 కేటాయింపులు రు. 186 కోట్లయితే రిలీజ్ చేసింది రు. 165 కోట్లు. 1991-92 బడ్జెటు కేటాయింపులు ఖర్చు కాకుండా మిగిలిపోయిన రు. 50-60 కోట్లు కలిపితే ఈ రు. 165 కోట్లు ఉందన్నది గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది జవహర్ రోజ్‌గార్ యోజన క్రింద ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ పథకం క్రింద 659 లక్షలు పనిదినాలు లక్ష్యంగా పెట్టుకుంటే ప్రభుత్వం వారి కాకుల లెక్కల ప్రకారం కల్పించిన పనిదినాలు 367.9 లక్షలు పని దినాలు మాత్రమే ఇంప్లిమెంటేషన్ లేదు. రాష్ట్రప్రభుత్వం శ్రద్ధ తీసుకుని ఖర్చు కాకుండా మిగిలిపోయిన డబ్బు తీసుకుని క్యారీఫార్వర్డ్ చేసి 1993-94లో ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. జవహర్‌రోజ్‌గార్ యోజన క్రింద గిరిజన ప్రాంతాలలో పనులు చేయించి కొంత డబ్బు ఇచ్చారు. మిగిలిన కొంత డబ్బు బియ్యం రూపంలో ఇస్తున్నారు ఆ బియ్యం ఖరీదు రు. 5 లేక 5.50 ఉంది. సబ్సిడీ బియ్యం రు. 3.50 లకు దొరుకుతున్నాయి. రోజ్‌గార్ యోజన పనులకు ఇచ్చే బియ్యం ధర రు. 5.50 అయినప్పటికీ అవి తినడానికి యోగ్యం కానివిగా ఉన్నాయని అయ్యా ఈ బియ్యం మాకు వద్దని గిరిజనులు తిరస్కరిస్తున్నారు. జవహర్‌రోజ్‌గార్ యోజన క్రింద డబ్బు స్వాహా కావడం జగద్విదితమే. అందరికీ తెలిసిన విషయమే. మొత్తం పని జరగాలనుకుంటే ఆ పని పంచాయతీ తీర్మానం చేయాలి. తరువాత ఇ.ఓ.కి పంపాలి. ఆ ఇ.ఓ. సూపర్‌వైజర్‌కి పంపాలి ఆ సూపర్‌వైజర్ కాగితం అలాగే పెట్టుకుంటాడు. ఈ రెండు దశల్లో జరగవలసిన పని జరిగిపోతుంది. తరువాత ముడుపులు ఇస్తే తప్ప ఎస్టిమేట్ కాదు. ఎస్టిమేట్ అయిన తరువాత జరగవలసిన పని కథ అందరికీ తెలిసిందే. అంతా మామూలే తీరా స్వాహా అయిపోయిన తరువాత ఏదయినా ఎవరయినా పిటిషన్ పెట్టి కలక్టరు వద్దకు వెళితే, కలక్టరు వచ్చి తప్పు చేశాడని చెప్పి సర్పంచ్‌ను సస్పెండ్ చేస్తే ఆ సస్పెన్షన్ ఉత్తరువు అమలు జరగకుండా ప్రభుత్వం దానికి స్టే ఇస్తున్నది.ఈ ప్రభుత్వం స్టేల పర్వం అది అవినీతిని పెంచినట్లా, ఆపేట్లా? అదీ కూడా ఆలోచించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను జవహర్ రోజ్‌గార్ యోజన క్రింద జరిగే దుర్వినియోగం స్వాహా చేయడం లాంటి కేసులను ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా విచారించేదానికి జిల్లా స్థాయిలో ఒక యంత్రాంగాన్ని నియమించండి. దానిలో అధికారులో, అనధికారులో తమరే ఆలోచించండి. జిల్లాకు ఒక యంత్రాంగం ఉన్నట్లయితే అటువంటి ఆరోపణలు వచ్చినప్పుడు విచారించి అక్కడికక్కడే [illegible] తీసుకుంటుంది. చర్య సక్రమంగా లేకుంటే గవర్నమెంటుకి అపీల్

చేసుకోవచ్చు. గవర్నమెంటుకి అపీల్ చేసుకున్న తరువాత ఆ యంత్రాంగం ఇచ్చిన తీర్పు, నిర్ణయం, చర్య సక్రమంగా లేదనుకుంటే అప్పుడు ప్రభుత్వం సరిచేయవచ్చు. అసలు కలెక్టరు ఇచ్చిన సస్పెన్షన్ ఆర్డరును ప్రభుత్వం నేరుగా ఏమీ విచారించకుండానే స్టే చేయడం సక్రమంగా లేదు. అమలు జరిగే పద్ధతి పెట్టుకుంటే అది అవినీతికి దారి తీసే దానికి అవకాశం ఉంటుంది. జిల్లాకు ఒక యంత్రాంగం నియమించే సూచన ప్రభుత్వం ఆలోచించవలసిందిగా నేను కోరుతున్నాము. పంచాయతీ రాజ్‌లోకూడా మనకు అన్ని డిపార్ట్‌మెంటులు ఉన్నాయి. ఈ డిపార్ట్‌మెంటులకు కార్పొరేషన్స్ ఉన్నాయి. ఆర్థికంగా అదుకునే దానికి. అలాగే పంచాయతీరాజ్ వ్యవస్థకు కూడా ఆర్థిక సంస్థ ఉండాలి. ఈ ఆర్థిక సంస్థాన్ని మీరు ఆలోచించండి. మిగతా కార్పొరేషన్స్ లాగా ఈ ఆర్థిక సంస్థానికి కూడా ఒక ఫండింగ్ ఉండాలి. ప్రభుత్వం డబ్బు ఇవ్వండి. ఇతర సదుపాయాలు సమకూర్చండి. ఏ పరిస్థితిలోనయినా పంచాయతీకి అవసరం అయినప్పుడు ఆ పనికి ఖర్చు పెట్టే శాశ్వతంగా ఆ ఆర్థిక సంస్థ మూసుకుంటుంది. ఆ విధంగా ఆర్థిక సంస్థను పంచాయతీరాజ్ వ్యవస్థలో అవసరం అని చెప్పి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ రెండు సూచనలు ప్రభుత్వం ఆలోచించండి. చిన్న పంచాయతీలు ఉన్నాయి. మేజర్ పంచాయతీలలో ఉద్యోగులకు మాత్రమే జీతాలు ఇస్తున్నారు. చిన్న పంచాయతీలలో పార్ట్ టైం బిల్ కలెక్టర్లు, స్వీపర్స్ కూడా ఉన్నారు. పార్ట్ టైం బిల్ కలెక్టర్స్‌ని పేరే గాని వారు పొద్దస్తమానం పనిచేయవలసి వుంది. వారు 20, 30 రూపాయలు తీసుకునే పరిస్థితి ఉంది. ఇది అన్యాయం. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే వారికి కన్సాలిడేటెడ్ పే ఇచ్చేట్లుగా ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా చిన్న పంచాయతీలలో ఉద్యోగుల గురించి వారి ఇబ్బందుల గురించి మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇప్పుడు పంచాయతీ మినిస్టీరియల్ సిబ్బంది ఉంది. వారు పదవీ విరమణ చేస్తే దిక్కు 6.00
మొక్కు లేదు. మిగతా ఉద్యోగులకు గ్రాట్యుటీ, పెన్షన్ ఇవన్నీ కూడా ట్రెజరీస్ ద్వారా సా. యిస్తారు. వీరికి మాత్రం జడ్.పి.ల ద్వారా యిస్తారు. ఎందుకంటే, జడ్.పి.లకు డబ్బు లేదు. మనం వాటికి ఫండ్స్ ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాము. మినిస్టీరియల్ సిబ్బందికి గ్రాట్యుటీ, పెన్షన్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయం గురించి ఆలోచించి వారికి ఇవ్వాల్సిన అవసరం ఎంతయినా ఉందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, అర్బన్ డెవలప్‌మెంట్‌కు వస్తే, ఈ గవర్నమెంట్ అనుసరించే డెవలప్ మెంటల్ విధానంలో కొత్తగా ఎమర్జ్ అవుతున్న చిన్న చిన్న పట్టణాలకు గానీ, గ్రోయింగ్ సెంటర్స్‌కు గానీ వాటికి అవసరమయిన సివిక్ ఎమినిటీస్ కాని ఇతర సదుపాయాలు గానీ సమకూర్చడానికి ప్రభుత్వం కంట్రిబ్యూట్ చేయడంలేదు. అట్లాగే కంట్రీ ప్లాన్‌చూస్తే 92-93లో 3 కోట్ల 41 లక్షల రూపాయలు యిస్తే, 93-94 కు వస్తే 3 కోట్ల 20 లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చింది. ఇది 1/3కి దిగివోయింది. సి.ఆర్.పి. ఉంది. సి.ఆర్.పి. క్రింద పనులకు 20 కోట్ల దాకా 1990 మే నెలలో తుఫాను వచ్చి పాడై పోయిన రోడ్లు, భవనాలు వీటిని అత్యవసరంగా మరమ్మత్తు చేయాలని కేటాయించి ఇప్పటికి మూడు సంవత్సరాలు దాటివోతున్నప్పటికీ ఆ పనులు పూర్తి కాలేదు. అత్యవసరం అనే పదాన్ని అర్థరహితంగా, ఆ పదాన్ని ఇక్కడ అపహాస్యం చేయడం జరిగింది. అర్బన్ డెవలప్‌మెంట్‌లో 173 కోట్లు కేటాయించారు. ఇందులో స్లమ్ ఏరియాస్ ప్రధాన సమస్యగా

ఉంది· అక్కడి ప్రజలు చాలా ఇబ్బందిలో పడుతున్నారు· హైదరాబాద్ నగరం చూడండి· చిన్నవి, పెద్దవి 770 వరకు స్లమ్ ఏరియాలు ఉన్నాయి· ఇందులో 221 కి మాత్రమే కనీస సదుపాయాలు, మంచినీరు కల్పించామని చెబుతున్నారు· 93-94లో 20 స్లమ్ ఏరియాల అభివృద్ధికొరకు రు· 25 లక్షలు కేటాయించారు· 25 లక్షలలో 20 స్లమ్ ఏరియాలకు ఏవిధంగా సదుపాయాలు కలుగజేస్తారు? ఎటువంటి అవకాశాలు ఇస్తారు· ఈ నిధి ఏవిధంగానూ, ఏ మూలకు సరిపోదు· పట్టణాభివృద్ధి విషయంలో ప్రధానంగా నాలుగు అంశాలు చూడవలసి ఉంటుంది· శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, డ్రైనేజ్, లైటింగ్ ఈ సదుపాయాలు ప్రజలకు కల్పించాలి· మీరు దీనిని గుర్తించవలసి ఉంది· మనం గమనించని విషయం కూడా ఇందులో ఇంకొకటి ఉంది· లోకల్ సెల్ఫ్ బాడీలు లేవు· మునిసిపల్ ఎలక్షన్లు లేవు· మీ స్పెషల్ ఆఫీసర్స్ ఉన్నారు· రేపు 30వ తేదీతో ఈ పంచాయతీలకు కాలం ముగుస్తున్నది· మండలాలలో కూడా ఆఫీసర్లే వున్నారు· ఈ పరిస్థితిలో ఈ ఎన్నికలు ఎట్లా నిర్వహిస్తారు? ఎంతకాలం ఈ స్పెషల్ ఆఫీసర్స్‌తో నిర్వహిస్తారు? మేము కోరేది ఏమిటంటే, మినిస్టరుగారు వినడం లేదు·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- వారు పంచాయతీల గురించి మాట్లాడినంతసేపు, నేను నోట్ చేసుకున్నాను వారు ఇప్పుడు అర్బన్ డెవలప్‌మెంట్‌కు పోయారు· ఆ మినిస్టరుగారు దానిని నోట్ చేసుకుంటున్నారు అధ్యక్షా·

శ్రీ వి· రామయ్య:- మునిసిపాలటీలు కార్పొరేషన్లలో ప్రస్తుతం ఉన్న పరిస్థితి ఏమిటంటే, టాక్స్ రివిజన్ పరిధి, అస్థిపన్ను 500 నుండి 900 రూపాయల వరకు పెంచి పట్టణ ప్రజలను పీడిస్తున్నారు· ఇది ఎక్కడి విధానం? దీనికి అర్థం ఉండాలన్నా, పర్థం ఉండాలన్నా, కనీసం ఒక క్రైటీరియా లేకుండా ఈ విధంగా వసూలుచేసి ప్రజలను ఇబ్బంది పెట్టడం న్యాయమా అని అడుగుతున్నాను· అందుకనే ప్రజలందరూ ఏకమై ప్రభుత్వం దగ్గరకు వచ్చారు· రిప్రజెంటేషన్ యిచ్చారు· గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి మునిసిపల్ శాఖామంత్రిగారికి ఇవ్వడం జరిగింది· వారు ఐక్య కార్యాచరణ చేస్తున్నారు· వారి ఆందోళన ప్రభుత్వానికి అర్థం కావడంలేదా లేక పివనపడడం లేదా? ఏమి చేశారు? దీనిని వెంటనే తగ్గించండి· ఎన్నికలు జరపండి· ఒక బాడీ ఏర్పడుతుంది· వారు రివైజ్ చేస్తారు స్పెషల్ ఆఫీసర్సును ఉంచినందువలన ఏమీ లాభం లేదు· ప్రజల బాధలు వాళ్లు పట్టించుకుంటారా అని అడుగుతున్నాను· దీనిమీద స్పష్టమయిన వైఖరి చెప్పాలని మునిసిపల్ శాఖ మంత్రిగారిని అడుగుతున్నాను· ఎప్పుడు ఎలక్షన్లు పెడతారు? ఏ ప్రాతిపదికపై పెడతారు· కేంద్రం తెచ్చిన బిల్లును యిక్కడ పెట్టారు· అప్రూవ్ చేశాము· చట్టాన్ని చేయాలంటున్నారు· ఎప్పుడు చేస్తారు? 4, 5 రోజులలో సభ పూర్తి అయిపోతుంది· ఫేస్ ఈజ్ ఇండెక్స్ ఆఫ్ మైండ్ అంటారు· దీనివలన ప్రభుత్వ విధానం వారి ముఖం మీదనే తెలిసి పోతుంది· దీనిమీద వారు చెప్పేది ఏమిటంటే బిల్ రావాలి అని బిల్ లేదు· ఎప్పుడు పెడతారు?

శ్రీ ఎం· నర్సింహారెడ్డి:- అర్డినెన్స్ ఇచ్చి పెడతాము·

శ్రీ పి. రామయ్య:- ఇదే తగదు అని చెబుతున్నాను. మీరు ప్రజల యొక్క వాక్కులను బుట్టదాఖలు చేసే ఏర్పాటు చేస్తున్నారు. ఇది మంచిది కాదని హెచ్చరిస్తున్నాను. ఎందుకండీ ఆర్డినెన్స్. సభ జరుగుతుంది కాబట్టి బిల్‌తో మీరు సభముందుకు రావచ్చు. సమావేశాలు అయిపోయి మేమంతా ఇండ్లకు వోయిన తరువాత ఆర్డినెన్స్ పెడతారా? ఇది ప్రజాస్వామ్య పద్ధతి కాదు. ఇప్పుడు చర్చించడానికి సమయం లేకపోతే సభ అయిపోయిన తరువాత ఏప్రిల్‌లో మీరు మళ్ళీ సభను సమావేశపరచి చర్చించండి. ఆర్డినెన్స్ పద్ధతి మంచిది కాదనే, ఇది మీకు చాలా అప్రతిష్ఠ తెస్తుందనే మనవి చేస్తున్నాను. తరువాత అధ్యక్షా, కొంతమందిలో ఇంకొక ఆలోచనావిధానం ఉంది. అంతటా మేము వున్నాము కాబట్టి ఏవిధంగానయినా సరే మా ఇష్టం వచ్చిన విధానంగా మేము చేస్తాము. మాకు ఇబ్బంది లేదు అనే పద్ధతిగా పాలకపక్షంలోని వారు కొందరున్నారు. ఇది న్యాయం కాదు. ఎందుకంటే నామినేషన్ పద్ధతి ఉంది. మీరు డైరెక్టుగా ఎలక్షన్‌కురండి. పంచాయతీలకు, మునిసిపాలిటీలకు డైరెక్టుగా ఎలక్షన్స్‌తో రండి. డైరెక్టు ఎలక్షన్స్‌తో పాటు జడ్.పి.లకు, కార్పొరేషన్లకు కూడా ఎన్నికలు చేసుకునే ఏర్పాటు కలుగుతుంది. క్రింది స్థాయి నుండి కాకుండా నామినేషన్ పద్ధతి పెట్టుకుంటే మీరు చాలా అప్రతిష్ఠ పరిస్థితిలో పడతారు. ప్రజలు సహించరని ప్రభుత్వానికి తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సాయిరెడ్డి:- అధ్యక్షా, మాట్లాడేందుకు నన్ను అనుమతించినందుకు 6. సా
తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

స్వర్గీయ శ్రీ రాజీవ్‌గాంధీగారి ఆలోచనతో రూపొందిన సమగ్ర పంచాయతీరాజ్ మరియు నగరపాలిక బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన సందర్భంగా మనరాష్ట్రంలో కూడ కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని ప్రవేశపెట్టుతున్న సందర్భంగా ఈ చర్చ జరగడం సంతోషకరమైన విషయం. ప్రాముఖ్యత గల అంశంగా మండల ప్రజాపరిషత్ మరియు జిల్లాపరిషత్‌ల ఎన్నికలను కొత్త చట్టం ప్రకారం జరుపబోతున్నామని సమగ్రమైన చట్టాన్ని రాష్ట్రానికి అందించబోతున్నామని గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు అనేకసార్లు పేపర్లో చెప్పారు. పంచాయతీరాజ్ బిల్లును దేశంలో అన్ని రాష్ట్రాలలో అమలుపరిచే విధంగా కాకుండా మన రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను మరియు మండల వ్యవస్థను దృష్టిలో పెట్టుకొని అమలు చేయడం మంచిది. మండలాలను మొత్తానికే తీసివేస్తామని ఒకసారి, లేకపోతే మండలాల సంఖ్యను కుదిస్తామని ఇలా రక రకాలుగా ప్రభుత్వ ఆలోచనలు ప్రజల ముందు పెట్టుతున్నారు. నేను ఈ విషయంలో లోతుగా వోకుండా ఒక మాట చెప్పదలచుకొన్నాను. మంచో, చెడో ఈ రాష్ట్రంలో మండల వ్యవస్థ వచ్చింది. ప్రజలు ఆ వ్యవస్థకు అలవాటు పడ్డారు. ప్రభుత్వం తమ దగ్గరలోనే ఉన్నట్లు ప్రజలు భావిస్తున్నారు. కాకపోతే కొన్నిచోట్ల రాజకీయ కారణాల వల్ల మండల కేంద్రాలను దూరంగా ఏర్పాటుచేసి ఉండవచ్చు. కొన్నిచోట్ల రాజకీయ కారణాల వల్ల దగ్గరగా ఏర్పాటు చేసి ఉండవచ్చు. కాబట్టి వాటి అన్నింటిని సమగ్రంగా ఆలోచించి మండల సంఖ్యను కుదించడమే ధ్యేయంగా పెట్టుకోకుండా, ఆయా మండలాలలో ఉన్న పరిస్థితులను బాగా ఆలోచించి మండలవ్యవస్థను ఏర్పాటు చేయవలసిందిగా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

గ్రామపంచాయతీ సమితుల వరకు తప్పకుండా డైరెక్టు ఎలక్షన్ పద్ధతి ఉండాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను· మీరు కొత్త గ్రామపంచాయతీ సమితులను అనుమతిస్తారో లేదో మా శాసనసభ్యులకు తెలియదు· కాని అక్కడక్కడ చిన్న చిన్న పల్లెల్లోని ప్రజలు తమ సర్పంచ్‌లతో తీర్మానాలు చేయించుకొని మా దగ్గరకు రావడం జరుగుతున్నది పంచాయతీ సమితులను జనాభా ఆధారంగా ఏర్పాటు చేయండి· ఇంతకుముందు 500, 600 మంది ప్రజలు ఉన్న గ్రామాలను కూడ పంచాయతీ సమితులను చేయడం వలన అవి వయబుల్‌గా లేవు· రాబడి లేదు· అభివృద్ధికరమైన పనులు లేవు· కాబట్టి కర్నాటక రాష్ట్రంలో ఉన్నట్లుగా జనాభా ప్రాతిపదికపై కొత్త పంచాయతీలను, పంచాయతీ సమితులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను· అదేవిధంగా మండల వ్యవస్థ వచ్చిన తరువాత డైరెక్టుగా ఎన్నికలు జరుగలేదు· 1981లో అంజయ్యగారు ముఖ్యమంత్రి అయినపుడు ఒక లక్ష ఓటర్లు ఉన్న పంచాయతీ సమితులకు 18 సంవత్సరాల వయస్సు ఉన్నవారికి ఓటుహక్కు కల్పించి, మరియు ఎస్·సి·, ఎస్·టి·లకు రిజర్వేషను కల్పిస్తూ, ప్రత్యక్షంగా ఎన్నికలు నిర్వహించడం జరిగింది· ఇప్పుడు ఉన్న మండలాల స్థానే ఏ పేరు పెడుతున్నారో తెలియదు కాని, పంచాయతీ సమితుల స్థాయి వరకు డైరక్టు ఎన్నికలు పెట్టాలి· ఇటీవల ఆంధ్రజ్యోతి దినపత్రికలో చాల వివరంగా ప్రభుత్వం ప్రకటించిన వ్యవస్థ గురించి వ్రాశారు· అయితే ఒక్క మంత్రిపేరు కూడ అందులో లేదు· పంచాయతీ సమితులలో సర్పంచ్‌లు సభ్యులుగా ఉండరని, అదేవిధంగా జిల్లాపరిషత్‌లలో ఎం·ఎల్ ఏ లు· సభ్యులుగా ఉండరని చాల గమ్మత్తుగా వ్రాయడం జరిగింది· అది ఒకసారి ఆలోచించాలి· పంచాయతీ సమితులకు పట్టుగొమ్మ అయిన పంచాయతీల యొక్క సర్పంచ్‌లు సభ్యుల్గా లేకపోవడం చాలా విచారకరమైన విషయం· అందులో ఇంకొక విషయం ఏమిటంటే, అవిశ్వాస తీర్మానం పెట్టినపుడు మాత్రం సర్పంచ్‌లకు ఓటు హక్కు ఉంటుందంట· సభ్యుడుగా పంచాయతీ సమితిలో కూర్చొవడానికి వీలులేనప్పుడు అవిశ్వాస తీర్మానంలో ఓటింగ్ పాల్గొనవచ్చునని చెప్పడంలో, అది లీగల్‌గా కాని, మోరల్‌గా కాని ప్రజాస్వామ్య పద్ధతిలో ఉంటుందా? కాబట్టి ఇది బాగా ఆలోచించవలసిన విషయమని మనవి చేస్తున్నాను·

గ్రామపంచాయతీలలో బి·సి·లకు రిజర్వేషను లేదు· మహిళలకు రిజర్వేషను లేదు· కాబట్టి బి·సి·లకు, మహిళలకు పంచాయతీలలోనూ, పంచాయతీ సమితులలోనూ రిజర్వేషను పెట్టాలని కోరుతున్నాను· అయితే 1991 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషను పద్ధతి అమలుపరచాలని కోరుతున్నాను·

ఒకప్పుడు పంచాయతీ సమితుల సమావేశాలు "మినీ అసెంబ్లీ" సమావేశాలుగా జరిగేవి· కానీ గత 4, 5 సంవత్సరాల నుండి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాలకు అధికారులు రావడం లేదు· ఒక్కొక్క అధికారికి 4, 5 మండలాల బాధ్యత అప్పగించడం వల్ల ఒకసారి ఒక మండలానికి వెళ్లడం, రెండవసారి ఇంకొక మండలానికి వెళ్లడం, ఒక్కొక్కసారి ఏ మండలానికి కూడ పోకుండా ఉండే పరిస్థితులు ఉన్నాయి· దీనిని ఒకసారి ఆలోచించాలి·

వితల్‌గారి రిపోర్టు గురించి పేపరులో ఏమి వచ్చిందంటే

(బెల్)

అధ్యక్షా, మీరు కోరం చూడండి. ఇప్పుడు ఇక్కడ ఉన్న శాసనసభ్యుల్లో 80 శాతం మన పార్టీ వాళ్లే ఉన్నారు. ఇప్పుడైనా అవకాశం ఇవ్వండి. సార్ నిన్న సాయంకాలం చాల మంది బ్యాక్ బెంచీలలో ఉండి మూడు సంవత్సరాలలో ఇంతవరకు మాట్లాడని వారికి అవకాశం ఇచ్చారు. అదేమీ దురదృష్టమో కాని మేము మంచి పాయింట్స్ మాట్లాడినా పత్రికలలో సాయిరెడ్డి ప్రభృతులు, వగ్గెరా మాట్లాడారని వ్రాస్తారు తప్ప అవి ఏవి పత్రికలలో రోని పరిస్థితి ఉంది. ఉదయం ఉద్రిక్త వాతావరణం ఉన్నప్పుడు చాల మంది విలేఖరుల్లు ఉండి, ఆ వార్తలన్నీ హెడ్‌లైన్స్‌లో వస్తాయి. ఒక నిర్దిష్టమైన పాజిటివ్ సలహా లిచ్చినా, అవి ఏ విధంగానూ పేపర్లో రావడం లేదు. దీనిని కూడ మీరు గమనించి కొంచెం సమయం ఇవ్వండి.

ఇదివరకు పంచాయతీ సమితి సమావేశాలు చాల గౌరవంగా జరిగేవి. ఒక్కొక్క పంచాయతీ సమితి సుమారు 105, 110 సర్పంచులతో ఒక అసెంబ్లీ సమావేశాలుగా జరిగేది. ఇప్పుడు ఉన్న మండలాల్లో 10, 12 గ్రామాలే ఉండటం అదీ కూడ సమావేశం కాని పరిస్థితి ఉంది. కాబట్టి మండలాలన్నీ తీసేయకుండా ఒక్కొక్క మండలంలో 40, 50 గ్రామాలు ఉండేటట్లు ఒక వ్యవస్థను ప్రజలకు అందించమని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక గ్రాంట్స్-ఎన్-ఎయిడ్స్ విషయానికి వస్తే, ఇందాకే మూర్తిగారు చెప్పారు. మండల ప్రజాపరిషత్తులకు సెపరేట్ గ్రాంట్ లేదని, మంత్రిగారు నేను వేసిన ఒక ప్రశ్నకు సమాధానంగా స్పెషల్ గ్రాంట్ ఇచ్చామన్నారు. ఆ రోజు నేను ఒక సూచన చేశాను. జిల్లాల్లో ఇంటర్-మండల్ రోడ్లు గురించి చెప్పాను. కొంత రోడ్డు ఒక మండలంలోనూ, మరికొంత రోడ్డు ఇంకొక మండలంలో ఉండటం వల్ల రోడ్లను సరిగా నిర్వహించలేక పోతున్నాం. కాబట్టి ఇంటర్-మండల్ రోడ్లు అన్నింటిని జిల్లాప్రజాపరిషత్‌లకు అప్పగించాలని కోరుతున్నాను. సార్ నేను చెప్పేది..సార్ మాజీ పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ ఆర్. వెంగారెడ్డి) ఇప్పుడు పంచాయతీరాజ్ మంత్రి మాట్లాడుకొంటున్నారు. ఇద్దరిలో ఎవర్నైనా ఇక్కడ ఒక చెవి పారేస్తే బాగుంటుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మాజీ జిల్లాపరిషత్ ఛైర్మన్‌గారు చెప్పు తున్నది వింటున్నాను.

శ్రీ కె. సాయిరెడ్డి:- అదేవిధంగా ఇంటర్-డిస్ట్రిక్ట్ రోడ్లు ఉన్నాయి. నా నియోజకవర్గం ప్రక్కన వరంగల్ జిల్లాకు చెందిన పి.వి. రంగారావుగారి మండలం ఉంది. కాబట్టి వారి మండలం సరిహద్దు వరకే రోడ్డును మెయిన్‌టెయిన్ చేసుకొంటున్నారు. అక్కడ నుండి నా గ్రామానికి వచ్చే రోడ్డు మెయిన్‌టెయిన్ చేయరు. కాబట్టి ఇంటర్-డిస్ట్రిక్ట్ రోడ్లను ఆర్.అండ్.బి.వారికి అప్పగించాలని కోరుతున్నాను.

పోతే స్కూల్ బిల్డింగ్స్ అధ్యక్షా, ఈ ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకం వచ్చిన తరువాత గ్రామాలలో సింగిల్ టీచరు ఉన్న చోట్ల ఫుల్‌రల్ టీచర్లు వచ్చారు. అయితే దానికనుగుణంగా

స్కూల్ బిల్డింగులలో తరగతుల గదుల నిర్మాణం చేపట్టలేదు. కాబట్టి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సహాయంతో ప్రాథమిక పాఠశాలల్లో, అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గదుల నిర్మాణాన్ని ఒక క్రమపద్ధతిలో కట్టించవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను. ప్రతి సంవత్సరం పెరిగే విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని గదుల నిర్మాణం జరుగకపోతే విద్యార్థులను గాలికి వర్షానికి వదిలిపెట్టే పరిస్థితి వస్తుంది. దాన్ని గురించి మంత్రిగారు ఆలోచించాలి. ఇదివరకు ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ పాఠశాలల గదుల నిర్మాణానికి 25 లక్షల రూపాయలు కేటాయించామన్నారు. కాని ఒక్కొక్క హైస్కూలులోని గదుల నిర్మాణానికి రూ. 1,07,000/-లు అవుతుందని వారే చెప్పారు. మరి ఈ 25 లక్షల రూపాయలతో ఎన్ని హైస్కూల్స్ కట్టుతారు? ప్రాథమిక విద్యను నేర్పే పాఠశాలల్లో మంచి వాతావరణం, విశాలమైన గదులు కల్గిన భవనాల నిర్మాణం జరగాలి. కాబట్టి ఈ గదుల నిర్మాణాన్ని ఒక పద్ధతిలో తీసుకోవాలని చెప్పి నేను గౌరవమంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఈ ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకం అమలు జరుగుతున్న కొన్నిమండలాల్లో కొన్ని గ్రామాలు మిస్ అయినాయి. అక్కడ టీచర్సు నివ్వడం కాని, భవనాలుయివ్వడం కాని జరగలేదు. సంబంధిత మండల అభివృద్ధి అధికారులు జిల్లాయంత్రాంగం ద్వారా యిక్కడకు వ్రాయడం జరిగింది. వెంటనే నోట్‌చేసుకుని యిట్లాంటి పొరబాట్లు జరగకుండా చూడాలని కోరుతున్నాను.

పాఠశాలల్లో పనిచేస్తున్న వందలాది స్వీపర్లు రూ.150, 250ల జీతంతో పది సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. కనీసం 5 సంవత్సరాలు అయిన తర్వాతన్నైనా వారిని ఫుల్‌టైం స్వీపర్లుగా చేయడం లేదు. వేకెన్సీలు కూడా వున్నాయి ఫుల్‌టైము స్వీపర్లను పార్టిండర్లుగా చేసే ఆలోచన చేయాలని కోరుతున్నాను. వందలాదిమంది స్వీపర్లు ఎంతో ఆశతో చూస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక రూ.100 పెంచారు. రూ.250 నుంచి రూ.350 చేశారు. కాని జిల్లాపరిషత్తు స్కూళ్లలో రూ.100 నుంచి 150 చేశారు ఇది ఇంకా పెంచాలని కోరుతున్నాను. దానితోబాటు యిప్పటివరకు పార్టటైము స్వీపర్లు కూడా లేని పాఠశాలలున్నాయి. మంత్రిగారు దయచేసి ఒక లిస్టు తెప్పించుకుని వారిని భర్తీ చేయడానికి ఆదేశాలు యివ్వాలి. ఇదివరకు డి.ఇ.ఓ.లు పర్మిషను యిచ్చేవారు. ఇప్పుడు యివ్వడం లేదు. వారికి నిషేధం పెట్టారో ఏమో. ఇలా స్వీపర్లు లేని పాఠశాలల్లో ఒక స్వీపరు పోస్టు మంజూరు చేయడానికి జిల్లా విద్యాధికారికి అధికారాన్ని పునరుద్ధరించి ఆదేశాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

మేజరు పంచాయతీలలో కొన్ని మన రాష్ట్రంలో ఎలా వున్నాయంటే కొన్ని పంచాయతీలు మునిసిపాలిటీలుగాను, కొన్ని మునిసిపాలిటీలు పంచాయతీలుగాను వున్నాయి. ఇటువంటివి అన్నీ మొన్ననే మునిసిపాలిటీలయ్యాయి. సిరిసిల్ల, కోరుట్ల వంటి పట్టణాలలో అభివృద్ధి కార్యక్రమాలు తీసుకోవడంలో జాప్యం జరిగింది. కోరుట్ల వంటి మేజరు పంచాయత్‌గా వున్న మునిసిపాలిటీలో ఆసుపత్రి లేదు. సివిల్ ఆసుపత్రి గాని, ప్రైమరీ హెల్త్ సెంటరు గాని లేదు. ఇట్లాంటివాటిని దృష్టిలో వుంచుకోవాలని కోరుతున్నాను.

చాలా మేజరు పంచాయతీలలో, మండల కేంద్రాలలో హెడ్ క్వార్టర్సులో మంచినీటి పథకాలు లేవు. మండల కేంద్రాలలో స్నేతం మంచినీటి పథకాలు లేవంటే ఈ పంచాయతీరాజ్

వ్యవస్థ ఎలావుందో ఆలోచించాలి· గౌరవ గ్రామీణాభివృద్ధి శాఖామంత్రిగారు అందరు ఎం·ఎల్·ఏ·లకు ఒక లేఖ యిచ్చారు· ఎంత విచిత్రమంటే 50 శాతం ప్రజాధనం 50 శాతం ఎం·ఎల్·ఏ·లను పెట్టాలన్నారు· మేమంతా భయపడుతున్నాం· 25 లక్షలలో అన్నీ చేయాలని ప్రతిశాఖవారూ అంటున్నారు 50శాతం ప్రజలు భరిస్తే 50శాతం ఎం·ఎల్·ఏ·లు· భరిస్తే వారు యిచ్చేదేమిటి? కరువు పరిస్థితులున్నాయి· మంచినీరు ప్రధానమైన కార్యక్రమం· 10 శాతం వీరాళాల రూపంలో ప్రజలనుంచి తెప్పించే పద్ధతి మంచిది· ప్రజా ప్రతినిధులున్నచోట వాళ్ల సహకారం, ఇన్‌ఫ్లూయన్స్‌కు అడగటం మంచిది· 10 శాతం కంటే ఎక్కువ ఎక్కడ యివ్వగలం? కనీసం, అఖరుకు 20 శాతం యివ్వడానికైనా ప్రయత్నం చేయమంటే ఆలోచించుతాము· కాని ఒక్కసారే 50 శాతం మమ్మల్ని పెట్టమంటే ఎట్లా? మండల కేంద్రాలలో ప్రభుత్వమే జాప్యం లేకుండా మంచినీటి పథకాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను·

జవహర్ రోజ్‌గార్ యోజన రాజీవ్‌గాంధీగారు చేసిన మంచి ఆలోచన· గ్రామాలకు డబ్బు యిచ్చారు, కాని వాటిపై నియంత్రణ అవసరం· కొన్ని గ్రామాలలో సర్పంచులు పంచాయతీ సమావేశాలు పెట్టక, గ్రామసభలు పెట్టక యిష్టం వచ్చినట్టు నిర్ణయాలు తీసుకుని ప్రాధాన్యత లేని పనులకు ఖర్చు చేస్తున్నారు· ఇదివరకు నియంత్రణ పెట్టి జాయింట్ సంతకాలు పెట్టి మళ్లీ తీసివేశారు· ఈ నిధులు అనుకున్నంత సద్వినియోగం కావడం లేదు· దీనిమీద చెక్ అవసరమని మనవిచేస్తున్నాను· మండలాల్లో, ఎన్·ఆర్·ఇ·పి· ఆర్ ఎల్·ఇ·పి· కింద తీసుకున్న డబ్బుతో ప్రారంభించి, అసంపూర్ణంగా వుండిన పనులకు జె ఆర్·వై కింద 20 శాతం పెడుతున్నారు చాలా అవసరంగా వున్న ఈ పనులకు సెపరేట్ గ్రాంట్సు యివ్వాలని కోరుతున్నాను·

దుర్వినియోగానికి పాల్పడిన సర్పంచులను సస్పెండు చెసినప్పటికీ మంత్రులు సేఫ్‌లు యిప్పిస్తున్నారు·ఇ ది వారు ఆలోచించాలి· డబ్బు మిస్‌ఎప్రాప్రియేషన్‌ను గురించి కలెక్టరు సస్పెండు చేస్తే కూడా సేఫ్‌లుయివ్వడం అన్యాయం· నా నియోజకవర్గంలో ఒక గ్రామానికి రక్షిత మంచినీటి పథకానికి ఫ్లపులు యిప్పిస్తే ఆ సర్పంచు వాటిని వ్యవసాయబావిదగ్గర వేసుకున్నాడు· ఆ గ్రామంలో వున్న యువకులు విలేఖరులను తీసుకెళ్లి రిపోర్టు చేస్తే ఫ్లెపులు సీజ్‌చేశాక కలెక్టరు అతడిని సస్పెండు చేసినపుడు అప్పటి పంచాయతీరాజ్ మంత్రిగారు సేఫ్ యిస్తే ఏమనుకోవాలి? కొన్నిచోట్ల చిన్న చిన్న తప్పులు – అనగా గ్రామ సభలు పెట్టలేదని సస్పెండు చేయడం, కొన్నిచోట్ల పద్ధతిప్రకారం మిస్‌ఎప్రాప్రియేషను చేయడం, వాటిల్లో సెఫ్‌లు యిచ్చడం జరగుతోంది· దీనికి ఒక సమగ్రమైన ఆలోచన చేయాలి·

అదృష్టమో, దురదృష్టమో నా నియోజకవర్గంలో 5 షెడ్యూల్డ్ బ్యాంకులున్నాయి· దేవీలాల్ గారి ఆలోచన ప్రకారం లోన్ మేళాలను షెడ్యూల్డ్ బ్యాంకులకు వర్తింపజేయలేదు· 25 గ్రామాలలో రుణాంగం నష్టపోతున్నారు· ఆ బ్యాంకులలో బంగారం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకుంటున్నారు తప్ప, పేదవాళ్లకు, యువకులకు, నిరుద్యోగులకు అప్పులు యిచ్చే ఆలోచన చేయడం లేదు· కోఆర్డినేషను లేకుండా పోతున్నది· సర్వీసు అప్పులు ఏరియా వైజ్‌గాంకు ఒక రెవ్యూ అవసరమని గ్రామీణాభివృద్ధి శాఖామంత్రిగారిని కోరుతున్నాను·

తర్వాత ఫెయిల్డ్ వెల్స్ కాంపెన్సేషను స్కీము ఉంది. దానిలో ప్రచారం సరిగ్గా లేదు. ఎక్కడ్నైనా తెలిసినంతవరకూ చెప్పుకుంటే తప్ప. ఈ డబ్బు సద్వినియోగం కాలేదు. అప్ ల్యాండ్ ఏరియాలలో రైతులు బావులు తవ్వుకున్నప్పుడు బండ వచ్చి నీరు పడకపోతే వాళ్లకు నష్టపరిహారము యిస్తామని స్కీము వుంది. దీనికి ప్రచారము సరిగాలేదని, దీనిని సద్వినియోగము చేసుకునేలా చేయాలని కోరుతున్నాను. ఒక రైతు 15 వేలో 20 వేలో రూపాయలు ఖర్చుపెట్టి బావి తవ్వితే దురదృష్టవశాత్తు బండపడి నీళ్లు రాకపోతే, వేరే బావి గురించి ఆలోచించాలి. బోర్ ఫెయిల్ అయితే అట్లే విడిచిపెట్టిపోతున్నారు. మళ్లీ ఆల్టర్‌నేటివ్ బోరు తప్పకుండా వేస్తామని గౌరవనీయ మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఇక ల్యాండ్ పర్సేజింగ్ కార్పొరేషన్, గ్రామీణ పేదలకు ముఖ్యంగా హరిజనులకు తేవ్రవాద కార్యక్రమాలు జరుగుతున్న మా జిల్లాలలో యిది మంచి కార్యక్రమం. ఇది అమలు చేయాల్సిన అవసరం ఉంది.

తర్వాత మునిసిపాలిటీలలో విధిస్తున్న పన్నులు, ఇదివరకు హౌరబాదు జరిగిందని మంత్రిగారు చెప్పారు. చూస్తున్నామని చెబుతున్నారు. క్రమపద్ధతిలో చేస్తామన్నారు కొన్ని పంచాయతీలలో వాల్యుయేషను ఆఫీసర్లు లంచాలు తీసుకుని యిష్టం వచ్చినట్లు చేయడం పోవాలి ఆ విధంగా ఒక మంచి చట్టం చేస్తున్నారు నిధూ వుంచి దానిమీద ఒక పద్ధతి ప్రకారం చేయాలి. పట్టణ ప్రాంతాలలో మంచినీటికి, యింకా గ్రామీణ ప్రాంతాల రోడ్లకు ఎక్కువ నిధులు కేటాయించాలని తమద్వారా కోరుతూ ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఆర్.ఎస్ డి.పి అప్పల నరసింహరాజు (భీమునిపట్నం).- ఈ రాష్ట్రంలో పంచాయతీ ఎలక్షన్లు గాని, పురపాలక సంఘ ఎన్నికలు గాని జనరల్ ఎలక్షన్లతో మాత్రమే జరుగుతాయని అనుకుంటున్నారు. అందుచేత శాసనసభ సమావేశాలలో ఈ ఎన్నికలు ఏ తేదీన జరుపుతారో చెప్పాలని తమద్వారా కోరుతున్నాను.

రెండవది, సర్పంచుల పదవీకాలం ఈ నెలతో ముగుస్తుంది వారిని మళ్లీ ఈ ఎన్నికలు జరిపేవరకూ కొనసాగించాలని కోరుతున్నాను

6.30 సా రోజ్‌గార్ నిధులు, ఆర్.ఎల్.ఇ.పి., ఎన్.ఆర్.ఇ.పి. నిధులు లేక, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేక మండలాలన్నీ గ్రాంటులు లేక నిర్వీర్యం అయిపోయాయని మనవిచేస్తున్నాను. ఇంక మూడవ విషయం, పురపాలక సంఘాలలో అభివృద్ధి అనేది అసలు ఏమీ లేదు. పూర్తిగా నిర్వీర్యమై పోయాయి. హీనస్థితిలో ఉన్నాయి. పురపాలక శాఖామంత్రిగారు ఆ పురపాలక సంఘాలు సందర్శించినపుడు గ్రహించి ఉన్నారు. మరి టాక్సులు 100 శాతం పెంచడం విషయంలో, ఎటువంటి సౌకర్యలు లేకుండా మీరు ఏ రకంగా పెంచుతారన్న విషయం ప్రజలు అడిగినప్పుడు వారు తగ్గించుకోవలసిన పరిస్థితి కూడా ఏర్పడిందని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా అతిసార వ్యాధిని మనం పురపాలక సంఘాల ప్రాంతాలలో చవి చూచాము. భీమునిపట్నంలో సుమారు 40 మందివరకు చనిపోవడం జరిగింది. కలుషిత మైన నీరు సరఫరా చేశారు. అది వెల్స్‌లో, టాంక్స్‌లో, మరి పైప్‌లైన్స్‌లో, స్టాయిస్‌లో కలుషితమైన నీరు సరఫరా చేయడంవల్ల సుమారు 40 మంది చనిపోయారు. ఒక వ్యక్తిని చంపితేనే, ఆ చంపిన వ్యక్తిని ప్రాసిక్యూట్ చేయడం, మరణ శిక్ష విధించడం కూడా

జరుగుతుంది. మరి 40 మందిని చంపిన వ్యక్తి మీద ఏ రకమైన చర్య తీసుకుంటున్నారు అని నేను పురపాలక శాఖామాత్యుల వారిని అడుగుతున్నాను. కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్ల మాత్రమే సుమారు 1000 మందికి నోకింది. మరి ఎంతో ప్రయత్నం చేసి, వారు వైద్యసదుపాయం చేయడంవల్ల కేవలం 40 మంది మాత్రం చనిపోవడం జరిగింది. మరి 300 మంది, 400 మంది చనిపోయే పరిస్థితి అక్కడ ఏర్పడిందనే విషయం కూడా మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. దీనిమీద తీసుకోబోయే చర్యలు కూడా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. పంచాయతీ వ్యవస్థలో మాత్రం ఒక గ్రామంలో 2 పాఠశాల భవనాలు కడితే ఒకే ఒక టీచర్ ఉన్న గ్రామాలు నా నియోజకవర్గంలో 20 ఉన్నాయి. ఆపరేషన్ బ్లాక్‌బోర్డ్ 2వ భాగం ప్రారంభోత్సవానికి వెళితే, అక్కడ ఒకే టీచర్ రెండు గదుల లోకి వెళ్లి ఏ రకంగా టీచ్ చేస్తాడు అనే సమస్య పరిష్కరించవలసిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి అక్కడ ఆపరేషన్ బ్లాక్‌బోర్డ్ పథకం క్రింద టీచర్స్‌ను శాంక్షన్ చేసినప్పుడు అక్కడ తగినంతమంది సిబ్బందిని కూడా పెట్టవలసిన అవసరం ఉందని, లేకపోతే, ఇది అపహాస్యం పాలు అవుతుందని కూడా చెప్పి, ఈ అవకాశం కలుగజేసినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నేరెళ్ల రాజా(ఏలూరు):- అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చిన దానికి...మన సాయిరెడ్డిగారు చెప్పినట్లుగా మూడు సంవత్సరాలలో ఇది రెండో సారో, మూడో సారో..: చాలా సంతోషం వెలిబుచ్చుతున్నాను. మా ఏలూరు నియోజకవర్గమే కాక, ఏలూరు చుట్టూ ప్రక్కల గ్రామప్రాంతాలు కూడా ఉన్నాయనే విషయం మా డి.ఆర్.డి.ఎ. మంత్రిగారికి కూడా తెలుసు. సుమారు 400, 500 అడుగులు లోతుకు వెళితే సెల్ఫోన్ వాటర్ తప్ప మంచి నీరు దొరకని ప్రదేశం. అక్కడ ఒక స్కీము ఇవ్వడం కూడా జరిగింది. వారు అనుమతి ఇచ్చే కార్యక్రమాన్ని పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను అక్కడ ఉన్నవారు అంతా హరిజనులు, మత్స్యకార్మికులు. ఎన్ని వందల అడుగుల లోతుకు వెళ్లినా నీరు దొరకని ప్రదేశాలలో గత 30 ఏళ్లుగా, 40 ఏళ్లుగా మాలాంటి వాళ్లం కాని, ఆఫీసర్సు కాని అక్కడకు వెళ్లినపుడు, మేము మంచినీళ్లు అక్కడకు తీసుకుపోయి త్రాగవలసిన పరిస్థితి ఏలూరు పట్టణానికి 10మైళ్ల దూరంలో ఉన్నటువంటి లంక గ్రామాలు, కొల్లేరు గ్రామాలలో ఉందని చెప్పి తమకు మనవిచేస్తున్నాను.

ఏలూరు మున్సిపాలిటీ, జనరల్‌గా ఉన్న మున్సిపాలిటీలలో కూడా చాలా శోచనీయమైన పరిస్థితులు ఉన్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు సుమారుగా 60 లక్షలు, 70లక్షలు రూ.ల పైన ఏలూరు మున్సిపాలిటీకి రీ-ఎంబర్స్ చేయవలసింది చేయకపోవడం వల్ల చాలా దురవస్థల పాలు అవడం జరిగింది. నిధుల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఒక ఆలోచన చేస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యం. మరి ఆర్థిక పరిపుష్టత చెందడానికి తగినటువంటి కార్పొరేషన్‌లో, బోర్డునో తయారుచేసి, తద్వారా నిధులు ఏర్పాటుచేసి, ఈ వెనుకబడ్డ మున్సిపాలిటీలను అభివృద్ధి చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. ఏలూరు మునిసిపాలిటీ 70 సంవత్సరాల చరిత్రగల మున్సిపాలిటీ, రాష్ట్రంలోని మొట్టమొదటి మున్సిపాలిటీ. అటువంటి మున్సిపాలిటీ చాలా ఇబ్బందులకు గురి అవుతోంది. మురుగు నీటి పారుదల గురించి గాని, వర్షపు నీరు పోవడం విషయంలో గాని, త్రాగునీటి విషయంలో గాని, అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఈ విషయంలో పెద్దలు సలహా ఇచ్చినట్లుగా

ఇంజనీరింగు కాలేజీల స్టూడెంట్స్‌ను గాని, డిపార్టుమెంట్స్‌ను గాని, ఆయా ప్రాంతాలలో, ఏ ఏ మున్సిపాలిటీలలో అయితే పరిస్థితులు బాగాలేవో ఆ మున్సిపాలిటీలను సర్వే చేయించి, తగినటువంటి ఎస్టిమేట్స్ తయారుచేయించి, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినట్లయితే, మేము మెల్లిగా కార్యక్రమం మొదలుపెట్టడానికి అవకాశం ఏర్పడుతుందిన చెప్పి మీద్వారా మనవిచేస్తున్నాను· అవసరమ్మైతే పెంకటేశ్వరస్వామి దేవాలయ నిధులో, ఇన్సూరెన్సు కంపెనీ నిధులో వాడుకుచేసి, ఆర్థిక పరిపుష్టత కలుగజేస్తే బాగుంటుందని చెప్పి మనవిచేస్తున్నాను· ఈ మంచినీటి పథకాలు ఎక్కడెక్కడ అవసరమవుతాయో, అవి ప్రిపేటు ఆర్గనైజేషన్స్‌కు అప్పజెప్పినట్లయితే బాగుంటుందనిచెప్పి తమకు మనవిచేస్తున్నాను· అది ఆలోచించవలసిందిగా కూడా కోరుతున్నాను· సుమారు నాలుగైదు వేల రూపాయలు డొనేషన్ కట్టి, 15వేల రూపాయలు ఖర్చుతో పైప్ తీసుకుని, చుక్క నీరు కూడా రానటువంటి పరిస్థితి ఉంది కాబట్టి అది ఆలోచించవలసిందిగా కోరుతున్నాను·

తరువాత రీజినల్ డైరెక్టర్స్ అని చెప్పి, రాజమండ్రి, గుంటూరు వగైరాలలో డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ అని పెట్టారు· కాని ఈవాళ శ్రీకాకుళం నుంచి, కర్నూలు, కడప నుంచి, నెల్లూరు నుంచి, డైరక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ దగ్గరకు ఇంకా రావలసిన పరిస్థితులు కలుగుతున్నాయని చెప్పి మనవిచేస్తున్నాను· ఈ రీజినల్ జాయింట్ డైరక్టర్స్ పెట్టిన ఉద్దేశ్యం సఫలీకృతం కావడంలేదు· చిన్న చిన్న వారు కూడా హైదరాబాదుకు తరచు ప్రయాణం చేయవలసి వస్తోంది కాబట్టి పూర్తిగా అధికారాలు వారికి ఇచ్చి, కావాలంటే అధికారాలు ఇంకా ఇచ్చినట్లయితే బాగుంటుంది· ఈ మధ్య జి·ఓ· కూడా ప్రభుత్వం పాస్ చేసింది· గత 30, 40 ఏళ్ల నుంచి ఎన్‌క్రోచ్‌మెంట్‌లో ఉంది· అన్-అథెంటిసిటీ ఉన్నటువంటి ఎవర్నైతే యజమానులున్నారో, వారికి ఇవ్వవలసిందిగా జి·ఒ వచ్చింది· కాని సబ్జక్ట్ టు ది కండిషన్ ఆఫ్ డైరక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ అన్నారు· అందుచేత సబ్జక్ట్ టు ది కండిషన్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ అనేది తీసేసి, రీజినల్ డైరక్టర్స్‌కు కాని, లేకపోతే కలెక్టర్లకు గాని, పవర్స్ ఇచ్చినట్లయితే, గత 30 ఏళ్ల నుంచి ఉన్న ఎన్‌క్రోచ్‌మెంట్స్, అన్-అథెంటిసిటీ ఉన్నవి అనే వెంట వెంటనే ఇవ్వడానికి వీలు అవుతుందనిచెప్పి మనవి చేస్తున్నాను· అటువంటివి సుమారుగా 1600, 1700, 2000 దాకా ఏలూరు పట్టణంలో ఉన్నాయని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను·

మాస్టర్ ప్లాన్ అనేది పెట్టి అనేక అడ్డంకులు కలుగజేస్తున్నారు· ఆ మాస్టర్ ప్లాన్ అమలు జరపడానికి నిధులు లేవు కాని, తగిన అడ్డంకులు మాత్రం ఎక్కువ అవుతున్నాయని చెప్పి మీకు మనవిచేస్తున్నాను· అలాగే డీత భత్యాలు, ఈ మున్సిపాలిటీలకు, ఇదివరకు జిల్లాపరిషత్తులకు గవర్నమెంట్ ఏ విధంగా ఇస్తోందో, మున్సిపాలిటీలకు కూడా అదే విధంగా డీతభత్యాలు ఇవ్వాలనే ఆలోచన ఉన్నదని· అది కూడా ఆలోచించవలసిందిగా కూడా కోరుతున్నాను· ఎందుచేతనంటే, ఒక్కొక్క మునిసిపాలిటీకి రు· 18 లక్షలు, రు·20 లక్షలు, ఇవ్వాల్సి వస్తోంది· 85 శాతం డీతాల క్రింద పోయి, మిగిలిన 15 శాతంలో ఈ కార్యక్రమాలు అమలు జరపాలంటే తగిన అవకాశాలు కనుపించడం లేదు· అదే విధంగా ఏలూరు పట్టణానికి ఏరుల ఊరు అని అంటారు· మా మున్సిపాలిటీల శాఖ మంత్రిగారు చూడడం కూడా జరిగింది· చుట్టూ ఏరు, మధ్య రైల్వే లైన్, ఆ ప్రక్కనే

కాలువ. ఈ రకంగా అనేక విధాలుగా టియోగ్రాఫికల్‌గా బాధపడుతున్న ఏలూరు పట్టణానికి తగిన బ్రిడ్జెస్ కాని, ర్రెల్వే లెవెల్ క్రాస్సింగ్స్ కాని లేకపోవడం వల్ల జనం చాలా ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కూడా ఫెయిల్ అయి పోయిందని చెప్పి, చెప్పడం జరిగింది. ఎక్కడికక్కడ మురుగు నీరు బయటకు వచ్చి, చాలా రకాల్నెన ఇబ్బందులను, ఆరోగ్య విషయాలలో కూడా చాలా రకాల్నెన ఇబ్బందులను కలుగ జేస్తోందనే మాట తమకు మనవిచేస్తున్నాను. ప్రత్యేకంగా – రాష్ట్రం మొత్తంమీద కూడా ఉందనుకోండి. శ్మశాన వాటికలన్నీ కూడా ఎన్‌క్రోచ్‌మెంట్స్ అయి కూర్చున్నాయి. సర్వే చేయించడానికి మూడేళ్ల నుంచీ నేను ఇబ్బంది పడుతున్నాను. శ్మశాన వాటికలు 2 ఎకరాలు, మూడెకరాలు ఉండేవి 100గజాలలోకి వచ్చింది. క్యూ సిస్టంలో పెట్టి శవాలు తగులబెట్టే పరిస్థితి ఏర్పడిందని తమకు మనవిచేస్తున్నాను. పట్టణాలలో హ్యాడ్రాలిక్ లెవెల్స్ తీసుకోవాలి. ఒక చినుకు పడుతుంది అంటే, అది కాలువలలోకి పోకుండా రోడ్లన్నీ జలమయమవుతాయి. ఏలూరు పట్టణంలో ఎస్. బి. ఐ, కలెక్టర్ ఆఫీసు, తదితర ఆఫీసులు, ఆర్. టి. సి. బస్‌స్టాండ్‌ల వద్ద 6 అడుగుల లోతు నీరు నిలబడిపోతుంది. అందుచేత ఏలూరు పట్టణానికి హ్యాడ్రాలిక్ లెవెల్స్ తీసుకుంటే ఎప్పటి నురుగు నీరు అప్పుడే, ఎప్పటి వర్షపు నీరు అప్పుడే పోయే పరిస్థితి కలుగుతుంది. ఈ సౌకర్యం అన్ని మున్సిపాలిటీలకు కలుగజేయవలసిందిగా, ఆ రకమ్నెన పథకాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇక పర్యావరణ రక్షణ. ముఖ్యంగా వాహనాల ద్వారా వచ్చే కాలుష్యం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తమిళనాడులో ఆటో రిక్షాలకు వెనుకవ్నెపు ఇంజన్‌లు అమర్చారు. అదే విధంగా ముఖ్యమ్నెన పట్టణాలలో వెనుకవ్నెపు ఇంజన్స్ ఉన్న ఆటోలను పెట్టినట్లయితే కార్బన్ డాయాక్సైడ్ పీల్చే అవకాశం ఉండదు. కనీసం, జంటనగరాలలోన్నెనా అటువంటివి ప్రవేశపెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. తరువాత, చాలాచోట్ల ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజెస్ ఉన్నచోట్ల, ప్రత్యేకంగా ఏలూరులో కూడా ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనిచేయక, సేమ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వాటర్ తీసుకువోయి డ్రింకింగ్ వాటర్‌లోకూడా కలుపుతున్న దురవస్థ కలిగింది. 15, 20 గ్రామాలు చాలా సర్వనాశనమ్నెపోయాయి. త్రాగేనీరు త్రాగడానికి కూడా భయపడే పరిస్థితులు కలుగుతున్నాయని మనవిచేస్తున్నాను.

ఛైర్మన్:– ఈ సమావేశాన్ని రేపు (శుక్రవారం) ఉదయం 8.30 గం.కు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 6.40 p.m. till 8.30 a.m. Friday, 19th March, 1993.)